


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 194 పేజీలు: 10+4 వెల: 6.50



మాజీ విదేశాంగ మంత్రి నట్వర్‌సింగ్ కన్నుమూత 3

బంగ్లా అల్లర్ల వెనుక అమెరికా: హసీనా వ్యాఖ్య 5




## జలజలా.. సీతారామ

## పంప్‌హౌస్ ట్రయల్‌రన్ సక్సెస్



ఆదివారం పూసుగూడెంలో 'సీతారామ' ట్రయల్‌రన్ ప్రారంభిస్తున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల

### ప్రారంభించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి

### యేటా 6 లక్షల ఎకరాలకు సాగునీరు

### ఇది చరిత్రాత్మకం: మంత్రులు

**ములకలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సీతారామ ప్రాజెక్టుతో ప్రతీ ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిస మండలంలోని కమలాపురం, పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌజ్‌లను స్విచ్ ఆన్‌చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేడు నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైందని ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు అని ఇది చరిత్రలో నిలిచిపోతుందని >>2


15 నుంచి ప్రాజెక్టు పూర్తి వినియోగంలోకి: ఉత్తమ్ 2



పంద్రాగస్టు వేడుకలకు భారీ భద్రత 3

గంజాయి కారిడార్‌గా మారుతున్న తెలంగాణ రహదారులు 3


# అమెజాన్ భారీ విస్తరణ

### రాష్ట్రంలో ఎఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు

### అమెరికా కంపెనీ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ

### దక్షిణ కొరియాకు సిఎం రేవంత్ బృందం



అమెజాన్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు11:** అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్‌ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్‌సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్‌లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటెడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్‌కు సంబంధించి హైదరాబాద్‌లో మూడుడేటా సెంటర్లు ఇప్పటికే పని చేస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపవర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపా రాన్ని విస్తరించే ఆలోచనలను ఈ >>2


రూ.31,532 కోట్ల పెట్టుబడులు
దాదాపు 30,750 కొత్త ఉద్యోగాలు 7


## త్వరలో పిసిసి చీఫ్ నియామకం

### విదేశాల నుంచి 14న రానున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు11:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన విదేశీ పర్యటన ముగించుకుని 14వ తేదీన ఉదయం హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. మరుసటి రోజు స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న తర్వాత ముఖ్యమంత్రి,పిసిసి అధ్యక్షుడి హోదాలో పార్టీ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు ముందే నూతన పీసీసీ అధ్యక్షుడి ఎంపికతో పాటు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని అందరూ భావించి నప్పటికీ, సామాజిక సమీకరణాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడం,అసెంబ్లీ సమావేశాలు, విదేశీపర్యటన ఉండటంతో వాయిదా పడింది.

అయితే వచ్చే వారంలో పిసిసి అధ్యక్ష పదవి >>2



## సుంకిశాల 'పాపం' ఎవరిది?

### కాంట్రాక్టర్‌ను 'బ్లాక్' చేయడానికి మీనమేషాలా?

**హైదరాబాద్,ఆగస్టు 11,ప్రభాతవార్త:** సుంకిశాల వద్ద నిర్మిస్తున్న భారీ ఇన్‌టేక్‌వెల్ పంపింగ్ స్టేషన్ కాంక్రీట్ రిటైనింగ్ వాల్ కుప్పకూలడంతో నీటమునిగిన అంశం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్‌ల మధ్య నిందారోపణలతో బాధ్యులు ఎవరో వెలుగులోకి రాకుండా అడ్డుకొంటున్నారు. ప్రభుత్వం కూడా దాగుడు మూతలు ఆడుతుండటంతో సుంకిశాల వైఫల్యంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హైదరాబాద్ ఇంచార్జీమంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకమిటీ వేస్తామని ప్రకటించి కమిటీ కూడా రూపొందించి వెనక్కి తీసుకోవడం జరిగిందని పేర్కొంటూ బిఆర్ఎస్ నుంచి విమర్శలదాడి మొదలైంది.. సుంకిశాల వైఫల్యంపై బిఆర్ఎస్ హయాంలో రూపొందించిన డిజైన్ల కారణంగా జరిగిందని కాంగ్రెస్ పాలకులు చెబుతుంటే గత ఎనిమిది నెల్లకాలంలో కాంగ్రెస్ హాయాంలోనే నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ కూలిందని బిఆర్ఎస్‌వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అంటున్నారు. కృష్ణా తాగునీటి సరఫరా పథకం కోసం ఇండిపెండెంట్ రా వాటర్ ఇంటేక్ వెల్ ప్రాజెక్టును 1994లో నాగార్జునసాగర్ రిజర్వాయర్ వద్ద సుంకిశాల ఫోర్‌షోర్లో ఏర్పాటు చేయుటకు అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డి పునాది వేశారు. 2000లో కృష్ణా తాగునీటి పథకం ఫేజ్-1చేపట్టేటప్పుడు అక్కంపల్లి బ్యాలెన్సింగన రిజర్వాయర్ యొక్క ఐఅండ్‌సిడిఎ కాలువ ద్వారా నీరు రావడానికి ఏర్పాటు చేశారు. కృష్ణా రెండు మూడు దశలలో అక్కంపల్లి నుంచి శుద్ధిచేయని నీటిని >>2





E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

Black glass on the vehicle is due to lighting effect

**MARUTI SUZUKI AUTHORISED DEALERS: HYDERABAD: ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 040-67263425. (UPPAL) CALL: 9281105815. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 9100050937. (BANJARA HILLS) CALL: 9100050937. (KUKATPALLY) CALL: 9100050937. (VANASTHALIPURAM) CALL: 9100050937. (GACHIBOWLI) CALL: 9100050937. (KOMPALLY) CALL: 9100050937 **RKS:** (NARSINGI) CALL: 9848898488. (SOMAJIGUDA) CALL: 9848898488. (MALAKPET) CALL: 9848898488. (SECUNDERABAD) CALL: 9848898488. (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444. (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888. (MIYAPUR) CALL: 7331168888. **ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366. (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157. (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Terms & Conditions apply. *Offer includes consumer offer, exchange bonus and corporate offer (wherever applicable) on select models/variants and selected states. *Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till* 31st August 2024 or till stocks last. Creative visualization. ***The mileage and the engine image shown are from the Celerio VXI AGS variant. Fuel efficiency certified by Test Agency Under Rule 115(G) of Central Motor Vehicles Rules 1989. ***The gearbox image shown is from the Swift ZXI + AGS varient. Offers may vary subject to the model and variant purchased. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only.*

## వివాహ ధ్రువపత్రం చూపిస్తే, కొత్త జంటకు రేషన్‌కార్డు

**విజయవాడ.ఆగస్టు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ త్వరలో ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో నూతనంగా కుటుంబాలుగా ఏర్పడిన యువజంటలకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించింది. వారికి రేషన్‌కార్డును అందించేందుకు మార్గం సుళువు చేసింది. వివాహ నమోదు ధ్రువీకరణ పత్రం(రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్) ఆధారంగా వీటిని జారీ చేసే విధానాన్ని అమలు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో 89 లక్షల రేషన్ కార్డులకు ఆహారభద్రత చట్టం కింద కేంద్రం నిత్యావసరాలు అందిస్తోంది.

## 109 రకాల కొత్త వంగడాలు విడుదల చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఎటువంటి వాతావరణ పరిస్థితులైనా ఎదుర్కొనే 109 రకాల పంట కొత్త వంగడాలను ప్రధాని మోడీ విడుదల చేశారు. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వంగడాలు, సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యత వంటి అంశాలపై రైతులు, వ్యవసాయశాస్త్రవేత్తలతో చర్చించారు. చిరు ధాన్యాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ప్రధాని మోడీ వివరించారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రసుత్తం డిమాండ్ పెరిగిందని, ప్రజలు అటువంటి ఆహారాన్ని ఇష్టపడుతున్నారని వెల్లడించారు. అదే విధంగా కృషి విజ్ఞాన కేంద్రాలు కొత్త రకాల పంటల గురించి, వాటి ప్రయోజనాల గురించి రైతుకు ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కొత్త వంగడాలను అభివృద్ధి చేసాయని వ్యవసాయ శాస్త్రవేత్తలను అభినందించారు.



ఆదివారం ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో రైతులతో ప్రధాని మోడీ

# 15 నుంచి సీతారామ పూర్తి వినియోగంలోకి

## గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ధ్వంసం చేసింది

## లక్ష 21 వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరానికీ నీళ్లు ఇవ్వలేదు..

## ధరణి పేరుతో దొరలు భూములు పంచుకున్నారు: మంత్రి ఉత్తమ్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** గత పదేళ్లలో కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష 21వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం వైరాలో ఈనెల 15న సీఎం రేవంత్ పాల్గొనే సభా ప్రాంగణాన్ని పరిశీలించి రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌరం సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. నీటి కేటాయింపులు చేపట్టకుండా ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్ తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి, క్యాబినేట్ అంత నిర్ణయించి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం జరిగేలా ప్రణాళికలు తయారు చేసి సీతారామా ప్రాజెక్టు నీటిని రాజీవ్ కెనాల్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11 మండలాల పరిధిలో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద సుమారు 1.75లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. రెండేళ్లలో సీతారామ ప్రాజెక్టు పూర్తవుతుందని వేల కోట్లు ఖర్చు చేసి అయిన సరే సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం కనీసం గోదావరి నీటి కేటాయింపులకు కూడా చేపట్టకుండా పనులు ప్రారంభించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 67టీఎంసీల నీటి కేటాయింపులు వచ్చేలా జీవో తీసుకొని వచ్చి కేంద్ర ప్రభుత్వంతో ఆమోదం చేయించినట్లు తెలిపారు. గత 8నెలలుగా గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాడిలో పెడుతూ అన్ని రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రూ.7.18లక్షల కోట్లు అప్పులు మిగిల్చి పోయిందని ప్రజలు చెల్లించిన పన్నులతో అవినీతికి పాల్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు తీరుస్తూ అభివృద్దిని గాడిలో పెడుతున్నామన్నారు. రూ.31వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని 40రోజుల్లోనే ఒకేసారి రూ.2లక్షల లోపు రుణమాఫీ చేసి దేశంలోనే చారిత్రాత్మక పాలన దిశగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంతో పాలన కొనసాగుతుందన్నారు. 4.5 ఇందిరమ్మ ఇళ్లు ఈ నెల చివరి వరకు బారబార్‌గా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.



వైరాలో ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్. చిత్రంలో మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు

ఆర్దికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పులు మిద్దీ చెల్లిస్తూనే అభివృద్ది సంక్షేమాన్ని తీసుకెళ్తున్నామన్నారు.

**ఆగస్టు 15 చరిత్రాత్మక రోజు : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

ఆగస్టు 15న సీఎం రేవంత్‌రెడ్డి వైరా పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు చారిత్రాత్మక రోజుగా మిగలనుందని రూ.2లక్షల రుణమాఫీ, 10లక్షల ఎకరాలకు గోదావరి జలాలు వచ్చే రోజుగా చరిత్రలో మిగులుతుందన్నారు. గత ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నీటి కేటాయింపులు జరపకుండానే పనులు ప్రారంభించిందని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 67టీఎంసీల నీటిని కేటాయించేలా ఏర్పాట్లు చేశామన్నారు. నాగార్జునసాగర్ చివరి భూములకు సాగర్ నీళ్లు లేకపోతే గోదావరి జలాల ద్వారా నీళ్లు అందించే కార్యక్రమమే సీతారామ ప్రాజెక్టు అన్నారు. ఏన్కూరు లింక్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్ అనే పేరుతో 1.20లక్షల ఎకరాలకు గోదావరి జలాలను స్థిరికరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.1.81లక్షల కోట్లు ఖర్చు చేయడం కట్టిన ప్రాజెక్టులు కూలిపోవడం, ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వకపోవడం గత ప్రభుత్వం జరిగిందన్నారు. ఎన్ని వేల కోట్లు ఖర్చు అయిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. 2026 ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. జిల్లా రైతులు సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే భూసేకరణకు అవసరమైన భూములను ఇవ్వాలని రైతులు సహకరించాలన్నారు. ప్రాజెక్టు ప్రధాన 14వ కిలోమీటర్ వరకు 1 నుండి 8వ ప్యాకెజ్‌లలో పనులు పూర్తి అయ్యాయన్నారు. 9.85కిలోమీటర్ల వద్ద మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గంలో 15,795ఎకరాలకు సాగునీరు అందనుందన్నారు. అందుకోసం 252 ఎకరాలు కలుపుకోని రూ.115.71 కోట్ల పనులతో అక్కడ పనులు చేపడుతున్నామన్నారు. ప్రధాన కాలువ 74వ కిలోమీటర్ వద్ద ప్యాకెజ్ 1 ద్వారా 33 ఎకరాలకు రూ.663.49 కోట్లతో భూసేకరణ చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మార్కెఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ల దుర్గా ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 11/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 870906
2nd Prize Rs.7000/- 50389
3rd Prize Rs.3500/-
03548 20801 25327 40347 41995
44859 51608 57936 62894 93076
4th Prize Rs.200/-
0466 1040 2720 2742 4442
5180 6744 7116 8733 9625
5th Prize Rs.100/-
0903 2126 3521 3562 3738
5785 6438 6673 7963 8731
6th Prize Rs.50/-
0007 1354 2769 4237 6084 7643
0242 1479 2853 4308 6097 7647
0281 1485 2902 4350 6294 7795
0379 1634 2916 4609 6445 8140
0499 1637 2959 4623 6518 8268
0502 1696 2975 4659 6536 8354
0563 1732 3233 4718 6590 8374
0567 1822 3264 4947 6609 8463
0593 2006 3366 5056 6672 8540
0605 2011 3429 5140 6833 8592
0792 2031 3610 5227 6949 8734
0795 2175 3642 5405 7048 8976
0812 2374 3669 5449 7321 9261
1147 2445 3889 5594 7344 9594
1214 2462 3920 5891 7358 9904
1232 2610 3933 5949 7363
1249 2752 4074 5965 7403

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 784451
2nd Prize Rs.7000/- 63643
3rd Prize Rs.3500/-
10488 17587 25049 33092 42970
58232 75511 82676 84217 97371
4th Prize Rs.200/-
0030 2096 3082 3624 4933
5196 5434 5485 7537 9361
5th Prize Rs.100/-
0636 1039 2439 4708 5268
5566 5608 6551 7068 8326
6th Prize Rs.50/-
0136 2143 3746 5144 6606 8644
0314 2205 3888 5232 6625 8828
0565 2206 4048 5287 6847 8830
0569 2311 4058 5324 7031 9040
0776 2452 4077 5595 7162 9130
1071 2517 4090 5643 7189 9138
1162 2544 4390 5772 7274 9208
1351 2747 4394 5867 7380 9264
1372 2835 4410 5876 7388 9344
1378 2858 4652 5946 7409 9355
1520 2912 4774 6024 7455 9396
1563 2913 4853 6031 7514 9791
1724 2931 4855 6112 7558 9894
1734 3182 4883 6412 7739 9917
1736 3299 4942 6493 7913 9988
1887 3374 5061 6513 8208
2020 3406 5099 6545 8546

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 319807
2nd Prize Rs.7000/- 47174
3rd Prize Rs.3500/-
01325 12820 48643 50741 61203
61391 67097 70236 72725 83722
4th Prize Rs.200/-
1008 3250 4163 4230 4763
5829 5941 7196 7839 9901
5th Prize Rs.100/-
1202 1309 1313 1864 2729
3493 3922 6857 8804 9169
6th Prize Rs.50/-
0076 2335 3859 4950 6741 8595
0287 2370 3901 5204 6811 8657
0529 2386 3925 5277 6814 8712
0777 2446 4003 5291 7268 8790
0896 2561 4034 5358 7282 8891
0898 2712 4113 5387 7313 8894
0916 2881 4221 5407 7498 8959
0959 2922 4226 5606 7550 9080
1181 2956 4266 5909 7566 9206
1269 2960 4365 5934 7573 9208
1542 2963 4374 5986 7786 9233
1676 3045 4403 6002 7834 9698
1737 3200 4571 6021 7889 9699
2052 3236 4775 6260 7947 9731
2077 3501 4783 6477 8038 9873
2093 3576 4815 6508 8556
2162 3765 4937 6561 8590

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 869944
2nd Prize Rs.7000/- 25440
3rd Prize Rs.3500/-
09110 15552 41607 50444 57765
59299 61584 82822 84704 85854
4th Prize Rs.200/-
0717 1235 2010 2211 3814
3825 5755 6385 6563 9286
5th Prize Rs.100/-
1370 1442 2371 2472 3913
6635 6716 6966 9570 9688
6th Prize Rs.50/-
0037 1949 3539 5310 6899 8556
0089 1954 3585 5433 7030 8846
0152 1960 4006 5526 7063 8890
0226 2004 4058 5675 7174 9005
0408 2234 4075 5785 7253 9033
0427 2256 4411 5836 7256 9146
0463 2290 4639 6008 7529 9153
0767 2407 4663 6085 7580 9242
0899 2575 4673 6167 7796 9324
0903 2604 4728 6368 7923 9327
1085 2719 4893 6406 7946 9366
1263 2752 4928 6602 8028 9673
1354 2856 5006 6603 8126 9792
1641 3080 5051 6628 8185 9836
1823 3129 5134 6774 8275 9844
1882 3345 5141 6806 8329
1927 3499 5166 6816 8355

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 596620
2nd Prize Rs.7000/- 08798
3rd Prize Rs.3500/-
01166 02716 16463 18013 37847
43236 77229 88900 89532 91980
4th Prize Rs.200/-
2960 3168 4147 4692 4988
6091 6112 6525 7287 7301
5th Prize Rs.100/-
0536 2823 4274 4343 6878
7691 8065 8195 8952 9046

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 985183
2nd Prize Rs.7000/- 24619
3rd Prize Rs.3500/-
12935 15489 18649 18882 38234
60498 83469 85590 90269 97831
4th Prize Rs.200/-
0832 0986 2189 3233 4419
4855 5691 5961 6590 8253
5th Prize Rs.100/-
0891 1779 1984 2352 3452
5249 7066 7881 8684 9279

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 147607
2nd Prize Rs.7000/- 54899
3rd Prize Rs.3500/-
04188 19407 37169 43332 44626
64850 72484 86190 88912 94769
4th Prize Rs.200/-
0254 0401 1016 3250 6970
6988 8396 8433 8584 9833
5th Prize Rs.100/-
0547 0713 2841 5335 5610
6359 7353 7708 7832 9706
6th Prize Rs.50/-
0046 2022 3612 5501 6747 8173
0056 2104 3637 5528 6760 8198
0135 2353 3908 5576 6808 8281
0160 2385 3978 5604 6832 8555
0425 2506 3987 5616 6853 8653
0628 2628 4012 5644 6866 8738
0690 2788 4066 5854 6871 9151
0752 2846 4243 5933 7077 9387
0810 2860 4364 5977 7102 9432
1059 2903 4465 6102 7308 9502
1114 2936 4479 6394 7445 9725
1219 3032 4593 6487 7669 9762
1392 3037 4612 6488 7726 9776
1413 3322 4862 6527 7921 9940
1420 3335 5298 6613 7924 9994
1448 3353 5369 6662 7993
1961 3411 5414 6685 8065

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 285365
2nd Prize Rs.7000/- 52632
3rd Prize Rs.3500/-
03043 03795 19829 19915 21101
63109 71648 86284 93088 97445
4th Prize Rs.200/-
0082 2955 3613 3637 3909
5616 6162 7912 8753 9827
5th Prize Rs.100/-
0190 0361 0438 0988 1553
1948 4382 4706 6773 9748
6th Prize Rs.50/-
0270 2178 4302 6351 7546 9323
0426 2265 4568 6523 7600 9352
0500 2465 4605 6528 7686 9410
0924 2480 4619 6547 7695 9449
1069 2696 4713 6584 7859 9457
1096 2907 4722 6631 7881 9477
1099 2915 4823 6672 7893 9482
1189 3168 4954 6703 8041 9604
1312 3253 5005 6810 8341 9619
1556 3254 5125 7073 8377 9621
1561 3308 5307 7116 8465 9855
1582 3454 5355 7189 8917 9865
1661 3535 5603 7204 9014 9874
1819 3605 5767 7284 9053 9949
1931 3801 6012 7305 9126 9975
1938 3968 6230 7385 9226
1976 4052 6285 7483 9281

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 657696
2nd Prize Rs.7000/- 68921
3rd Prize Rs.3500/-
13529 13969 35592 46541 57442
57824 79576 79866 81840 92724
4th Prize Rs.200/-
0285 0416 0488 4271 4563
4859 5264 5474 5771 9151
5th Prize Rs.100/-
0820 2201 2532 2839 4539
4542 5127 5495 6413 8541
6th Prize Rs.50/-
0006 1224 2666 4566 6452 7855
0126 1238 2964 4581 6467 8077
0442 1340 2988 4653 6473 8078
0649 1495 3068 4810 6525 8132
0656 1518 3159 4845 6559 8225
0756 1563 3295 4878 6858 8230
0761 1655 3374 4957 6890 8342
0826 1892 3414 5005 6952 8642
0884 1978 3469 5043 6972 8680
0932 2018 3476 5071 7001 8765
0960 2088 3577 5275 7148 8893
0996 2099 3656 5339 7210 9102
1030 2148 3770 5461 7360 9119
1052 2310 4066 5569 7421 9586
1139 2490 4078 5815 7514 9607
1184 2496 4286 5961 7767
1220 2590 4377 6440 7798
6th Prize Rs.50/-
0077 1490 2988 4758 6919 8706
0096 1644 3115 4826 6989 8916
0165 1748 3404 4915 6996 8963
0183 1793 3445 4939 7049 8969
0356 2031 3778 5041 7099 9040
0477 2256 3811 5143 7243 9288
0545 2280 3980 5623 7458 9359
0564 2295 4075 5652 7521 9467
0601 2465 4125 5910 7970 9509
0909 2534 4156 5916 8120 9547
0918 2545 4234 6153 8219 9604
0954 2637 4336 6230 8312 9631
0972 2663 4389 6339 8426 9782
1263 2698 4494 6643 8458 9882
1327 2771 4504 6737 8467 9926
1424 2834 4562 6778 8692
1435 2970 4586 6914 8705

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 745815
2nd Prize Rs.7000/- 34224
3rd Prize Rs.3500/-
12498 23117 23479 34711 45373
56633 67124 78700 89232 91719
4th Prize Rs.200/-
0553 2325 2883 5208 5972
7170 8018 8242 8265 9657
5th Prize Rs.100/-
0108 0321 0656 1611 2435
3754 3788 5093 5442 9359
6th Prize Rs.50/-
0054 2353 4107 6319 7667 9044
0131 2391 4109 6350 7712 9099
0280 2553 4244 6404 7740 9139
0305 2593 4322 6481 7835 9301
0588 2613 4563 6562 7841 9338
0724 2690 4595 6622 8100 9384
0875 2717 4601 6844 8103 9415
0880 2953 5036 6907 8157 9457
1057 2962 5390 7066 8287 9541
1164 3017 5531 7080 8313 9579
1222 3197 5607 7199 8352 9607
1419 3244 5644 7263 8371 9699
1555 3408 5717 7394 8444 9725
1595 3421 5866 7502 8676 9733
1902 3530 5919 7538 8690 9809
2085 4091 5924 7638 8956
2126 4106 6200 7666 9011
6th Prize Rs.50/-
0017 1669 3090 5276 7120 8631
0098 1709 3141 5594 7249 8651
0114 1774 3193 5617 7280 8664
0202 1840 3375 5896 7290 8793
0210 1885 3784 6021 7305 8904
0220 2165 3824 6111 7387 9011
0239 2206 4009 6145 7784 9335
0286 2211 4261 6161 7816 9470
0317 2339 4278 6257 7953 9528
0359 2442 4375 6267 7993 9545
0668 2533 4490 6351 8333 9694
0669 2582 4564 6579 8355 9732
1085 2630 4574 6632 8384 9787
1358 2632 4609 6758 8466 9961
1444 2700 4746 6903 8482 9987
1493 2989 5197 7037 8602
1641 3030 5205 7102 8606


# జలజలా.. సీతారామ

>> అన్నారు. 2026 ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతీ ఎకరానికి నీరు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ఈ ప్రాజెక్టుకు 60 టిఎంసిల నీటి కేటాయింపు జరిగిందని అన్నారు. ఈ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. గోదావరి జిలాలు ఖమ్మం జిల్లాలో పారుతుంటే ఆనందంగా ఉందని అన్నారు. అదే విధంగా పంద్రాగస్టు రోజు నాడే రూ.2లక్షల రుణమాఫీ ప్రకటిస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు రీడిజైన్ పేరుతో రూ.8వేల కోట్లు వృధా చేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. భద్రాచలం పరిసర ప్రాంత నియోజకవర్గాల రైతులకు కూడా ఈ ప్రాజెక్టు నుండి నీళ్ళు అందించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు అందడం వలన ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారనుందని పొంగులేటి ఆనందం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పంప్‌హౌస్ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ మూడు పంప్‌హౌజ్‌లు ప్రారంభమవుతుండటం సంతోషకరంగా ఉందన్నారు. మంత్రి ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటెల్, ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తదితరులు పాల్గొన్నారు.

# సుంకిశాల 'పాపం' ఎవరిది?

>> తీసుకొని పుట్టంగండి ప్రాంతంలో నాగర్జునసాగర్ వద్ద ఎమర్జెన్సీ పంపింగ్‌ఏర్పాటు చేసింది. కరువు కాలంలో నీటిని తీసుకోవడానికి కష్ఠంగా మారింది. 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం నాగార్జున సాగర్ ఒడ్డున సుంకిశాల వద్ద డెడ్ స్టోరేజి నుంచి నుంచి ప్రత్యేకంగా శుద్దిచేయని నీటిని తరలించడానికి ఇంటెక్‌వెల్ నిర్మాణ చేయాలని నిర్ణయించారు. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద ఈ ప్రాజెక్టును నిర్మించతలపెట్టగా 2021 జూన్ 11న మెఘా ఇంజనీరింగ్ సంస్థ కాంట్రాక్టు పొందింది. ఈప్రాజెక్టులో భాగంగా పంపుహౌజ్ ,సంపు, మూడు టన్నెల్,పంపుహౌజ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మిస్తున్నారు. పంపింగ్ మెయిన్స్ 50 కిలోమీటర్లమేరకు 3వరసల 2325 ఎంఎం దయా పైపులైన్ నిర్మాణం చేస్తున్నారు. ఎలక్ట్రోమెకానికల్, పనుల్లో భాగంగా పంపులు, మోటార్లు సబ్‌స్టేషన్ పవర్ ట్రాన్స్‌మిషన్ మెయిన్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. జూలై 2021 నుంచి పనులు నడుస్తున్నాయి. 60శాతం పనులు దాదాపు పూర్తి అయినాయి నాగార్జునసాగర్‌లోకి 3.5లక్షల క్యూసెక్కుల వరద రావడంతో టన్నెల్‌గోడ ధ్వంసమైంది. ఆగస్టు 2న ఉదయం ఈ సంఘటన జరుగగా అసెంబ్లీలో ఈ అంశంను ప్రకటించకపోవడం పలు అనుమానాలకు తావు ఇస్తుంది. సుంకిశాలపై బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందనే డిప్యూటీ ముఖ్యమంత్రి భటివిక్రమార్క వాదనకు కూడా బలం చేకూరే విధంగా ఉండేది. శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి అది పునాదివేసిన రోజుననే మంత్రి హరీష్‌రావుతో దానిని కట్టకూడదని చెప్పానని అయినా ఏకపక్షంగా కట్టారని చేస్తున్న విమర్శలు ఆనాడే బయటకు చెబితే ఇంత అనర్థం జరగకపోవు. వందల కోట్ల ప్రజాధనం వృధా కాకుండా మిగిలేది. మేడిగడ్డ నదిపై మాత్రమే కాదు కృష్ణానది కూడా గత ప్రభుత్వం వదిలిపెట్టలేదని కాంగ్రెస్ పెద్ద ఎత్తున దాడికి బిఆర్ఎస్‌పై దిగుతోన్నది. సుంకిశాల నిర్మాణం బిఆర్ఎస్ హయంలోనే జరిగిందని కాంగ్రెస్ నాయకులు వాదిస్తున్నారు. డిజైన్ లోపం వల్లే సుంకిశాల కూలింది దానిని కాంగ్రెస్‌పై రుద్దేప్రయత్నం చేస్తున్నారని సుంకిశాల కట్టింది కాదని అని భట్టి విక్రమార్క గుర్తుచేస్తున్నారు.

సుంకిశాలకు జరిగిన నష్టంను గుత్తేదారుసంస్థ భర్తిస్తుందని ప్రభుత్వంకు ప్రజలకు ఏలాంటి నష్టంలేదని ఇది మొత్తం బిఆర్ఎస్ హయాంలో మొదలు పెట్టిన పనులు అని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమర్‌రెడ్డి అన్నారు. సుంకిశాలను మంత్రి ఉత్తమ్, తుమ్మలనాగేశ్వర్‌రావు, మండలిచైర్మన్ గుత్తా సుఖేందర్‌లు వెళ్లి సందర్శించారు. సుంకిశాల రిటైనింగ్‌వాల్ కూలిన విషయం ప్రభుత్వం గోప్యంగా పెట్టడం పట్ల ప్రజలు కూడా తప్పుపడుతున్నారు. సుంకిశాల విషయంలో కమిటీ వేస్తామని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. నీటిపారుదలశాఖ ఇఎన్‌సి హరిరాం, జలమండలి ఇడి సత్యనారయణ, జెఎన్‌టియు చెందిన నిపుణులతో కమిటి వేయాలని ప్రాథమికంగా నిర్ణయించారని సమాచారం. జలమండలి అధికారులు డిప్యూటీ సిఎంను కలవడంతో ఆపై అధికార ప్రకటన వెలువడలేదు. వాస్తవాలు నివేదిక రూపంలో వస్తే ప్రభుత్వం ఇరుకున పడుతుందనే భయంతో నే ఉపసంహరించుకొందని ప్రతిపక్షబిఆర్ఎస్ దాడి చేయడం మొదలుపెట్టింది. మరోవైపు కెటిఆర్ ట్విట్లర్‌లో సుంకిశాల ఘటన సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలని డిమాండ్ చేస్తున్నారు. అంతే కాదు కాంట్రాక్టు కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టాలని కూడా అంటున్నారు. లోక్‌సభ విపక్షనేత రాహుల్‌పై ప్రమాద బాధ్యులను ఎందుకు దాచుతున్నారని ట్విట్టర్‌లో కెటిరాన ప్రశ్నించారు. అధికార పార్టీ నిర్లక్ష్యం అంటూ టిఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నది.




అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు డ్రైవర్ లెస్ కారు 'వేమో'ను పరిశీలిస్తున్న దృశ్యం

# త్వరలో పిసిసి చీఫ్ నియామకం

>> ఎంపిక కసరత్తు జరగనుంది. పిసిసి అధ్యక్ష పదవి కోసం ప్రస్తుత పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ,ఎంపీ బలరాం నాయక్,ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్,పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌లు ప్రధాన పోటీదారులుగా ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నలుగురు ఎవరికి వారు పార్టీ అధిష్ఠానం వద్ద యత్నాలు చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నందున కొత్తగా ఎంపిక అయ్యే పిసిసి అధ్యక్షుడు సిఎం రేవంత్‌రెడ్డితో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాల్సి ఉన్నందున అధిష్ఠానం ఆచితూచి ఎంపిక చేయనుంది. దీంతో ఈ నలుగురిలో ఎవరికి అవకాశం దక్కుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అంతేగాక, ఆ నలుగురిలో సిఎం రేవంత్‌రెడ్డి ఎవరి వైపు మొగ్గు చూపుతారోనని ఉత్కంఠతతో అందరూ వేచి చూస్తున్నారు. అయితే పిసిసి సంస్థాగత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నందున ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తనకే పిసిసి పదవి వస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎఐసిసి పెద్దలతో తనకున్న సంబంధాలను దృష్టిలో ఉంచుకుని తనకే పిసిసి పదవి వచ్చి తీరుతుందని ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ ఎంపీ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బలరాం నాయక్ పిసిసి అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని అధిష్ఠానం వద్ద పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్టీ వర్గానికి ఇవ్వలేదని ఆయన పేర్కొంటున్నారు. ఈక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీల మద్దతు కూడగట్టేందుకు యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. పిసిసి కమిటీలో ప్రచార కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న మాజీ ఎంపీ మధుయాష్కీ పిసిసి అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మధుయాష్కీకి ముందు నుంచి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియా, ప్రియాంకలతో సత్సంబంధాలు ఉన్నాయి. దీపాదాస్,సిఎం రేవంత్‌రెడ్డి చేస్తే మధుయాష్కీ పిసిసి అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఖాయమని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొత్త పిసిసి కార్యవర్గం ఏర్పాటైనట్లయితే సామాజిక సమీకరణాల వారీగా ఐదు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌లలో ఒకటి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి దక్కుతుందని పార్టీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. మిగిలిన మరో 4 వర్కింగ్ ప్రెసిడెంట్లలో ఎస్సీ సామాజిక వర్గానికి ఒకటి, యాదవ సామాజిక వర్గానికి ఒకటి,ఎస్టీ సామాజిక వర్గానికి ఒకటి,మైనారిటీ సామాజిక వర్గానికి ఒకటి లెక్కన పదవులు దక్కుతాయని పిసిసి వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమితులయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. త్వరలో జాతీయ స్థాయిలో ఎఐసిసి కొత్త కార్యవర్గం ఏర్పాటయ్యే అవకాశం ఉండటంతో ఎఐసిసి కార్యదర్శుల పదవుల కోసం రాష్ట్రానికి చెందిన కొందరు నాయకులు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుగా ఉన్న హర్కర వేణుగోపాల్, పిసిసి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమకుమార్‌లు ఎఐసిసి కార్యదర్శుల కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణలో సామాజిక సమీకరణాలపై ఏకాభిప్రాయం కుదరకుంటే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలకు ఎఐసిసి కార్యదర్శులుగా నియమించే అవకాశం ఉందని పిసిసి వర్గాలు వెల్లడిస్తున్నాయి. మాజీ ఎంపీ వి.హనుమంతరావు గత కొన్ని రోజులుగా ఢిల్లీలోనే మకా వేసి,ఓబీసీ సెల్ జాతీయ చైర్మన్‌గా తనకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠాన పెద్దలను కోరుతున్నట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 12-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
సప్తమి ఉ.7.55,
స్వాతి ఉ.8.32,
వర్జ్యం మ.2.39-4.24,
దు.మ.12.47-1.38, 2) మ.3.20-4.11,
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**వృషభం :** మీ మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకొని ముఖ్యమైన వ్యవహారాలలో విజయంసాధిస్తారు.

**మిథునం:** పారిశ్రామిక, వైద్య - విద్య రంగాలలోనివారికి అనుకూలంగా వుండును. వాహనయోగం.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**సింహం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కన్య :** మిత్రులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**తుల :** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఇంటాబయటా అనుకూలం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన కార్యక్రమములు సకాలంలో పూర్తిచేస్తారు. వివాహయత్నాలు సాగిస్తారు.

**మకరం:** సంతానం నూతన విద్యా - ఉద్యోగావకాశాలు పొందుతారు. నూతన వస్తులాభాలు.

**కుంభం:** వృత్తి - వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు.

**మీనం :** పట్టింది బంగారంగా వుంటుంది. భూ, గృహ యోగాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భారీ విస్తరణ

>> సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ అమెజాన్‌తో చర్చలు విజయ వంతమ య్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్-సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్-సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

**ఇక దక్షిణ కొరియాలో రేవంత్ బృందం పర్యటన**

రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా 8 రోజుల పాటు అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం కాలిఫోర్నియాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి దక్షిణ కొరియా పర్యటనకు బయలుదేరింది. నాలుగు రోజుల పాటు దక్షిణ కొరియాలో పర్యటించనున్న ఈ బృందం ఆ దేశంలోని దిగ్గజ కంపెనీలతో వరుస భేటీలు నిర్వహించనుంది. తొలిరోజు ఉదయం యూయూ ఫార్మా ప్రతినిధులతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడుల అంశంపై చర్చించనుంది. ఆ తర్వాత కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనుంది. హుందేయ్ మోటార్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించి చర్చలు జరపనుంది. వాటర్ సర్క్యులేషన్ డైరెక్టర్ జనరల్‌తో సమావేశం అనంతరం కొరియా హెరాల్డ్‌తో భేటీ ఉంటుందని సిఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. రెండో రోజు మంగళవారం రేవంత్ బృందం హ్యాన్‌రివర్ ప్రాజెక్టు డిప్యూటీ మేయర్‌తో సమావేశం కానుంది. ఆ తర్వాత కొరియా బ్యూటీ ట్రేడ్ అసోసియేషన్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. సామ్‌సంగ్ ప్రెసిడెంట్ జేబ్ల్యూ కిమ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, సెల్ ట్రాన్ సంస్థల అధినేతలతో రేవంత్ బృందం వరుస భేటీలు నిర్వహించనుంది. అదే రోజు హ్యాన్ రివర్ పార్క్ టూర్ నిర్వహించి స్థానికంగా రివర్ ఫ్రంట్ ఏరియాను సందర్శించనుంది. మూడు రోజుల పాటు దక్షిణ కొరియా పర్యటన అనంతరం సింగపూర్ మీదుగా ఈ బృందం హైదరాబాద్ బయలుదేరనుంది. ఈనెల 14న బుధవారం ఉదయం 10.50 గంటలకు సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం తెలంగాణకు చేరుకోనుంది.

# మాజీ విదేశాంగమంత్రి నట్వర్‌సింగ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** సుదీర్ఘకాలంగా వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న కేంద్ర విదేశాంగశాఖ మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.నట్వర్‌సింగ్ శనివారం అర్ధరాత్రి కన్నుమూశారు. ఢిల్లీ సమీ పంలోని గురుగ్రామ్‌లో ఉన్న మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన



తుదిశ్వాస విడిచా రని కుటుంబ సభ్యులు ప్రకటించారు. 95 యేళ్ల వయసున్న ఆయన గత రెండు వారాలుగా చికిత్స పొందారని తెలిపారు. నట్వర్‌సింగ్ అంత్య క్రియలను ఢిల్లీలోనే నిర్వహించాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు. నట్వర్‌సింగ్ 1931లో అప్పటి భరత్‌పూర్ స్వతంత్ర రాజ్యంలో జన్మించారు. జాట్ హిందువులైన వీరు భరత్‌పూర్ రాజవంశ కుటుంబీకులు. అజ్మీర్‌లోని మయో కాలేజ్, గ్వాలియర్‌లోని సింధియా స్కూలులో విద్యనభ్యసించారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చేసారు. విస్తృతమైన అవగాహన ఉన్న వ్యక్తిగా ఆయన నిస్సందేహంగా కొనియాడుతుంటారు. గొప్ప చతురత కలిగిన దౌత్యవేత్తగా అభివర్ణిస్తారు. 1953లో నట్వర్‌సింగ్ ఇండియన్ ఫారిన్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. దౌత్యరంగంలో ఉన్నత శిఖరాలకు చేరిన అనేకమందికి ఆయనను మెంటార్‌గా చెపుతుంటారు. చైనా, అమెరికా, పాకిస్తాన్, యుకెలో భారత్ తరపున కీలక పదవుల్లో పనిచేసారు. 1983లో ఢిల్లీలో జరిగిన అలీనదేశాల ఏడో శిఖరాగ్రసదస్సుకు ఆయన ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేసారు. కామన్వెల్త్ దేశాల ప్రభుత్వ అధినేతల సమావేశానికి సమన్వయకర్తగా పనిచేసారు. విదేశాంగ శాఖలో 1982-1984 మధ్య కార్యదర్శిగా చేసారు. 1984లో ఆయనను ప్రభుత్వం పద్మభూషణ్‌తో సత్కరించింది. దౌత్యరంగంలో ఉన్న అపార అనుభవమే రాజకీయాల్లో ఆయనకు ఎంతగానో ఉపయోగపడిందని అంటారు. 1984లో ఉద్యోగానికి రాజీనామాచేసి కాంగ్రెస్ పార్టీలో చేరి భరత్‌పూర్‌నుంచి ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. 1985లో ఉక్కు, బొగ్గు, గనుల వ్యవసాయ శాఖల్లో సహాయమంత్రిగా పనిచేసారు. 1986లో విదేశాంగశాఖ సహాయమంత్రిగా ఉన్నారు. కొంతకాలం పార్టీకి దూరంగా ఉన్నారు. సోనియా ప్రవేశం తర్వాత మళ్లీ మరుగూ పాల్గొన్నారు. 2004లో కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా ఉన్నారు. ఇరాక్ ఆయిల్ ఫర్ ఫుడ్ పథకం ఒప్పందంలో వ్యక్తిగత లబ్ది పొందారన్న ఆరోపణలతో 18 నెలల్లోనే మంత్రి పదవికి రాజీనామా చేసారు. తర్వాత పార్టీకి కూడా రాజీనామా చేసి 2008లో కుమారుడు జగత్‌తో కలిసి బిఎస్పీలో చేరారు. క్రమశిక్షణచర్యల కింద పార్టీ నుంచి నాలుగు నెలల్లోనే బహిష్కరణ వేటుపడింది. ఆ తర్వాత ఆయన కుమారుడు బిజెపిలో చేరారు. ది లెగసీ ఆఫ్ నెహ్రూ, ఏ మెమోరియల్ ట్రిబ్యూట్, మై చైనా డైరీ, 1956-88 పేరిట నట్వర్‌సింగ్ రచనలు చేసారు. వన్ లైఫ్ ఈజ్ నాట్ ఎనఫ్ పేరిట ఆత్మకథ రాసారు.

## నట్వర్‌సింగ్ మృతి తీరనిలోటు

### భువనగిరి ఎంపి చామల కిరణ్

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కేంద్ర మాజీమంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత నట్వర్ సింగ్ మృతి కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని భువనగిరి ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో నివాళులు అర్పిస్తూ తెలిపారు. నట్వర్‌సింగ్ ఇండియన్ ఫారిన్ సర్వీస్‌లో డిప్యూటీ హైకమిషనర్‌గా, కేంద్రమంత్రిగా, కేంద్రసహాయకమంత్రిగా, మన్మోహన్ కేబినెట్‌లో విదేశీమంత్రిగా సేవలు చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు, నట్వర్‌సింగ్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నట్వర్‌సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## వాంటెడ్ సైబర్ నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో సైబర్ నేరా లకు పాల్పడుతుండటంతోపాటు తనను తాను ముంబయి సైబర్ క్రైం పోలీసుగా చెప్పు కుంటున్న ఓ బడా సైబర్ నేరగాడిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గో యల్ మీడియాకు వెల్లడించారు. ఎపిలోని వైజాగ్‌కు చెందిన షేక్ ఖలీల్ (39) తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, బిహార్ రాష్ట్రాలలో అనేక సైబర్ నేరాలకు పాల్పడి కోట్లాది రూపాయలను లూటీ చేశాడు. ఇతనిపై ఖమ్మంలో ఒక కేసు నమోదయ్యింది. ఖమ్మం పట్టణం లో ఓ అమాయకుడిని మోసం చేసి మూడున్నర లక్షల రూపాయలను ఇతను కాజేశాడు. ఈ కేసులో ఇతను వాంటెడ్ నేరగాడు. తనను తాను ఇతను సైబర్ క్రైం పో లీసుగా చెప్పుకుంటూ మోసాలను కొనసాగిస్తూనే వున్నాడు. ఖమ్మం కేసులో ఇతనిపై వారెంట్ జారీకాగా వైజాగ్‌లో వున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అక్కడికి వెళ్లి అరెస్టు చేశారు. అనంతరం పిటి వారెంట్‌పై హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ఇతను దేశ వ్యాప్తంగా 33 సైబర్ నేరాలకు పాల్పడినట్లు తేలింది. ఇతన్ని మరింతగా విచారించేందుకు కస్టడీలోకి తీసుకోనున్నారు. కాగా సైబర్ నేరాలకు సంబ ంధించి బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖాగోయల్ కోరారు.

# పంద్రాగస్టు వేడుకలకు భారీ భద్రత

### రాష్ట్రంలోను కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జమ్మూ-కాశ్మీర్, ఢిల్లీ ఘటనల నేపథ్యంలో హైఅలర్ట్

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా గురువారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవాల కోసం భారీ భద్రత చేపట్టారు. పంద్రాగస్టు వేడుక లకు కొద్ది రోజుల ముందు జమ్మూ-కాశ్మీర్‌లో వెలుగు చూసిన ఉగ్రవాదుల దాడులు, దేశ రాజధాని ఢిల్లీలో ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాది అరెస్టు ఘటన నేపథ్యంలో దేశ అన్ని రాష్ట్రాలలో భద్రతను కట్టుబద్దం చేశారు. స్వాతంత్ర వేడుకలను మావోయిస్టులు బహిష్కరిస్తున్న నేపథ్యంలో నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలో సాయుధ బలగాలను మోహరించారు. రాష్ట్రంలో పంద్రాగస్టు వేడుకలకు అన్ని చోట్ల బందోబస్తును ముమ్మరం చేశారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల వద్ద తనిఖీలు చేబట్టి, భద్రతను కట్టుదిట్టం చేశారు. శంషాబాద్ అంతర్జాతీయ విమా నాశ్రయంతోపాటు ప్రముఖుల రాకపోకలకు వాడుతున్న బేగంపేట్ విమా నాశ్రయలో ఇప్పటికే హైఅలర్ట్ ప్రకటించి భద్రతను మరింత ముమ్మరం చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవాల కోసం పోలీసు యంత్రాంగం భారీ భద్రతను చేబట్టింది. పంద్రాగస్టు వేడుకల సమయంలో హింసాత్మక ఘటనలకు పాల్పడేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దశాబ్దాల తరబడి కుట్రలు చేస్తూనే వుండడం తెలిసిందే. కన్సిసార్లు ఈ విషయంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి, బాంబులు పేల్చి పోలీసులతో పాటు అమాయకులను పొట్టన పెట్టకున్న ఉదంతాలు వుండడం విదితమే. అయితే గడచిన కొంత కాలంగా ఉగ్రవాదుల కార్యకలాపాలను తక్కువగానే వున్నా కొన్ని సం దర్బాలలో ఉగ్రమూకలు హింసాత్మక ఘటనలకు పాల్పడుతూనే వున్నాయి. పంద్రాగస్టు వేడుకలకు కొన్ని రోజుల ముందు జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులు జరగడం, పలువురు సైనికులు వీరమరణం చెందడం తెలిసిందే. ఇందులో శనివారం జరిగిన ఘటనలో ఇద్దరు సైనికులు మరణించారు. దీంతో పాటు ఢిల్లీలో దాడులకు ఉగ్రవాదులు చాలా ఏళ్లుగా కుట్రలు పన్ను తుండడం విదితమే. అయితే వీటిని పోలీసు బలగాలు వమ్ముచేశాయి.

శనివారం నాడు ఢిల్లీలో ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్ర వాదిని భద్రతా బలగాలు అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద నుంచి మారణాయుధాలను, మందుగుండు సామాగ్రిని జప్తు చేయడం సంచలనం రేపింది. పంద్రాగస్టు వేడుకలకు సరిగ్గా ఐదు రోజుల ముందు జరిగిన ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీలో భద్రతను భారీగా పెంచారు. దీంతో పంద్రాగస్టు వేడుకలను కేంద్ర హోం శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుని భద్రత విషయంలో రాజీ పడకుండా వుండాలని అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్రంలో అన్ని చోట్ల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ వరకు వస్తే రాష్ట్రం ఏర్పాటయ్యాక 11వ సారి జరుగుతున్న ఈ వేడుకలు ధూం ధాంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ సర్కారు ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఇక ఈ వేడుకలను మావోయిస్టులు బహిష్కరిస్తున్న నేపథ్యంలో నక్సలైట్ల ప్రభావిత రాష్ట్రాల పోలీసు విభాగాలను అధికారులు అ ప్రమత్తం చేశారు. ఈ ప్రాంతాలలో పహారా పెంచారు. తెలం గాణలో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ మావోయిస్టుల కదలికలు వుండడ ంతో ఇక్కడ గస్తీ పెంచారు.

గతంలో పంద్రాగస్టు నాడు నక్సలైట్లు విధ్వంసం సృష్టించిన ఉదంతాలు వుండడంతో కీలక ప్రాంతాలలో అదనపు బలగాలను రంగంలో ది ంచారు. రాష్ట్రంలో గోల్కొండ కోటలో అధికారిక వేడుకలు జరగనుండగా ఇక్కడ సిఎం రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. దీంతో పాటు హైదరా బాద్ సహా అన్ని జిల్లాలలో జరిగే వేడుకలకు మంత్రులతో పాటు ప్రముఖులు పాల్గొననున్నారు.

మరోవైపు ఉగ్రవాదుల కుట్రల నేపథ్యంలో శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయం, బేగంపేట్ విమానాశ్రయం వద్ద భద్రతను పెంచారు. పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొనే ప్రముఖులకు భద్రతను పెంచారు.

# కార్నింగ్ ప్లాంట్, అమరరాజా కంపెనీలు వెళ్లిపోతే తీవ్రనష్టం

### తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా సిఎం మాట్లాడొద్దు

### కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా సిఎం మాట్లాడవద్దని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన శక్తివంతమైన రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, క్యాన్సర్ వ్యాధి గ్రస్తులతో సమానం అంటూ హాస్యాస్పదం ప్రకటనలు చేయడం మానేయాలని రేవంత్‌కు హితవు పలికారు. తమ మధ్య ఉన్న రాజకీయ విభేదాల వల్ల తెలంగాణకు నష్టం జరగకూడదని కెటిఆర్ ఆకాంక్షించారు. తమ హయాంలో పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం గౌరవిస్తుందని ఆశిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.9,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అమర్ రాజాను ఒప్పంచేందుకు గతంలో చాలా కష్టపడ్డామని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడిదారులందరికీ సముచిత గౌరవం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అనేది పాలసీ కొనసాగింపును నిర్ధారించాల్సి న సంస్థగా ఉండాలని వివరించారు. గతంలో కేన్స్ టెక్నాలజీ రాష్ట్రం నుంచి గుజరాత్‌కు వెళ్లిపోయిం దని, ఇప్పుడు కార్నింగ్ ఫ్లాంట్, అమర్‌రాజా కంపెనీలు చెన్నైకి వెళ్లిపోతే అది విపత్తు అని హెచ్చరించారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదు నెలలుగా తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బెయిల్ పిటిషన్‌పై సోమవారం నాడు సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. జస్టిస్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కవిత బెయిల్ పిటిషన్‌ను విచారించనుంది. ఇదే ధ ర్మాసనం లిక్కర్ స్కాంలో నిందితుడుగా వుండి 17 నెలల పాటు జైల్లో వున్న ఆప్ నేత మనీష్ సిసోడియాకు మూడు రోజుల క్రితం బెయిల్ ఇవ్వడంతో కవిత పిటిషన్‌పై బిఆర్ఎస్ శ్రేణులు ఎంతో ఆశతో వున్నారు. బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ కూడా తన సోదరికి వారం రోజుల్లో బెయిల్ వస్తుందని చెప్పడం గమనార్హం. కాగా కవిత ఇంతకు ముందు సిబిఐ ప్రత్యేక కోర్టుతో పాటు ఢిల్లీ హైకోర్టులో కూడా బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినా అన్నిచోట్లా నిరాశ తప్పలేదు. దీంతో కవిత తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# కులాలకతీతంగా బలహీనవర్గాలను ఆదుకొంటాం

### రవాణాశాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని బలహీనవర్గాల ప్రజలను కులాలకు అతీతంగా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అన్ని కులవృత్తులను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ వారి పురోగతికి, సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మూడు శతాబ్దాల క్రితమే సర్దార్ సర్వాయ్ పాపన్న మహరాజ్ బల హీనపక్షాల నిలిచి పోరాడారని, ఆయన స్ఫూర్తిని అందుపుచ్చుకొని పాలన సాగిస్తున్నామని పొన్నం తెలిపారు.

సర్దార్ పాపన్న మహరాజ్ ధర్మపరి పాలన సంస్థ, జైగౌడ ఉద్యమం జాతీయ కమిటీ సంయుక్త నిర్వహణలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ 374వ జయంతి జాతీయ వారోత్సవాలు రవీంద్రభారతిలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలకు చెందిన గౌడ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవలే అన్ని కులవృత్తులకు సంబంధించిన కార్పొరేషన్లను ఏర్పాటుచేసి నిధులు కేటాయించామన్నారు.




సభలో అభివాదం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీనివాస్‌గౌడ్ వి.రామారావుగౌడ్, జోగి రమేష్, హరిప్రసాద్, విక్రమ్‌గౌడ్ తదితరులు

రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత మొక్కలు నాటిస్తున్నామని, గ్రామాల్లోని ఖాళీస్థలాల్లో ఈ వృత్తివారికి జీఓ ప్రకారం స్థలాలను ఇప్పించే ప్రయత్నం చేస్తామని భరోసానిచ్చారు.

ఎల్లవేళలా సమాజ హితాన్ని కాపాడుతూ అన్నికులాలు ఐక్యత బాటలో నడవాలని సూచించారు. గౌడకులస్తులు, ఇతర కులవృత్తుల వారు సమస్యలు ఎదుర్కొం టుంటే తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కార దిశగా తనవంతు బాధ్యతగా చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు. త్వరలో ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం తప్పక కృషిచేస్తానని తెలిపారు. వట్టికూటి రామారావు అధ్యక్షోపన్యాసంలో పాపన్న విగ్రహం నగరం ప్రధాన కూడలిలో ప్రతిష్ఠించాలని, పాఠ్యపుసకతనఖల్లో ఆయన జీవితచరిత్ర నేటితరాలకు తెలిసేవిధంగా పొందు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీమంత్రి వి.శ్రీని వాస్‌గౌడ్, మాజీమంత్రి జోగిరమేష్, హరిప్రసాద్, గుత్తేదార్, వీరేందర్‌గౌడ్, బాలరాజ్, విక్రమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల నుంచి తెలంగాణకు గంజాయి అక్రమ రవాణా

### 155 కేజీలు స్వాధీనం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** గంజాయి రవాణాకు అక్రమార్కులు కొత్తకొత్త దారులను వెతుకుతున్నారు. కార్లు, బైకులు, లారీలు ఇలా వీలైన వాహనంలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ రూ.కోట్లు గడిస్తున్నారు. తాజాగా ఆదివారం ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి భద్రాచలం వచ్చిన ఒక ట్రాక్టర్ ఎలాంటి సామాగ్రి లేకుండా వెళుతుండగా ఎక్సైజ్ పోలీసులకు అనుమానం వచ్చి నిలిపి వేశారు. ఆ ట్రాక్టర్‌ను తనిఖీ చేసి హైడ్రాలిక్ జాక్ లేపడంతో అందులోని బాక్స్‌లో 155 కేజీల గంజాయిని గుర్తించారు. అయితే ట్రాక్టర్‌ను నిలిపివేసిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. పట్టుబడ్డ మొత్తం గంజాయి విలువ రూ.38 లక్షల మేర ఉంటుందని ఎక్సైజ్ అధికారులు అంచనా వేశారు. తొలిసారిగా గంజాయిని ఈ విధంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య వెల్లడించారు. గంజాయిని పట్టుకున్న భద్రాచలం ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# వయనాడ్ ప్రళయాన్ని జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించాలి

### ముంపు ప్రాంతాలను సందర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రళయాన్ని జాతీయ విపత్తుగా కేంద్రం గుర్తించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. వయనాడ్ బాధతులను కేంద్రం ఆదుకోవాలన్నారు. ఆదివారం సీపీఐ వయనాడ్ జిల్లా సమితి అధ్వర్యంలో ముంపు ప్రాంతాలను నారాయణ సందర్శించారు. ముంపు ప్రాంతాల్లో సుమారు 416 మంది ప్రాణనష్టం జరిగిందని అందులో 47 మంది సీపీఐ నాయకులను కోల్పోవడం చాలా బాదాకరమన్నారు. వారికి తన ప్రగాఢసానుభూతి తెలిపారు. ముంపు ప్రాంతాలను ప్రధాని సందర్శించడాన్ని అభినందిస్తున్నామని.. ఎల్3 నిబంధనలను అమలు చేసి దాంతోపాటు వయనాడ్ ప్రళయాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రం నుంచి నిత్యవసర సరుకులు, బట్టలు వయనాడ్‌కి చేరుకున్నాయని నారాయణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వయనాడ్ బాధితులను ఇతోధికంగా ఆదుకోవాలని.. మరణించి వారి కుటుంబాలను పూర్తిగా ఆదుకోవల్సి న అవసరం ఉందన్నారు.

# మహారాష్ట్రలో ప్రజాభద్రతా చట్టాన్ని వ్యతిరేకించండి

### ప్రజలు, మేధావులకు మావోయిస్టు పార్టీ పిలుపు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మహారాష్ట్రలో కొత్తగా అమల్లోకి తేవాల నుకుంటున్న ప్రజాభద్రతా చట్టం (మాకోకా) అమలును ప్రజలతో పాటు మేధావులు వ్య తిరేకించాలని మావోయిస్టు పార్టీ పశ్చిమ సబ్ జోనల్ బ్యూరో దండకారణ్య కమిటీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం నాడు ఆయన ఒక ప్ర కటన విడుదల చేశారు. మహారాష్ట్రతో పాటు దేశ వ్యాప్తంగా ఇప్పటికే అమల్లో వున్న ఉపా చట్టం వల్ల ఆదివాసీలుండే ప్రాంతాలలో పోలీసులు, భద్రతా బలగాల అరా చకాలు పెట్రేగి పోతున్నాయని, కొత్తగా మాకోకా చట్టం కూడా అమల్లోకి వస్తే ఎలాంటి విచారణ లేకుండా అమాయక ప్రజలను రోజుల తరబడి నిర్బంధించే వీలుంటు ందని ఆయన తెలిపారు. ఈ చట్టం మైనారిటీలు, ఆదివా సీలుండే గ్రామీణ ప్రాంతాలలో ముప్పుగా మారే వీలుందని ఆయన వెల్లడించారు. మహారాష్ట్రలోని అనేక ఆది వాసీ గ్రామాలలో అపారమైన సహజ సంపద వుందని, వీటిని కొల్లగొట్టేందుకు కేంద్రంలోని బిజెపి స ర్కారు కుట్రలు పన్నుతుందని, ఇందులో భాగంగానే మాకోకా చట్టాన్ని అమల్లోకి తెస్తు న్నారని ఆయన ఆరోపించారు. దేశంలో కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టాల గురించి పార్లమెంట్‌లో పూర్తిగా చర్చించి సభ్యుల ఆమోదం లేకుండానే కేంద్రం వీటిని అమలు చేసిందని, ఇప్పుడు మాకోకా అమలుకు రెడీ అవు తుందని ఆయన తెలిపారు. ఈ చట్టాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రజలు, మేధావులు కూడా తమకు బాసటగా నిలవాలని ఆయన కోరారు.

# గంజాయి కారిడార్‌గా మారుతున్న తెలంగాణ రహదారులు

### ఒడిశా, వైజాగ్ ఏజెన్సీ నుంచి తెలంగాణ మీదుగా

### ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలకు గంజాయి స్మగ్లింగ్

### స్మగ్లింగ్ కొండంత.. పట్టుబడుతోంది గోరంతే!

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రహదారులు గంజాయి స్మగ్లర్లకు కారిడార్‌గా మారు తోంది. ఒడిశాతోపాటు ఎపిలోని వైజాగ్ ఏజెన్సీ ప్రాంతం నుంచి తెలంగాణ ప్రధాన రహదారుల మీదుగా కర్నాటక నుంచి ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలకు వేలాది కిలోల గంజాయి స్మగ్లింగ్ అవుతున్న విషయాన్ని కేంద్ర నార్కోటిక్ బ్యూరో విభాగం అధికారులు సైతం అంగీకరి స్తుండడం గమనార్హం. గంజాయి పంటను అనేక పద్దతుల్లో స్మగ్లింగ్ చేస్తున్న నేరగాళ్ల భరతం పట్టేందుకు ఓవైపు తెలుగు రాష్ట్రాల పోలీసులతో పాటు తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేకంగా ఏర్పాటైన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్), కేంద్ర పరిధిలోని నార్కోటిక్ బ్యూరో, డిఆర్ఐ అధికారులు వరుసగా దాడులు చేస్తున్నా పట్టుబడుతున్న సరుకు కొద్ది మొత్తంలోనే వుంటుండడం ఒక ఎత్తయితే తరలి పోతున్న సరుకు భారీ గా వుండడం మరో ఎత్తు. గడచిన కొన్ని నెలలుగా తెలంగాణలోని పలు ప్రాంతాలలో రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర విభాగాలు పదుల సంఖ్యలో నేరగాళ్లను పట్టుకు ని వేలాది కిలోల గంజాయిని పట్టుకున్నా స్మగ్లింగ్ మాత్రం ఆగడం లేదంటే నేరగాళ్ల నేరకలాపాలు ఎంత పటిష్టంగా సాగుతున్నాయో...? ఊహించుకోవచ్చు. తాజాగా శివార్లలోని శంషాబాద్ వద్ద ఒడిషా నుంచి ఎపి మీదుగా తెలంగాణలోకి డిసిఎం కంటైనర్‌లో 803 కిలోల గంజాయి తరలిస్తుండగా ఐదుగురు స్మగ్లర్లను సైబరాబాద్ పోలీలీసులు పట్టుకున్నారు. పట్టుబడ్డ గంజాయి వంట నూనెల డ్రమ్ముల్లో దాచి వుంచి మరీ ఎవరికి అనుమానం రాకుండా స్మగ్లింగ్ చేస్తుండడం విశేషం.

మత్తు పదార్థాలలో చవకగా లభించేది గంజాయి అనేది అందరికి తెలిసిందే. ఇతర మత్తు పదార్థాలతో పోలిస్తే చాలా తక్కువ ధరకు అంటే 50 రూపాయల నుంచి వంద రూపాయలలోపే ఎంతో కొంత గంజాయి లభిస్తుండడంతో దీనికి డిమాండ్ బాగా పెరిగింది. ఇదే సమయంలో గంజాయి కొన్ని చోట్ల విరివిగా ల భిస్తుండడంతో స్మగ్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించ సాగారు. ఎపిలోని వైజాగ్ ఏజెన్సీతో పాటు దీనికి సరిహద్దుల్లో గల ఒడిషా ఏజెన్సీలో గంజాయి సాగు వేల ఎకరాల్లో కొనసాగుతు ఒడడం స్మగర్లకు వరంగా మారింది. ఈ క్రమంలోనే తెలంగాణతో పాటు ఉత్తరాది, పశ్చిమాది రాష్ట్రాల స్మగ్లర్లు ఎపిలోని వైజాగ్ ఏజెన్సీ నుంచి వేలాది కిలోల గంజా యిని తమ తమ రాష్ట్రాలకు ఏకంగా రోడ్డు మార్గాల ద్వారా అనేక పద్దతుల్లో తరలించుకు పోతున్నారు. ఇదే సమయంలో తెలంగా ణ రాష్ట్ర స్మగ్లర్లు కూడా అక్కడి ను ంచి అనేక రకాలుగా గంజాయిని స్మగ్లింగ్ చేయసాగారు. ఇదివరకటితో పోలిస్తే కొకైన్, నల్లమందు, ఎల్ఎల్‌సి, ఎండిఎంఎ వ ంటి మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌పై నిఘా ఎ క్కువ కావడంతో మాదకద్రవ్యాలకు బానిసైన వారు కొంత కాలంగా గంజాయికి అలవాటు పడ్డారు. ఇతర డ్రగ్స్‌తో పో లిస్తే గంజాయి ఎంత కావాలంటే అంత...ఎక్క డ కావాలంటే అక్కడ...అతి సులభంగా లభిస్తుండడం వ్యసనపరులకు వరంగా మారింది.

హైదరాబాద్ సహా ఉత్తర, పశ్చిమ రాష్ట్రాల లోని అనేక పట్టణాలలో ఇప్పుడు గంజాయి సేవనం విపరీతంగా పెరిగాయని ఆయా ప్రాంతాల పోలీసుల పరిశీలనలో తేలింది. సరిగ్గా ఈ క్రమంలోనే స్మగ్లర్లు గంజాయి కింగ్‌లుగా మారి రెండు చేతు లా సంపాదిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇక గంజాయి స్మగ్లింగ్ రకరకాలుగా అవుతున్నట్లు పోలీసుల వద్ద సమాచారం వుంది. ఇదివరకు లారీలలో కూరగాయలతో పాటు అల్లం, వెల్లుల్లి, బెల్లం, ఘాటైన ఎండు మిర్చి ఇతర సరుకులతో పాటు చాటు మాటున వీటిని స్మగ్లింగ్ చేసే వారు. అయితే పోలీసుల వరుస దాడులతో అనేక మంది స్మగ్లర్లు దొరికి పోవడంతో పాటు పెద్ద సంఖ్యలో ఖరీదైన లారీలు పట్టు బడడంతో స్మగ్లర్లంగా ట్రెండ్ మార్చారు. గంజాయి స్మగ్లర్ల తాజా ట్రెండ్ ప్రకారం సరుకు రవాణాకు వాడుతున్న చిన్నపాటి ట్రక్కులు, ఆటోలతో పాటు కార్లు, ద్విచక్ర వాహనాలలో స్మగ్లింగ్ అవుతోంది. ఇందులో సరుకు రవాణా ట్రక్కులు, ఆటోలు గంజాయి స్మగ్లింగ్‌లో కీలక భూమిక వహిస్తుండడం గమనార్హం. వైజాగ్ ఏజెన్సీలో కిలో గంజాయి 1500 రూపాయల నుంచి రెండు వేల రూపాయలకు కొంటూ దీనిని హైదరా బాద్ సహా ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలలోని పట్టణాలలో పది వేల రూపాయలకు అ మ్ముతున్న స్మగ్లర్లు రెండు చేతులా ఆర్జిస్తున్నారు. ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలతో పాటు హైదరాబాద్ నుంచి సరుకు రవాణా ఆటోలు జొన్నలు, పప్పు ధాన్యాలతో ఏజెన్సీ ప్రాంతానికి వెళుతుంటాయి. నిత్యావసర సరుకులు కావడంతో చెక్‌పోస్టులతో పాటు అంతరాష్ట్ర చెక్ పోస్టుల్లోనూ వీటిని ఎవరూ ఆపక పోవడంతో పా టు పెద్దగా తనిఖీ చేయరు. సరిగ్గా దీనిని తమకు అనుకూలంగా మలచుకుంటున్న స్మగ్లర్లు గంజాయిని యధేచ్ఛగా స్మగ్లింగ్ చేస్తున్నారు. వైజాగ్ ఏజెన్సీతో పాటు ఒడిషాలోని అటవీ ప్రాంతాలకు వెళ్లిన తరువాత అక్కడ తమ ట్రక్కులు, ఆటోలను స్మగ్లర్లు అక్కడి స్మగ్లర్ల కు ఇచ్చేస్తారు.

అనం తరం అక్కడి స్మగ్లర్లు ఇక్కడి స్మగ్లర్లను తీసుకువెళ్లకుండా ఈ వాహనాలను చిట్టడవిలోకి తీసుకు పోయి, ఆటోలలో వెయ్యి కిలోల నుంచి 1500 కిలోలు, ట్రక్కుల్లో అయితే మూడు వేల కిలోల వరకు గంజాయిని అనేక పద్దత్తుల్లో నింపుతారు. దీని తరువాత గంజాయి నింపిన వాహనాలు అడవీ ప్రాంతం నుంచి బయ టకు వచ్చి స్మగర్ల చేతికి వస్తాయి. దీ ని తరువాత గంజాయి లోడ్‌తో వున్న వాహనాలు ఎపిలోని వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, తెలంగాణలోని సూర్యాపే ట్, నల్లగొండ, హైదరాబాద్, సంగా రెడ్డి, కర్నాటకలోని హుమ్నాబాద్ మీదుగా మహారాష్ట్రతో పాటు ఇతర పశ్చిమ, ఉత ్తరాది రాష్ట్రాలకు వెళుతున్నాయి. గంజాయితో వచ్చే వాహనాలలో అనేకసా ర్లు జొన్నలు, పప్పు ధాన్యాలను వుంచుతున్నారు. ఇలా ఒక్కో స్మగ్లర్ నెలలో ఒకటి నుంచి రెండుసార్లు ఒడిషా, వైజాగ్ అటవీ ప్రాంతాల నుంచి గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నారు. కాగా ఇదే గంజాయిని స్మగ్లర్లు తమ తమ ప్రాంతాలలో పది వేల రూపాయల వరకు అమ్ముతున్నారు. ఇక దీని తరువాత ఈ స్మగ్లర్లు అమ్మే గంజాయిని ద్వితీయ శ్రేణి స్మగ్లర్లు కిలోల రూపంలో కొని చిన్న పాటి ప్యాకెట్లలో ఐదు గ్రాములు, పది గ్రాముల రూపం లో మార్చి వంద రూపాయల నుంచి 500 రూపాయల వరకు అమ్ముతున్నారు. ఇలా తెలంగాణలోని పలు పట్టణాలతో పాటు ఉత్తర, పశ్చిమ రాష్ట్రాలలోని అనేక నగరాలలో గంజాయి అనేక మా ర్గాల్లో అనేక రూపాల్లో స్మగ్లింగ్ అవుతూ మాదకద్రవ్యాల వ్యసనపరుల చేతుల్లోకి చేరుతోంది.

पावरग्रिड POWERGRID

ప్రకటన

1. పిటిషన్-1: కొరకు 2024-29 టారిఫ్ బ్లాక్‌కు టారిఫ్ ప్రసారం నిర్ణయం, మరియు 2019-24కు టారిఫ్ ప్రసారం ట్రూయింగ్ అప్‌కు పిటిషన్: సదరన్ ప్రాంతంలో పద్ధతి పటిష్టపరచుట-VI. పిటిషన్-2: సదరన్ ప్రాంతంలో NCC విద్యుత్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు కనెక్టివిటీ కొరకు ప్రసార పద్ధతి మరియు పిటిషన్-3: సదరన్ ప్రాంతంలో థర్మల్ పవర్ టెక్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ యొక్క కనెక్టివిటీ కొరకు ప్రసార పద్ధతి.
2. పైన పేర్కొనబడిన ప్రసార పద్ధతి వలన లబ్దిదారులు వీరు : (a) TANGEDCO (b) TSNPDCL (c) KSEB (d) TSSPDCL (e) గోవా యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (f) పుదుచ్చేరి యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (g) APEDCL (h) APSPDCL (i) CESC (j) MESCOM (k) BESCOM (l) GESCOM (m) HESCOM మరియు (n) APCPDCL (o) SGPL (పూర్వపు NCC పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్) (పిటిషన్-2 కొరకు మాత్రమే) & (p) SEPL (పూర్వపు TPCIL) (పిటిషన్-3 కొరకు మాత్రమే)
3. టారిఫ్ వివరాలు :

(ఎ) 2019-24 బ్లాక్ — రూ. లక్షల్లో

| పిటిషన్ నెం. | ఆస్తి వివరం | DOCO/ ECOD | 31.03.2024 నాటికి పూర్తి అవడానికి ధర | | 2019 -20 | 2020 -21 | 2021 -22 | 2022 -23 | 2023 -24 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పిటిషన్-1 | సంయుక్త ఆస్తి | 01.04.2008 | 9743.46 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 1426.97 | 1,009.73 | 1,004.51 | 1,000.78 | 996.16 |
| పిటిషన్-2 | సంయుక్త ఆస్తి | 22.03.2016 | 13382.49 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 2175.72 | 2,102.43 | 2,044.42 | 2,000.09 | 1,958.79 |
| పిటిషన్-3 | సంయుక్త ఆస్తి | 01.09.2013 | 8728.09 | ట్రూయింగ్ అప్ పై ఆధారపడిన సవరించబడిన AFC | 1,380.17 | 1,331.33 | 1,293.27 | 1,262.39 | 1,231.83 |

b) 2024-29 బ్లాక్ — రూ. లక్షల్లో

| పిటిషన్ నెం. | ఆస్తి వివరం | 31.03.2029 నాటికి పూర్తి అవడానికి ధర | | 2024 -25 | 2025 -26 | 2026 -27 | 2027 -28 | 2028 -29 |
|---|---|---|---|---|---|---|---|---|
| పిటిషన్-1 | సంయుక్త ఆస్తి | 9743.46 | AFC | 912.00 | 910.50 | 909.28 | 910.25 | 917.96 |
| పిటిషన్-2 | సంయుక్త ఆస్తి | 13382.49 | AFC | 1,893.11 | 1,832.34 | 1,767.76 | 1,689.96 | 1,131.91 |
| పిటిషన్-3 | సంయుక్త ఆస్తి | 8728.09 | AFC | 1,172.70 | 1,128.84 | 735.81 | 732.68 | 730.60 |

4. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ కొరకు తయారు చేయబడిన దరఖాస్తు యొక్క ఒక కాపీ, దరఖాస్తుదారుని వెబ్‌సైట్ పై www.powergrid.in వద్ద ఉంచబడినది.
5. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ ప్రతిపాదనలపై దరఖాస్తులోని ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు వుంటే ఏ వ్యక్తి అయినా లబ్దిదారుడు అయినా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 6వ, 7వ మరియు 8వ అంతస్తు, టవర్ బి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ-110029 (లేదా కమిషన్ యొక్క కార్యాలయము వున్న ఇతర చిరునామాకు) దరఖాస్తుదారునికి ఒక కాపీతో దాని కార్పొరేట్ కార్యాలయం చిరునామా వద్దకు ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపుగా పంపవలెను.

ప్రదేశం : గురుగ్రాం
తేది: 06.08.2024

సం/-
చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్/RC)

PG/CC/Notice-47/Advt-64/2024-25/LALIT

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
రిజిస్టర్డ్ కార్యాలయం : బి-9, కుతబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సరాయ్, న్యూఢిల్లీ 110 016
కార్పొరేట్ కార్యాలయం : "సౌదామిని", ప్లాట్ నం.2, సెక్టార్-29, గురుగ్రాం, హర్యానా-122 001
మహారత్న PSU

వార్త

అతి సామాన్యమైన జీవితం
గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి
గొప్పవారి జీవిత సూత్రాలు.

-వి.జాన్సన్

# ముదురుతున్న మతమౌఢ్యం!


లైంగిక హింసపెరిగిపోతుండటం,సామాజిక అసమానతలు, మహిళలపై ఇప్పటికీ మూఢాచారాలను అమలు చేయడం వంటి నేరాల్లో ఇస్లామిక్ దేశాలు ముందుంటున్నాయి. అలాగే అఫ్ఘానిస్థాన్ వంటి దేశాలైతే మహిళలను మరింతగా కఠిన నిబంధనలకు గురిచేసి ఇళ్లకే పరిమితం చేస్తుండటం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఈ దురాచార వ్యవస్థను పారద్రోలేందుకు ఓ పక్క మహిళాహక్కుల సంఘాలు, ఐక్యరాజ్య సమితి మానవహక్కుల విభాగం వంటివి ప్రయత్నాలు చేస్తున్నా ఇప్పటికీ కొన్ని దేశాల్లో అమలవుతూనే ఉంది. ఇప్పుడు కొత్తగా వివాహ చట్టబద్ధమైన వయసును ఏకంగా ఇరాక్ ప్రభుత్వం అయితే తొమ్మిదేళ్లుగా నిర్ణయించింది. బాలురు అయితే 15గా పరిమితం చేస్తున్నట్లు ప్రకటించింది. బిల్లు ముసాయిదాను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును చదివి వినిపించారు. కుటుంబ వ్యవహారాలపై నిర్ణయం తీసుకునేందుకు మతపరమైన అధికారులు లేదా సివిల్ న్యాయవ్యవస్థల్లో దేనినైనా ఎంచుకోడానికి పౌరులకు ఈ బిల్లు అనుమతిస్తున్నది. వారసత్వం, విడాకులు పిల్లల సంరక్షణ విషయాల్లో హక్కులు తగ్గించేందుకు సైతం ఈ బిల్లు దారితీస్తోందని విమర్శలు వెల్లువెత్తినా ఇరాక్‌ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. కొత్త బిల్లు ఆమోదం పొందితే తొమ్మిదేళ్ల బాలికలను 15ఏళ్ల వయసున్న బాలురు వివాహాలుచేసుకోవచ్చు. అనైతిక సంబంధాల నుంచి యువతులను రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తెచ్చినట్లు ప్రభుత్వం చెపుతున్నా ఈ కొత్తబిల్లు దేశంలోని షియా, సున్నీ ముస్లింలను సంతృప్తిపరిచేందుకేనని స్పష్టంచేస్తోంది. రానున్న కాలంలో మరింతగా లైంగిక స్వేచ్ఛ పెరిగిపోయిదాడులు, అకృత్యాలకు దారితీస్తుందని మహిళా హక్కుల నేతలు విమర్శిస్తున్నారు. ఇరాకీ చట్టాలప్రకారం సమానత్వ సూత్రాన్ని మరింత బలహీనపరుస్తుందని కూడా చెపుతున్నారు. తొమ్మిదేళ్ల బాలికలకు వివాహాలు చేయడం అంటే ఆడపిల్లల భవిష్యత్తు శ్రేయస్సును మంటగలిపివేయడమేనని, వివాహం అంటే ఏమిటో కూడా తెలియని వయసులోనే పెళ్లికి అనుమతించడం అంటే పాఠశాలలో ఆటలు ఆడుకునే వయసును బలవంతంగా లైంగిక తృప్తికోసం అనుమతించడమేనన్న విమర్శలు కూడా వస్తున్నాయి. వాస్తవానికి ప్రపంచంలో మెజార్టీ దేశాలు బాల్యవివాహ వ్యవస్థను అనుమతిస్తున్నాయి. ప్రపంచంలో 198 దేశాల్లో 192 దేశాల్లో కనిష్టవయసు కొన్ని దేశాల్లో 18గాను, మరికొన్ని దేశాల్లో 15గాఉన్నాయి. కొన్ని దేశాల్లో అయితే 12 ఏళ్లుకూడా ఉన్నాయి. కేవలం ఆరుదేశాలు మాత్రమే అవికూడా ఈక్వెటోరియల్ గుయినా, గాంబియా, సౌదీ అరేబియా, సోమాలియా, దక్షిణసూడాన్, యెమెన్ దేశాలు మాత్రమే వివాహాలకు కనిష్ట వయసును చట్టబద్ధం చేయలేదు సరికదా నిర్ధారణ కూడా చేయలేదు. మెజార్టీదేశాల్లో కనిష్ట వయసు 18 ఉన్నా అవి ఎక్కడా కచ్చితంగా అమలు కావడంలేదనే చెప్పాలి. 117 దేశాల్లో కనిష్టవయసులోపే వివాహాలు చేసుకనే వెసులుబాటును కూడా కల్పిస్తున్నాయి. ఇరాక్, జమైకా, ఉరుగ్వే దేశాలలో చిన్నపిల్లలు తల్లితండ్రుల అనుమతితో పెళ్ళిళ్లు చేసుకోవచ్చు. మొత్తం 38 దేశాల్లో వివాహ వయసు వేర్వేరుగా ఉన్నాయి. అవికూడా 15 ఏళ్లలోపే. సూడాన్‌లో అయితే బాలికలకు పది, యువకులు 15 ఏళ్లకు మించకపోయినా పెళ్లిళ్లు చేసుకునేందుకు ఆదేశం అనుమతిస్తోంది. కొన్ని దేశాల్లో అయితే మతపెద్దల శాసనాలను అనుసరించే కనీస వయసును నిర్ధారిస్తున్నారు. టాంజానియా అయితే ముస్లిం, హిందూ బాలికలు 12 ఏళ్లకే పెళ్లిచేసుకోవచ్చు. అయితే బాలిక 15ఏళ్లవయసు వచ్చేవరకూ వారికి దాంపత్యంలోకి ప్రవేశించే వీలులేదు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అయితే కనిష్టయవసుకులోపే అనేక వివాహాలు జరుగుతున్నాయి. ఈబిల్లు ప్రత్యేకించి మతఛాందసవాదం మరింత పెంచుతుందని హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. మహిళా ఎంపిలు సైతం ఈబిల్లును వ్యతిరేకించారు. వైద్యపరీక్షలు లేకుండా నిర్వహించే ఈ వివాహాల వల్ల పుట్టిన పిల్లల్లో జబ్బులు, వైకల్యాలు పెరుగుతాయని వారు వాదిస్తున్నారు. ప్రస్తుతం ఇరాక్‌లో ప్రతిపాదించిన ఈబిల్లు వల్ల మతగురువులకు అధికారం మరింతగా పెంచుతుందని, మతవాదాన్ని పెంచిపోషిస్తుందని, ఇరాక్‌ను తిరోగమన మత పితృస్వామ్యంవైపు నడిపిస్తుందన్న విమర్శలు వెల్లువెత్తినా కూడా ఇరాక్ పాలకులు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ప్రధాని మహ్మద్ షియాల్ సుడాని ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈబిల్లు చట్టసభలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనా బిల్లును మాత్రం ఆపే ప్రసక్తేలేదని ప్రభుత్వం తెగేసి చెపుతోంది. ఈబిల్లు ద్వారా అనైతిక సంబంధాలు, అకృత్యాలు,మహిళలపై దాడులు నియంత్రించగలమని భావిస్తున్నా పదేళ్లకుపైబడిన బాలికలపై లైంగిక హింస మరింతగా పెరిగిపోతుందని అంతర్జాతీయ సంస్థలనుంచి ఇతర ప్రపంచదేశాలు వాదిస్తున్నాయి. ఈ బిల్లును ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించకూడదనే భావనతో ఉన్నప్పటికీ షియా, సున్నీల భాగస్వామ్యంతో ఏర్పడిన ఇరాక్‌ప్రభుత్వం ఈ బిల్లును చట్టరూపంలోకి తెచ్చేందుకు మరింతగా ధృఢసంకల్పంతో ఉంది.వాస్తవానికి ఈబిల్లును గతనెలలోపార్లమెంటులోప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు జరిగాయి. అయితే సభలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రభుత్వంలోనూ, బయట కూడా నిరసనలు భారీ స్థాయిలో రావడంతో అప్పట్లో నిలిపివేసిన సూడాని ప్రభుత్వం మళ్లీ ఈబిల్లును చట్టసభల్లోకి తెచ్చింది. అమెరికా నేతృత్వంలో ఇరాక్ నియంత సద్దాం హుస్సేన్‌ను పడగొట్టేందుకు జరిగిన దండయాత్ర తర్వాత నుంచి సాంప్రదాయ ఇస్లామిక్ విలువలను తిరిగి పునరుద్ధరించేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిలో భాగంగానే ఇప్పుడు బాలికల వివాహ వయసును 9 ఏళ్లకు కుదించే ప్రయత్నం ఒకటి అని కూడా చెప్పుకోవచ్చు.

తమలో తమకు అభిప్రాయ
బేధాలున్నాయనుకోండి, ఆ ఇంట్లో
వాళ్లు ఒకటిగా ఉండలేరు.



అబ్రహం లింకన్

మంచి కార్యం తలపెట్టిన వాడికి
దృఢచిత్తము, సింహ బలము
వాటంతట అవే
సమకూరుతాయి.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### క్రీడా మైదానాల ఏర్పాటు

విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో ఏకాగ్రత, చొరవ,ఆత్మవిశ్వాసం,పోటీతత్వం,కుశాగ్రబుద్ధిని పెంపొందించడానికి పాఠశాలల్లో ఆటవిడుపు దోహదపడాలి. కానీ మనదేశంలో ప్రస్తుతమున్న విద్యావ్యవస్థలో ఇటువంటి సదుపాయాలు క్రమంగా కనుమరుగవుతూ వస్తున్నాయి. పాఠ్యప్రణాళికల్లో క్రీడలుఅంతర్భాగమని మనదేశ ప్రధాని నరేంద్రమోడీ చెబుతోన్నమాట.కానీదేశవ్యాప్తంగా ఇందుకు సంబంధించి తగిన వసతుల కల్పనే ప్రధాన సమస్యగా మారింది. ఇటీవలే నిర్వహించిన అఖిల భారత పాఠశాల విద్యాసర్వేప్రకారం మనదేశంలో 62శాతం ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడామైదానాలు లేవు. అలాగే 52శాతానికి పైగా ప్రైవేట్‌స్కూళ్లలోను ఇదేదుస్థితి నెలకొంది. ఆటపాటలతో కూడిన చదువులు ప్రగతికి మెట్లుగా బాసిస్తాయి. 2009నాటి విద్యాహక్కు చట్టంప్రకారంప్రతి పాఠశాలల్లో విద్యార్థులందరూ ఆడుకోవడానికి ఆటస్థలాలు, అందుకు అవసరమైన క్రీడాపరికరాలు ఉండి తీరాలి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామ జిల్లా

### పేదల బడ్జెట్ కాదు

కూరగాయల ధరలు మండిపోతున్నాయి. పప్పు, ఉప్పు, నూనె మరేదైనా వస్తువు కొందామని అంగడికి వెళితే వాటి ధరలు కళ్లబైర్లు కమ్మిపడిపోయేలా ఉంటున్నాయి. ఇలాగైతే పేదలు, మధ్యతరగతి ప్రజలు ఏం తిని బతకాలి. కేంద్ర ప్రభు త్వమేమో ఏవో కొన్నివస్తువుల ధరలను నామ మాత్రంగా తగ్గించితమ బడ్జెట్ మహా గొప్పగా ఉందని ప్రచారం చేసుకుంటోంది. ఏంగొప్పగా ఉంది. మధ్యతరగతి వారికి, అల్పాదాయ వర్గాల వారికి నిరుపేదలకి ఏమాత్రం ఉపయోగపడని బడ్జెట్ ఇది.

-మిథునం, హైదరాబాద్

### మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

సాంఘిక సంక్షేమ గురుకుల వసతి గృహాలలో పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఫుడ్‌పాయిజన్ వల్ల అనేక మంది విద్యార్థులు హాస్పిటల్ పాలయ్యారు. మరికొంత మంది విద్యార్థులు పురుగుల అన్నం పెడుతున్నారని నిరసన తెలుపుతున్నారు. అదే విధంగా గురుకుల పాఠశాలలో రక్షణ కరవైందని తల్లిదండ్రులు వాపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు తగు సౌకర్యాలు కల్పించాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్‌జిల్లా

### బంగ్లాలో మిలట్రీ వైఫల్యం

బంగ్లాదేశ్‌లో జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర. ప్రధాని షేక్‌హసీనా మొండి వైఖరివల్ల దేశంఅట్టుడికింది. ఆమె నియంత పోకడలవల్ల ఆమె పతనమైంది. రిజర్వేషన్ల కోటా తగ్గించడమో లేదా పూర్తిగా తొలగించడమో చేస్తుంటే పరిస్థితి దిగజారేది కాదు. కనీసం విద్యార్థి నేతలతో చర్చలు అయినా జరిపి ఉండవచ్చు. ఇక ఆ దేశ మిలట్రీ కూడా ఇందులో కుట్ర చేసిన అనుమానం కలుగుతుంది. ఒక దేశ ప్రధాన మంత్రిని కాపాడలేని ఆర్మీ ప్రపంచంలో మరెక్కడా ఉండదు. ఇందులో విదేశీ హస్తం ఉండే అవకాశం కూడా లేకపోలేదు. ఏదిఏమైనా ఒక మహిళకు ఇంతటి అవమానం జరగడం ఆమెపై ఇంతటి ఘోరాన్ని తలపెట్టడం ఎన్నటికీ క్షమించదగింది కాదు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ పునరుద్ధరించాలి

వ్యాపార, వ్యవసాయ విద్యారంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిన నియోజకవర్గ కేంద్రం అత్తిలిలో టికెట్ల విక్రయాలు తక్కువగా ఉన్నాయన్న సాకుతో కరోనా సమయంలో అత్తిలి రైల్వేస్టేషన్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ రద్దు చేశారు. మహమ్మారి భయం తొలగి ప్రయాణికుల సంఖ్య పెరిగినా, పునరుద్ధరణ విషయం విస్మరించారు. అత్తిలి చుట్టుపక్కల 45 గ్రామాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ రైల్వేస్టేషన్ ఎంతో అనుకూలంగా ఉంటుంది. రోజూసుమారు 300మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేవారు. అత్తిలిలో ఉన్న ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ పునరుద్ధరణ చేసేలా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, అత్తిలి, ప.గోజిల్లా

### పెరుగుతున్న అవయవాల మార్పిడి

కొవిడ్ తర్వాత చిన్న వయసువారు సైతం గుండెపోటుకు గురవడం, ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు వంటి ప్రధాన అవయవాలు దెబ్బతినడం,వైద్యశాస్త్రవర్గాలను సైతం కలవర పెడుతున్నాయి.అవయవాల మార్పిడి అవసరం రానురానూ పెరుగుతోంది. అవయవ మార్పిడి చేసే వైద్యనిపుణులు పెరిగారు. ఆస్పత్రులుపెరిగాయి.మార్పిడికి అవసరమైన అవయవాల లభ్యతమాత్రం పెరగలేదు. అవయవాల అమరికకై ఎదురుచూస్తున్న వారి సంఖ్యలక్షల్లో ఉండగా, దాతలు వేలల్లోనే ఉన్నారు. దానితో సింహభాగం రోగులు ఈ లోకం నుండి నిష్క్రమిస్తున్నారు. వివిధప్రమాదాల్లో చనిపోతున్నవారి నుంచి బ్రెయిన్‌డెడ్ అయినవారినుంచిసేకరించేఅవయవాలుఅనేకప్రాణాలు నిలుపగలవు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రాజెక్టులు ఇకనైనా పూర్తవుతాయా?

**కృష్ణానది పరివాహక ప్రాంతంలో 100శాతం ఉన్నా దక్షిణ తెలంగాణకు కృష్ణాజలాల పంపిణీలో తీవ్రంగా అన్యాయం జరుగుతుందని నీళ్లపైనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ కృష్ణాజలాలపై ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం విచారకరం. స్వరాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు నత్తనడకతో సాగుతూ వస్తున్నాయి. కృష్ణాబేసిన్‌లోని ఆరు ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంగా పూర్తికి రూ.4,366.72కోట్లు ఖర్చవుతాయని అంచనావేసి నిధులు కేటాయించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్ఎల్బిసి–రూ.1,679.66 కోట్లు, కల్వకుర్తి రూ.489.18కోట్లు, నెట్టంపాడు రూ.67.88కోట్లు, కోయిల్ సాగర్ రూ. 121.56 కోట్లు, డిండి లిఫ్ట్ రూ.1881 కోట్లు. ఆర్‌డిఎస్ రూ.127.34 కోట్లు కేటాయింపులు మాత్రమే చేశారు.**

ఉజ్జిని రత్నాకర్ రావు

నాలుగు దశాబ్దాలుగా కృష్ణా బేసిన్‌లో నత్తనడకలో సాగుతున్న ప్రాజెక్టులైన ఎస్ఎల్బిసి, భీమ, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, డిండి, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా పూర్తిస్థాయి నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదు. మూడు, నాలుగు దశాబ్దాల క్రితమే ప్రారంభమై నత్తనడకలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులకు నీళ్లు, నిధులు నియామకాలలో జరుగుతున్న అసమానతలపై ఉద్యమించి సాధించుకున్న తెలంగాణలో కొత్తగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న 10 సంవత్సరాలలో పూర్తి చేయకపోవడంతో నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు నిరాశే మిగిలింది. 2014-2018 మధ్యలో కనీసం రూ.10వేల కోట్లు కేటాయిస్తే ఈపాటికే పూర్తయి అదనంగా పది లక్షల ఎకరాలు సేద్యంలోనికి వచ్చేది. ఇప్పుడు ఈ ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం రెండింతలైంది. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లను ఖర్చు చేసి నిర్మించినప్పటికీ, నిర్మాణ, నాణ్యత లోపాలతో మేటిగడ్డ అన్నారం, సుందిల్లా బ్యారేజిలు దెబ్బతిని, నేడు అక్కరకు రాకుండాపోయాయి. రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల భారం పడింది. ఎస్ఎల్‌బిసి శ్రీశైలం ఎడమగట్టు స్వరంగ పథకం 1983లో రూ.480 కోట్ల అంచనాలతో రూపకల్పన చేసి ఎన్టీరామారావు శంకుస్థాపన చేసినారు. ఈ పథకం ద్వారా క్షమపీడిత కరవు ప్రాంతం, ఫ్లోరోసిస్ నివారణకుగాను నల్గొండ జిల్లాకు 30 టిఎంసిలు మూడు లక్షల ఎకరాలకు సాగుకు 560గ్రామాలకు తాగునీరు అందించేందుకు చేపట్టిన పథకం. భూములు సేకరణ, కేనాల్స్ పనులు చేపట్టినప్పటికి సొరంగ పథకం పూర్తికావడానికి ఏడు నుండి ఎనిమిది సంవత్సరాలు పనులు ఆలస్యం అవుతుందని జిల్లా ప్రజలు ఆందోళనకు తలవొగ్గి, నాగార్జున సాగర్ లోతట్టు నుంచి పుట్టంగండి లిఫ్ట్ ద్వారా తాగు, సాగుకు రెండుసంవత్సరాలలోనే అందిస్తామని 1995లో ఆనాటి ముఖ్యమంత్రి హామీ ఇచ్చి పనులు చేపట్టి 2001 వరకు 80శాతం పనులు పూర్తిచేసి ప్రస్తుతం లక్ష ఎకరాలకు, హైదరాబాద్‌కు తాగునీరు అందించడం జరుగుతుంది. 2015లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సొరంగ మార్గం పనులకు జి.వో నెం.147 ద్వారా రూ. 2,813 కోట్లు నిధులు కేటాయించి పనులు చేపట్టినారు. 2014 33 కిలోమీటర్లు పూర్తయినవి. ఇంకా పది కి.మీ చేయాల్సి ఉంది. దీనికి రూ. 2.5 వేల కోట్లు కేటాయిస్తే 2018లోనే పూర్తయ్యేది. దీనిలో భాగంగా ఉదయం సముద్రం రిజర్వాయర్ నుండి బి వెల్లెముల ఎత్తిపోతల ద్వారా ఒక లక్ష ఎకరాలకు అదనం ఆయకట్టుకు నీరిచ్చే పథకాన్ని 2007లో రూ.700 కోట్లకు శాంక్షన్ ఇచ్చి దీనిలో 80 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలలో ఎస్ఎల్బిసినీ పూర్తి చేస్తామని ఈ స్కీంకు రూ.




1679.66 కోట్లుకేటాయించింది. 1996లో జూరాల నుండి 20 టిఎంసిల నికర జలాలు లిఫ్ట్ చేసి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు అందించేటందుకు బీమా ఎత్తిపోతల పతకం రూపొందించబడింది. జలయజ్ఞంలోచేర్చి రూ.1560.09 కోట్లకు గాను 2014జూన్ 2వరకు రూ. 1350.48 కోట్లు ఖర్చుచేసి 87 శాతం పనులు పూర్తి చేయడం జరిగింది. దీనిపై రూ.209.61 కోట్లు ఖర్చు చేస్తే పూర్తయ్యేది. 1999లో శ్రీశైలం లోతట్టు నుండి 25 టిఎంసిలతో 2.5 లక్షలు ఎకరాలకు కొల్లాపూర్, నాగర కర్నూల్, కల్వకుర్తి తాలుకాలకు నిరంధించేటందుకు శాంక్షన్ చేసి 2004–05 జలయజ్ఞంలో చేర్చి రూ.2,787.44 కోట్లకు గానూ రూ. 2434.35 కోట్లు ఖర్చుచేసి 75శాతం పనులు 2014 వరకు జరిగినవి. మిగిలిన బ్యాలెన్స్ పనులకు రూ. 353.09 కోట్లు కేటాయిస్తే ఒక సంవత్సరంలో పూర్తయ్యి పూర్తి ఆయకట్టు సేద్యంలోకి వచ్చేది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద 12వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా పూర్తిస్థాయిలో నీరు సరఫరా లేనందున దీనికి అదనంగా 4.5 టిఎంసిల నీటిని 50వేలకు ఎకరాలకు అదనంగా నీరు అందించే విధంగా 2004–05జలయజ్ఞంలో చేర్చిరూ.360.18 కోట్లు శాంక్షన్ చేసి, 2014 జూన్ వరకు రూ. 336.29 కోట్లు ఖర్చు చేసి 93శాతం పనులు జరిగినవి.రూ.23.89 కోట్లు ఖర్చు చేస్తే పూర్తి అయ్యేది. 2013లో జూరాల నుంచి 60 టిఎంసిల నీరుఎత్తిపోతల ద్వారా చేపట్టాలని ఆనాటికాంగ్రెస్ ముఖ్యమంత్రి జి.వో నెం.72 ద్వారా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చి శంకుస్థాపన చేశారు.2014జూన్ 2న అధికారంలోకి వచ్చిన కెసిఆర్ రీడిజైన్ చేసి 2015లో శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి 90 టిఎంసిలను 45 రోజులలో రోజుకు రెండు టిఎంసిలు లిఫ్ట్‌చేసేవిధంగా ఐదు ఎత్తిపోతల ద్వారా 12.5లక్షల ఎకరాలకు సాగుకు, హైదరాబాద్ తాగునీరు అందించడానికి జీవోనెం.105, రూ.35,200 కోట్లకు అనుమతులు ఇస్తూ శంకుస్థాపన చేస్తూ మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ప్రకటించారు.2015నుండి 2023 సెప్టెంబర్ వరకు ఎనిమిది సంవత్సరాలలో కొంత మేరకు భూసేకరణ, రిజర్వాయర్లకు రూ.6వేలకోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. నేటికీ 80 శాతం పనులు పెండింగులో ఉన్నాయి. కృష్ణానది పరివాహక ప్రాంతంలో 100శాతం ఉన్నా దక్షిణ తెలంగాణకు కృష్ణాజలాల పంపిణీలో తీవ్రంగా అన్యాయం జరుగుతుందని నీళ్లపైనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ కృష్ణాజలాలపై ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం విచారకరం. స్వరాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు నత్తనడకతో సాగుతూ వస్తున్నాయి.కృష్ణాబేసిన్‌లోని ఆరు ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంగా పూర్తికి రూ.4,366.72కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేసి నిధులు కేటాయించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్ఎల్బిసి–రూ.1,679.66 కోట్లు, కల్వకుర్తి రూ.489.18కోట్లు, నెట్టంపాడు రూ.67.88కోట్లు, కోయిల్ సాగర్ రూ.121.56 కోట్లు, డిండి లిఫ్ట్ రూ.1881 కోట్లు. ఆర్‌డిఎస్ రూ.127.34 కోట్లు కేటాయింపులు మాత్రమే చేశారు. వీటి ద్వారా అదనంగా 2.5 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుందని తెలుపుతున్నారు. వీటికి కేటాయింపులు అరకొరగా ఉన్నాయని మూడు, నాలుగు దశాబ్దాలుగా నత్తనడకలో నడుస్తున్న ఈ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికగా పూర్తి చేయడానికి పూర్తిస్థాయి నిధులు కేటాయించి పూర్తి చేయాలి. •

# చర్చలతోనే సమస్యలకు పరిష్కారం

కనుమ ఎల్లారెడ్డి

విశ్వంలో శాంతి కుదరడం లేదు. దేశాల మధ్య అశాంతియే పుట్టుకొస్తోంది. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తలు మొదలైనాయి. ఇప్పుడు ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య ఘర్షణలు ప్రారంభమయ్యాయి. లెబనాన్ పశ్చిమ ఆసియాలో ఉంది.1941లో స్వాతంత్ర్యం పొందింది. రాజధాని బీరుట్. భాష అరబిక్. మతం క్రైస్తవం, ఇస్లాం. ఇది ముఖ్యంగా వ్యవసాయక దేశం. కూరగాయలు, వస్త్రాలు,పండ్లు ప్రధాన ఎగుమతులు. ఇక దిగుమతులలో యంత్రసామాగ్రి, లోహాలు ప్రధానమైనవి.లెబనాన్ ఇజ్రాయెల్ మధ్య గత తొమ్మిది నెలలుగా దాడులు జరుగుతున్నాయని ఇజ్రాయెల్ వాసుల ఆరోపణ. తాజాగా ఇజ్రాయెల్‌లోని గోలన్‌హైట్స్‌లో ఫుట్‌బాల్ ఆడుతున్న చిన్నారులపై లెబనాన్ దాడి చేసిందని, ఆ దాడిలో చిన్నారులు, యువకులు మరణించారని దీనికి ప్రతీకారం తప్పదని ఇజ్రాయెల్ ఆగ్రహం వెలిబుచ్చింది. ఆ దాడిలో మాకు సంబంధం లేదని లెబనాన్ ప్రకటించినా ఇజ్రాయెల్ వినలేదు. ఇది లెబనాన్‌లోని హెచ్‌బొల్లా పనే అని దానికి తగిన మూల్యం లెబనాన్‌కు చెల్లిస్తామని ఇజ్రాయెల్ ఊగిపోయింది. దానికి ప్రతీకారంగానే లెబనాన్‌లోని పలు ప్రాంతాలైన బక్కావ్యాలీ, కఫార్ కిలా స్థావరాలను ధ్వంసం చేసింది. ఆయా ప్రాంతాలలో ఉన్న హెజ్‌బొల్లా స్థావరాలు కూడా ధ్వంసం గావించింది. ఇది ఇలా ఉండగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ హెచ్చరించింది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ కన్నెత్తి చూడరాదని గట్టి హెచ్చరిక చేసింది. గోలన్ హైట్స్ రాకెట్ దాడిలో లెబనాన్ ప్రమేయం లేదని ఇరాన్ వాదన. దీని వలన విశ్వంలో అభద్రత, అస్థిరత్వం, అభివృద్ధి కుంటుపడుతుందని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి నాసర్ కనానీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కనాని మాట్లాడుతూ ఇజ్రాయెల్ నిజానిజాలు తెలుసుకోవాలని, పిచ్చిపనులు చేయకుండా సఖ్యత కోసంకృషి చేయాలని ఉద్బోంధించింది. కాని ఇజ్రాయెల్



వాసులు మాత్రం చిన్నారుల మరణం జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్నారుల మరణం అక్కడి వారిని కదలించింది. ఏ నేరం చేశారాని వీళ్లను పొట్టన బెట్టుకున్నారు. వీరి మరణానికి ప్రతీకారం కావలసిందే అని ఇజ్రాయెల్ ప్రజల ఏడుపుతో అక్కడి వారిని తీవ్రబాధలకు గురి చేసింది. చనిపోయిన పిల్లల కుటుంబసభ్యులను పరామర్శించడానికి వచ్చిన మంత్రులను అక్కడివారు తీవ్రంగా ప్రతిఘటించారు. వారి కోపానికి మంత్రులు తట్టుకోలేకపోయారు. పలు విధాలుగా విమర్శలు చేస్తుంటే మిన్నకుండిపోయారు. లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అక్టోబర్ 8 నుంచి తీవ్ర ఘర్షణలు మొదలయినాయి అని వాటి నివారణచర్యలు ఏవని ప్రజలు గగ్గోలు పెట్టారు. ఇవన్నీ చూసి ఇజ్రాయెల్ స్పందించింది. లెబనాన్‌తో పూర్తిస్థాయిలో యుద్ధంచేస్తామని ప్రకటించింది. మరి లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ప్రయోగించిన రాకెట్లు ఏలక్ష్యంతో ఎవరివైపు దాడిచేయాలి అనుకున్నారో తెలియడంలేదు.అవి పొరపాటుగా ఇజ్రాయెల్‌లోని చిన్నారులపై పడ్డాయో కూడా లెబనాన్ చెప్పడం లేదు. ఇది తమ అస్థిరతకు గురి చేయడమేనని ఇజ్రాయెల్ పేర్కొంది. లెబనాన్‌కు గట్టి బుద్ధి చెప్పాలనే తలంపుతోనే ఉంది. ఇజ్రాయెల్ ఆగ్రహం చూసే ఇరాన్ స్పందించింది. ఒకవైపు హమాస్‌పై దాడి మరోవైపు లెబనాన్‌పై, ఇజ్రాయెల్ దాడి చేయడాన్ని మేము చూస్తూ ఉపేక్షించం అని ఇరాన్, ఇజ్రాయెల్‌కి హెచ్చరిక చేసింది. గోలన్ హైట్స్ మీద మేము దాడి చేయలేదని హెజ్‌బొల్లా చెబుతున్న ఇజ్రాయెల్ నమ్మడం లేదు. ఒకవైపు ఇరాన్ లెబనాన్ పక్షం వైపు మొగ్గుచూపుతోంది. మరి ఇజ్రాయెల్ ఏమి చేయబోతుందో చూడాలి. ఇజ్రాయెల్ కనుక లెబనాన్‌పై దాడి చేస్తే ఇరాన్ ప్రతీకార చర్యలు ఉంటాయి. విశ్వం మరో యుద్ధం చూడబోతుందా అనే సంకేతాలు వస్తున్నాయి. ఈ దేశాలు ప్రతీకార చర్యలకు దిగుతున్నాయి కాని పౌరుల సంక్షేమం చూడటం లేదు. కనుక ఇజ్రాయెల్, లెబనాన్, ఇరాన్ సంయమనం పాటించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి. •

# ప్రపంచ దేశాల్లో విపత్తుల వల్ల జరిగిన నష్టం

డా.చిట్యాల రవీందర్

ప్రతీ సంవత్సరం ప్రపంచం విభిన్న రకాల విపత్తులను ఎదుర్కొంటుంది. ప్రకృతి విపత్తులు, మానవ కృత్రిమ విపత్తులు, ఆరోగ్యసంక్షోభాలు ప్రపంచ దేశాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఈ విపత్తుల వల్లజరిగే ఆర్థిక, మానవ నష్టంఅందరినీ ప్రస్తుతమే కాకుండా భవిష్యత్తులోనూ దాని ప్రభావం ఉంటుంది. ప్రకృతి విపత్తుల్లో అధిక ప్రభావం చూపేవి భూకంపాలు, తుఫాన్లు,వర్షాలు, పిడుగు లు, అగ్ని పర్వత విస్ఫోటాలు వంటి సంఘటనలు. ఈ విపత్తులు ప్రపంచంలో అనేక దేశాలకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తాయి. 2020లో భారతదేశంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అంఫాన్ తుఫానువల్ల జరిగిన నష్టం అంచనా ప్రకారం 13బిలియన్ డాలర్లకుపైగా ఉంది. 2021లో అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఏర్పడిన హరికేన్ ఐడా కార ణంగా జరిగిన ఆర్థికనష్టం 95బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది.ఐడా తుఫాన్ ప్రభావం వలన లక్షలాది ఇళ్లు, వ్యాపారాలు నాశన మయ్యాయి.వీటి పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం భారీ మొత్తం ఖర్చుచేయాల్సివచ్చింది. జపాన్‌లోని 2011 భూకంపం, సునామీవల్ల జరిగిన నష్టం 235 బిలియన్ డాల ర్లుగా అంచనా వేయబడింది. ఫుకుషిమా అణు విద్యుత్ కేంద్రంలో జరిగిన ప్రమాదం ఈవిపత్తుల వల్ల కలిగే నష్టం, ప్రాణ నష్టం తీవ్రమైనవి. 2004లో ఇండోనేషియాలోని సునామీ వల్ల 230,000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 2010లో హైతీలోని భూకంపం వల్ల 160,000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనలు ప్రపంచవ్యాప్తంగా ప్రజల దృష్టినిఆకర్షించాయి. విపత్తు నిర్వహణలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి విపత్తులు పెరుగుతున్న ప్రభావం నేపథ్యంగా దేశాలు, సంస్థలు విపత్తు నిర్వహణ చర్యలను పటిష్ఠం చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించాయి. ప్రకృతి విపత్తుల నివారణలో సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యత పెరుగుతోంది. అమెరికాలోని నేషనల్ ఓషేనిక్ అండ్ అట్మాస్ఫెరిక్ అడ్మినిస్ట్రేషన్ విపత్తుల అంచనా, హెచ్చరికల కోసం ఆధునిక ఉపగ్రహాలు రాడార్లను ఉపయోగిస్తుంది. మానవ కృత్రిమవిపత్తుల్లో ముఖ్యమైనవి యుద్ధాలు, ఉగ్రవాద దాడులు,రసాయన దుర్వినియోగాలు,పెట్రోలియం లీకేజ్ వంటి సంఘటనలు.2001లో అమెరికాలో జరిగిన 9/11 ఉగ్రవాద దాడులు ప్రపంచం మొత్తానికి ప్రభావాన్ని చూపాయి. ఈ దాడుల వల్ల జరిగిన నష్టం సుమారు 100 బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. ఈ సంఘటన వల్ల అమెరికా సైన్యం, భద్రతా వ్యవస్థల్లో భారీ మార్పులు చేసుకోవాల్సి వచ్చింది. 1984లో భారతదేశం భోపాల్‌లో జరిగిన రసాయన విస్ఫోటం ప్రపంచంలోనే అతిపెద్ద రసాయన ప్రమాదంగా గుర్తింపు పొందింది. ఈ సంఘటనలో మూడువేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది ప్రజలు దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలు ఎదుర్కొన్నారు. ఈ సంఘటన వల్ల జరిగిన ఆర్థిక నష్టం సుమారు 470 మిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది.మానవ కృత్రిమ విపత్తులు, సాధారణంగా మానవ తప్పిదాలు లేదా ఉద్దేశ్య పూర్వక చర్యల వల్లకలిగే నష్టం వలన ఉత్పన్నమవుతాయి. 2010లో మెక్సికో గల్ఫ్‌లోని బిపి పెట్రోలియం కంపెనీకి చెందిన డీప్‌వాటర్ హోరైజన్ పేలుడు వల్ల పెద్దగా చమురు



లీక్ జరిగింది.ఈసంఘటన వల్ల జరిగిన ఆర్థికనష్టం సుమారు 65బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. చమురు లీక్ కారణంగా సుమారు 4.9మిలియన్ బ్యారెల్స్ చమురు సముద్రంలోకి విడుదలయింది.ఇది సముద్ర జీవరాశికి, తీర ప్రాంతాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. ఆరోగ్య సంక్షోభాలు అంటే మహమ్మారులు, వైరస్ ప్రబలడం,ఇతరఆరోగ్య సమస్యలు.2020లో ప్రారంభమైన కొవిడ్–19 మహమ్మారి ప్రపంచం మొత్తానికి విపరీతమైన ఆర్థిక, మానవ నష్టం కలిగించింది. ఈ మహమ్మారివల్ల 2020, 2021 సంవత్సరాలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సుమారు 28 ట్రిలియన్ డాలర్ల నష్టం జరిగింది. మహమ్మారి వల్ల 2020, 2021 సంవత్సరాలలో లక్షలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈమహమ్మారి వల్ల ప్రపంచ ఆరోగ్య వ్యవస్థల్లో తీవ్ర సమస్యలు తలెత్తాయి. వ్యాక్సిన్ల అభివృద్ధి చేయడం, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం కోసం ప్రభుత్వాలు భారీ మొత్తం ఖర్చు చేశాయి. అంతేకాకుండా, ఆరోగ్య సంక్షోభాలు ప్రజల జీవన విధానాలను పూర్తిగా మార్చివేసే స్థాయి.కొవిడ్–19 మహమ్మారి సమయంలో ప్రజలు సామాజిక దూరం పాటించడం,మాస్కులు ధరించడం, పని విధానాలు మార్చడం వంటి చర్యలు తీసుకోవాల్సివచ్చింది. ఈ చర్యలు ప్రజల ఆర్థిక, సామాజిక జీవనంపై తీవ్ర ప్రభావం చూపించాయి.ఆరోగ్యసంక్షోభాలను ఎదుర్కొనడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థలు, ప్రభుత్వాలు, పరిశోధన సంస్థలు కలిసి పనిచేయాలి. ప్రకృతి విపత్తులవల్ల ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2004లో ఇండోనేషియాలో జరిగిన సునామీ వల్ల 230,000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 2010లో హైతీలోని భూకంపం వల్ల 160,000 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ భూకంపం హైతీప్రజల జీవనవిధానాన్ని పూర్తిగా మార్చింది. 2017లో హరికేన్ హార్వేవలన అమెరికాలో 125 బిలియన్ డాలర్ల ఆర్థికనష్టం జరిగింది. ఈతుఫాన్ కారణంగా టెక్సాస్ రాష్ట్రం భారీనష్టం చవిచూసింది. విపత్తుల ప్రభావం వలన దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటాయి. ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నాశనం అవ్వడం, వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోవడం వంటి సంఘటనలు దేశాల ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావంచూపిస్తాయి. ఇలా తుఫాన్లు భూకంపాలు, ఇతర ప్రకృతి విపత్తుల కారణంగా వ్యవసాయరంగం కూడా తీవ్రప్రభావాన్ని ఎదుర్కొంటుంది. 2017లో తుఫాన్ కారణంగా ప్యూర్టోరికోలో వ్యవసాయరంగం సుమారు 780 మిలియన్ డాలర్లనష్టం చవిచూసింది. మానవ ప్రకృతి విపత్తులు కూడా ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తాయి.2011లో జపాన్‌లోని ఫుకుషిమా అణువిద్యుత్ కేంద్రంలో జరిగిన ప్రమాదం కారణంగా ఆర్థిక నష్టం 235 బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. ఈ ప్రమాదం వల్ల విద్యుత్ ఉత్పత్తి, ఆర్థిక కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. విపత్తుల ప్రభావం చాలా కాలంపాటు ఉంటుంది. ప్రకృతి విపత్తులు, మానవ కృత్రిమ విపత్తులు, ఆర్థిక కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఈవిపత్తులు ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా మార్చివేస్తాయి. ప్రభుత్వాలు విపత్తుల సమయంలో సహాయ కార్యక్రమాలకు భారీమొత్తం ఖర్చుచేయాల్సి వస్తుంది. విపత్తుల వల్ల జరిగే నష్టాన్ని తగ్గించడానికి ప్రభుత్వం, ప్రజలు కలిసిపనిచేయాలి. తుఫాన్లు,వర్షాల ప్రభావం తగ్గించేందుకు సరైన నీటినిర్వహణ పద్ధతులుపాటించాలి. ప్రకృతి విపత్తులను ముందేఅంచనా వేసిసరైన ప్రణాళికలు రూపొందించడం, భద్రతా చర్యలు తీసుకోవడం, ఆరోగ్యసేవలు అందించడం విపత్తుల ప్రభావాన్ని తగ్గించడానికి అవసరం. •

# బంగ్లా అల్లర్ల వెనుక అమెరికా



## మాజీ ప్రధాని హసీనా వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన తిరుగుబాటు, అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉందని ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా ఆరోపించారు. ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ ఆమె ఈ ఆరోపణలు చేశారు. 'నేను మృతదేహాల ఊరేగింపును చూడాలనుకోలేదు, వారు విద్యార్థుల శవాలపై అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనుకొన్నారు. దానిని అంగీకరించలేదు. ప్రధాని పదవికి రాజీనామా చేశాను.' 'ఒకవేళ నేను సెయింటు మార్టిన్ ద్వీపంపై సార్వభౌమత్వాన్ని అప్పగించి.. అమెరికాకు బంగాళాఖాతంలో పట్టు కల్పిస్తే పదవిలో కొనసాగేదాన్ని. దయచేసి అతివాదుల మాయలోపడొద్దని నేను నా దేశ ప్రజలను కోరుతున్నాను' అని ఓ ఆంగ్ల పత్రికకు పంపిన సందేశంలో పేర్కొన్నారు. చాలామంది నాయకులు, కార్యకర్తలు హత్యకు గురైన విషయం తెలిసి ఆవేదన చెందినట్లు హసీనా తెలిపారు. పలువురు పార్టీ సభ్యుల ఇళ్లను ధ్వంసం చేశారన్నారు. భగవంతుని దయవల్ల త్వరలోనే తిరిగి వెళతానన్నారు అవామీ లీగ్ మరోసారి నిలబడుతుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ క్షేమం కోసం ఎప్పుడూ భగవంతుడిని ప్రార్థిస్తానని తెలిపారు.

ఆగస్టు 5వతేదీ నుంచి బంగ్లాదేశ్‌లో తీవ్రస్థాయిలో అల్లర్లు జరుగుతున్నాయి. గత వారం తీవ్రం కావడంతో ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చేశారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఉంటున్నారు. యుకెలో ఆశ్రయం కోసం చేసుకొన్న దరఖాస్తును ఆ దేశం తిరస్కరించింది. ఈ యేడాది మే నెలలో హసీనా ఓ కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరం ఏర్పాటు చేసుకోవడానికి ఒక దేశానికి అనుమతిస్తే.. తన ఎన్నిక సాఫీగా జరిగేటట్లు చేస్తానని ఆఫరిచ్చిం దన్నది దాని సారాంశం. ఈ ప్రకటన ఒక్కసారిగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. 'ఒక దేశానికి బంగ్లాదేశ్ వైమానిక స్థావరం ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తే నాకు ఏ సమస్యా ఉండేది కాదు. ఇది చూడటానికి ఒక దేశాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకొన్నట్లు కనిపిస్తుంది. కానీ, వారి లక్ష్యం అదికాదు.. అది ఎక్కడికి వెళుతుందో నాకు తెలుసు. మరిన్ని సమస్యలు ఎదురుకావచ్చు. ఆందోళన చెందకండి. నేను జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తెనని వారికి చాలా స్పష్టంగా చెప్పాను. మా స్వాతంత్ర్య పోరాటాన్ని మేము గెలిచామని స్పష్టంగా చెప్పాను. నా దేశాన్ని ఎవరికో అద్దెకు ఇచ్చో.. అప్పగించో అధికారంలోకి రావాలని నేను కోరుకోవడం లేదన్నాను. ఈస్ట్‌తైమూరు వలే వారు ఇక్కడ కూడా బంగ్లాదేశ్‌లోని చోటోగ్రామ్, మయన్మార్‌లోని కొంతభాగాన్ని విడగొట్టి కొత్త దేశం ఏర్పాటు చేస్తారు. బంగాళాఖాతంలో ఒక స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంటారు'అని నాడు హసీనా పేర్కొన్నారు. నాటి నుంచి హసీనా ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండదనే ప్రచారం మొదలైంది.

## ఢిల్లీ, హర్యానా అసెంబ్లీ ప్రచారబాధ్యతలు సిసోడియాకే!



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఆమ్ ఆద్మీపార్టీ సుప్రీమో, ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ప్రస్తుతం జైలులో ఉండటంతో ఆయనకు అత్యంత సన్నిహితుడు మాజీ డిప్యూటి సిఎం మనీశ్ సిసోడియా ఇపుడు అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యతలు స్వీకరించనున్నారు. దేశ రాజధాని అసెంబ్లీలోను, హర్యానాలోను జరిగే అసెంబ్లీ ఎన్నికలకుగాను సిసోడియా ఆధ్వర్యంలోనే ప్రచారం జరగనున్నట్లుసమాచారం. ఢిల్లీ లిక్కర్‌పాలసీ కేసు కు సంబంధించి అవినీతి, మనీలాండరింగ్ కేసులు నమోదు కావడంతో ఆయన్ను అరెస్టు చేసిన సిబిఐ, ఈడీ అధికారులు కేసులో ఛార్జిషీటు మాత్రమే దాఖలుచేసారు. 52 ఏళ్ల సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రెండురోజుల క్రితమే ఆయన జైలునుంచి విడుదలయ్యారు. దీనితో ఆప్ కేడర్‌లో నూతనోత్తేజం పెరిగింది. ఆప్ నాయకులు అందరూ కూడా ఆదివారం సిసోడియా నివాసంలో సమావేశం అయ్యారు. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆప్ రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లోను పోటీచేస్తామని ప్రకటిం చింది. అలాగే ఢిల్లీలోని 70 నియోజకవర్గాలకు కూడా 2025 సంవత్సర ప్రారంభంలో జరగనున్నాయి. ఇప్పటివరకూ ఆప్ తరపున కీలక నేత ఎవ్వరూ కనిపించలేదు. ఎన్నికల ప్రచార బాధ్యతలు ఎలా అని మదనపడుతున్న తరుణంలో సిసోడియా విడుదల ఆప్‌కు కొండంత బలాన్నిచ్చింది. సిసోడియా నేతృత్వంలోనే ఈ రెండురాష్ట్రాల ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఆప్ నిర్ణయించింది. ఢిల్లీలోని ప్రభుత్వ స్కూళ్ల విద్యావ్యవస్థలు విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన సిసోడియాకు ప్రచార సామర్థ్యం పుష్కలంగా ఉంది. డిప్యూటి సిఎంగా రాజీనామా చేసేముందు 18 కీలక పోర్టుఫోలియోలు నిర్వహించారు. వీటిలో విద్యా, ఆర్థిక, ప్రణాళిక, భూమి భవనాలు, విజిలెన్స్ సేవలు, స్త్రీశిశుసంక్షేమశాఖ అభివృద్ధి, కళలు సంస్కృతి, భాషలు వంటివి ఉన్నాయి. 2023 ఫిబ్రవరి 28వ తేదీనే ఆయన ఢిల్లీ క్యాబినెట్‌కు రాజీనామా చేసారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కుంభకోణం జరిగిందన్న అభియోగాలపై సిబిఐ ఆయన్ను అరెస్టు చేసిన రెండురోజులకే రాజీనామా చేసారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సిసోడియా తూర్పు ఢిల్లీలోని పాట్‌పర్‌గంజ్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎన్నికయ్యారు. ఇపుడు డిప్యూటి సీఎంగాను, కీలక 18శాఖలు నిర్వహించిన మంత్రిగా ఆయనకు అనుభవం మెండుగా ఉండటంతోపాటు పార్టీపరమైన వ్యవహారాల్లో కూడా కేజ్రీవాల్‌కు కుడిభుజంగా నిలిచారు. అందువల్లనే ఇపుడు సిసోడియాకు ప్రచారబాధ్యతలు అప్పగించాలని యోచిస్తున్నారు. ఈలోపు కేజ్రీవాల్‌కు బెయిల్ వస్తే ఆయన స్వయంగా ఈ ప్రచారం నిర్వహిస్తారు. లేని పక్షంలో సిసోడియా మొత్తం ముందుండి కథ నడిపిస్తారని ఆప్ శ్రేణులు చెపుతున్నాయి.



## భారీ వర్షాలు,వరదలకు 288 రోడ్లు మూసివేత

### దెబ్బతిన్న రోడ్లు, ఇళ్లు, విద్యుత్ వ్యవస్థలు

**సిమ్లా, ఆగస్టు 11:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు కొండచరియలు విరిగి రోడ్లపైకి పడుతున్నాయి. అంతేకాకుండా వరదల ఉధృతి కూడా పెరిగింది. కొండచరియల కారణంగానే సుమారు 288 రోడ్లు రాష్ట్రంలోమూసివేసారు. ఒక్క శనివారం రోజునే 150 రోడ్లను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఉనాలోని అనేక ఇళ్లలోకి వర్షపునీరు పొంగిప్రవహించింది. అలాగే లాహౌల్, స్పిటి ప్రాంతంలోకూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. దీనితో నివాసితులు, పర్యాటకులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులు హెచ్చరించారు. జహల్‌మాన్ నల్లాను ఎవ్వరు దాటి వెళ్లవద్దని భారీగా వరదలు సంభవిస్తున్నాయని అధికారులు హెచ్చరికలు జారీచేసారు. గతనెల 31నుంచి సంభవిస్తున్న వరదల కారణంగా కులు, మండి, సిమ్లా జిల్లాల్లో మొత్తం 30 మందివరకూ చనిపోయారు. ఇప్పటివరకూ 28 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా మరికొందరి ఆచూకీ గల్లంతయిందని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ వర్షాల ఆధారిత సంఘటనల్లో వందమందికిపైగా చనిపోయారు. సుమారు 842 కోట్లరూపాయలమేర నష్టం జరిగిందని జూన్ 27, ఆగస్టు 9వ తేదీలమధ్య జరిగిన ఈ వర్షాలు వరదలకు రుభారీ నష్టం సంభవించిందని ప్రభుత్వం ప్రకటించింది. అధికారులు వివరాలు వెల్లడిస్తూ 288 రోడ్లు మూతపడ్డాయని, ఒక్క శుక్రవారం రోజే 138, శనివారం 150 రోడ్లుమూసివేసినట్లు తెలిపారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డేటా ప్రకారం 96 రోడ్లు మండిలోను, సిమ్లాలో 76, కుల్లులో 37, సిర్‌మౌర్‌లో 33, చంబాలో 26 లాహౌల్ స్పిటిలో ఏడు, హమీర్‌పూర్‌లో ఐదు, కాంగ్రా, కిన్నౌర్‌లో నాలుగు చొప్పున రోడ్లు ధ్వంసం అయ్యాయి. కిన్నౌర్ జిల్లా రాష్ట్రరాజధాని సిమ్లాతో పూర్తిగా కనెక్టివిటీ తెగిపోయింది. పూహ్, కౌరిక్ వంటి జాతీయ రహదారులపై కొండచరియలు విరిగిపడ్డాయి. 458 విద్యుత్ వ్యవస్థలు, 48 జలవనరుల ప్రాజెక్టులు కూడా దెబ్బతిన్నట్లు వెల్లడించింది. ఐదు జిల్లాలు బిలాస్‌పూర్, చంబా, హమీర్‌పూర్, కుల్లు, కాంగ్రా, మండి, సిమ్లా, సోలన్, సిర్మౌర్, ఉనా జిల్లాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ భారీ వర్షాలకు సాగులో ఉన్న పంటలు, కీలకమైన కట్టడాలు, కచ్చా ఇళ్లు మొత్తం ధ్వంసం అయ్యాయని లోతట్టుప్రాంతాలన్నీ మరింతగా జలమయం అయినట్లు రాష్ట్ర రెవెన్యూ అధికారులు తెలిపారు.

# నేడు దేశవ్యాప్తంగా వైద్యసేవలు నిలిపివేత: ఫోర్డా




**కోల్‌కత్తా, ఆగస్టు 11:** దేశవ్యాప్తంగా వైద్యశాలల్లో నేడు కొన్ని రకాల సేవలు నిలిచిపోనున్నాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కత్తాలోని ఆర్జీ కార్ మెడికల్ కళాశాలలో జూని యర్ వైద్యురాలి దారుణ హత్యపై రెసిడెంట్ డాక్టర్లు తీవ్రంగా స్పందించారు. 12వతేదీన దేశవ్యాప్తంగా కొన్నిరకాల వైద్యసేవలను నిలిపి వేస్తున్నట్లు ఫోర్డా తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపీ నడ్డాకు లేఖను పంపించింది. ఆర్జీ కార్ మెడికల్ వైద్యులకు మద్దతుగా ఈ చర్యను చేపట్టనట్లు ప్రకటించింది. జూనియర్ వైద్యురాలి దారుణ హత్యకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫోర్డా నిన్న కేంద్రాన్ని డిమాండ్ చేసింది. ఇందుకు 24 గంటల డెడ్‌లైన్ ఇచ్చింది లేకపోతే ఆస్పత్రులోలన సేవలను నిలిపివేస్తామని హెచ్చరించింది. దౌర్జన్యాలకు గురైన తమవారికి న్యాయం జరగాలని పేర్కొంది. దీనికి రాజకీయ రంగు పులిమి ప్రతికోణంలో చూడొద్దని అభ్యర్థించింది. అన్ని వర్గాలు వైద్యులకు మద్దతు ఇవ్వాలని కోరింది.పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాలో ఓ జూనియన్ వైద్యురాలు దారుణ హత్యకు గురయ్యారు. ఆమెపై లైంగికదాడి చోటు చేసుకున్నట్లు ప్రాథమిక శవపరీక్షలో నిర్ధారణ అయింది. పోస్టు గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు స్థానిక ప్రభుత్వా సుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్నారు. ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్నస్థితిలో శవమై కనిపించారు. ఆమె మర్మాంగాలు, నోరు, కళ్లనుంచి రక్తస్రావం జరిగినట్లు శవ పరీక్షలో తేలింది. శరీరంపై వివిధ చోట్ల గాయాలు కనిపించాయి. ఆమెపై హత్యా చారం జరిగినట్లు పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక తెల్చింది. మరోవైపు పోలీసులు ఈ కేసులు ఇప్పటికే వాలం టీర్‌ను అరెస్టుచేశారు. హత్యా స్థలంలో దొరికిన ఒబ్లూటూత్ ఆధారంగా అతడిని అదుపు లోకి తీసుకొని హంతకుడిగా నిర్ధారించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆసు పత్రి లో ఉద్యోగులరక్షణపైఆందోళన వ్యక్తమవుతోంది.

**హత్యాచార ఘటనలో నిందితుడి అరెస్టు**

కొల్‌కత్తాలోని ఆర్జేకర్ మెడికల్ కళాశాల విద్యార్థిని హతమార్చిన ఘటనలో సంజయ్ రాయ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వైద్యురాలి హత్యకేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. బాధితురాలిపై లైంగిక దాడి జరిగినట్లు పోస్టుమార్టంనివేదికలో ఇప్పటికే వెల్లడైంది. కొల్‌కత్తాలోని ఆర్జేకర్ మెడికల్ కళాశాలలో ఈ దారుణం చోటుచేసుకుంది.

## మధుమేహాన్ని తగ్గించే మొక్క.. గయ పర్వతాల్లో గుర్తింపు!



**పాట్నా, ఆగస్టు 11:** బీహార్‌లోని గయలో ఉన్న బ్రహ్మయోని పర్వతంపై అనేకరకాల ఔషధ మొక్కలను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇందులో గుర్మార్ అనే మొక్కకూడా ఉంది. మధుమేహాన్ని తగ్గించే లక్షణం దీనికి సొంతం. ఈ వ్యాధిలో చికిత్సకోసం బీజీఆర్-34అనే ఔషధ తయారీకి శాస్త్ర పారిశ్రామిక పరిశోధన మండలి(సీఎస్ఐఆర్) పరిశోధకులు గుర్మార్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ మొక్కలో జిమ్నెమిక్ యాసిడ్ ఉంటుంది. ఇది పేగులోని పొరపై ఉండే గ్రాహక ప్రదేశాలను నింపేస్తుంది. తద్వారా తీపి పదార్థాలను తినాలన్న ఆకాంక్షను తగ్గించేస్తుంది. ఇది అంతిమంగా రక్తంలో చెక్కెరస్థాయి తగ్గడానికి దోహదపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బ్రహ్మయోని పర్వతంపై పిథెసెలోబియం డుల్సే, జిజుఫస్ జుజుబా వంటి మొక్కలు కనిపించాయి. వీటిలోన ఔషధ గుణాలపై ఇంకా పరిశోధనలు సాగుతున్నాయి. ఈ పర్వతంపై కనిపించిన వనమూలికలు అంతరించి పోకుండా స్థానికుల సాయంతో వాటిని సాగుచేయించాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. చికిత్సలకోసం ఆ ప్రాంత వాసులు ఉపయోగించే మొక్కలను గుర్తించి, వాటికి సంబంధించిన సమాచారాన్ని నిక్షిప్తం చేయాలని భావిస్తున్నారు.

## గంజాయి మొక్కలో ఔషధ గుణాలు

### జ్ఞాపకశక్తి పెరుగుతుందట!

**వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ వెల్లడి**

**వాషింగ్టన్, ఆగస్టు 11:** గంజాయి మొక్కల్లో (కన్నాబిస్) ఔషధ గుణాలున్నాయా లేదా అనే అంశంపై అనేక యేళ్లుగా పరిశోధనలు సాగుతున్నాయి. తాజాగా వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకుల అధ్యయనంలో



ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. దీనిపై 'సైంటిఫిక్ జర్నల్' కథనం ప్రకారం.. గంజాయి మొక్క కాండం, పుష్పం.. ఇలా వివిధ భాగాల నుంచి లభించే పదార్థాల్ని సైకోయాక్టివ్‌గా పేర్కొంటారు. ఇందులో నుంచి ఉత్పన్నం చేసిన 'కన్నాబిజిరోల్' (సిబిజి) వినియోగంపై సైంటిస్టులు హ్యూమన్ ట్రయల్స్ నిర్వహించగా, ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. 34 మందిపై సిబిజిని ప్రయోగించగా, వారిలో ఆందోళన, ఒత్తిడి స్థాయిలు తగ్గాయి. అలాగే జ్ఞాపకశక్తి కూడా గణనీయంగా మెరుగుదల కనిపించిందని సైంటిస్టులు గుర్తించారు.

## మాజీ ఎమ్మెల్యే ఇంటివద్ద బాంబు పేలుడు

### ఆయన సతీమణి తీవ్రగాయాలతో మృతి



**ఇంఫాల్, ఆగస్టు 11:** మణిపూర్‌లోనికాంగ్‌పోక్పి జిల్లాలో జరిగిన బాంబు పేలుడుతో మాజీ ఎమ్మెల్యే సతీమణి మృతిచెందారు. మణిపూర్ మాజీ ఎమ్మెల్యే యాంతాంగ్ హోవ్‌కిప్ సతీమణి చారుబాలగా అధికారులు గుర్తించారు. ముందు రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ సంఘటన జరిగింది. హోవ్‌కిప్ నివాసం వద్దనే ఈ బాంబు పేలుడు జరిగింది. హోవ్‌కిప్ కుకిజో తెగకు చెందినవారు. కాంగ్‌పోక్పి జిల్లాలోని సైకుల్‌ప్రాంతానికిచెందిన ప్రముఖ నాయకుడు. అయితే చారుబాలా మైయిటీ తెగకు చెందిన మహిళ. బాంబుపేలుడు సమయానికి ఆమె ఇంటి ఆవరణలోని గార్డెన్‌లో ఉన్నారు. పేలు డులో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. గాయాల తీవ్రత కారణంగా ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. హోవ్‌కిప్, ఆయన కుమార్తె కూడా ఇంట్లోనే ఉన్నారు. అయితే వారు ఈ పేలుడు నుంచి తప్పించుకోగలిగారు. ఈ పేలుడు ఆంతర్యం ఏమిటన్నది తెలియరాలేదు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యునైటెడ్ కుకీ లిబరేషన్‌ఫ్రంట్‌కు చెందిన ముగ్గురు పోలీస్ కాల్పుల్లో చనిపోవడంతో అందుకు ప్రతిగానే ఈ పేలుడు జరిపినట్లు తెలుస్తోంది. యుఎకెఎల్ఎఫ్ మిలిటెంట్‌తోపాటు ఇద్దరు గ్రామ వలంటీర్లు అదే తెగకు చెందినవారు ఈ కాల్పుల్లో చనిపోయారు. ఆ సంఘటనకు ప్రతీకారంగానే గ్రామ వలంటీర్లు యుకెఎల్ఎఫ్ చీఫ్ నివాసాన్ని తగులబెట్టారు. ఈ ఉద్రిక్తతలకు గల ప్రధాన కారణం తెలియరాలేదు.



## ఎంపి సుప్రియా సూలే ఫోన్ హ్యాక్

**పూణె, ఆగస్టు 11:** ఎన్సీపీ శరద్‌పవార్ విభాగం ఎంపి సుప్రియా సూలే తన ఫోన్, వాట్సాప్‌లు హ్యాక్ అయ్యాయని ఎవ్వరూ ఫోన్ చేయవద్దని విజ్ఞప్తి చేసారు. ఆదివారం తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో ఆమె ఈ సమాచారం పోస్టు చేసారు. కేంద్రమాజీ మంత్రి శరద్‌పవార్ కుమార్తె అయిన సుప్రియా బారామతి ఎంపి స్థానం నుంచి లోక్‌సభలో ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఫోన్ హ్యాకింగ్‌కు సంబంధించి పోలీసు ఫిర్యాదు కూడా చేసినట్లు ఆమె తెలిపారు. ఫిర్యాదును ఆన్‌లైన్‌లోనే పంపించినట్లు ఆమె కార్యాలయం ప్రకటించింది.

## మా ఇ-మెయిళ్లు హ్యాకయ్యాయి: ట్రంప్ ప్రచార బృందం



**వాషింగ్టన్, ఆగస్టు 11:** అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు ఇరాన్ యత్నిస్తోందని మైక్రోసాఫ్ట్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఇది జరిగిన ఒక్కరోజులోనే ట్రంప్ ప్రచార బృందం తమ ఈ మెయిళ్లు హ్యాకయ్యాని ఆరోపించింది. ఇది ఇరాన్ మద్దతున్న బృందాల పనేనని ఆరోపించింది. కీలక అంతర్గత సమాచారాన్ని తస్కరించి బహిర్గతం చేస్తున్నాయని పేర్కొంది. దీని వెనుక ఇరాన్ ప్రభుత్వ హస్తం ఉందని చెప్పేలా కచ్చితమైన ఆధారాలను మాత్రం ట్రంప్ బృందం వెల్లడించలేదు. అమెరికా ఎన్నికలు, ముఖ్యంగా ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ సైబర్ దాడులకు పాల్పడుతోందని టెక్ కంపెనీ మైక్రోసాఫ్ట్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఇది జరిగిన ఒక్కరోజు వ్యవధిలోనే ట్రంప్ ప్రచార బృందం ఈ ప్రకటన రావడం గమనార్హం.ట్రంప్ వర్గాల ఆరోపణలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించింది. తమ దేశ ఎన్నికల్లో విదేశీ జోక్యాన్ని ఏమాత్రం సహించబోమని హెచ్చరించింది. తమ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీన పర్చేందుకు చేసే ఎలాటి కార్యకలాపాలనైనా సహించేది లేదని తేల్చి చెప్పింది. మరోవైపు ట్రంప్ వర్గా ఆరోపణలను ఐరాసలో ఇరాన్ రాయబార అధికారుల ఖండించారు. అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం ఏమాత్రం లేదని తెలిపింది. అమెరికా ఎన్నికలను ప్రభావితం చేసే దిశగా ఇరాన్ ఆన్‌లైన్ కార్యకలాపాలు పుంజుకున్నట్లు మైక్రోసాఫ్ట్ ఓ నివేదికలో తెలిపింది. ఎన్నికల ప్రచారాలే లక్ష్యంగా ఈ మెయిల్ ఫిషింగ్ లాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. కొన్ని బృందాలు గత కొన్ని నెలలుగా దీనిపైనే పనిచేస్తునన నట్లు ఆరోపించింది. నకిలీ వార్తా వెబ్‌సైట్ల సృష్టి, సామాజిక కార్యకర్తల్లా అనుకరణ వంటి మార్గాల్లో ఓట్ల మధ్య విభజన కోసం యత్నిస్తున్నారని తెలిపింది.

## హిండెన్‌బర్గ్ ఎఫెక్ట్.. మోడీ సర్కార్‌కు ఎఐసిసి చీఫ్ ఖర్గే ట్విస్ట్!




**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** సెబీ ఛైర్‌పర్సన్ మాధబిపూరీ, ఆమె భర్తపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ షేర్ల విలువలను కృత్రిమంగా పెంచేందుకు వీరిద్దరూ దోహపడ్డారని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వ హయాంలో సెబీ బండారం బట్టబయలైందని ప్రతిపక్ష నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక, ఖర్గే తాజాగా ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించారు. ఈ భారీ కుంభకోణంపై జెపిసి విచారణ జరపాలి. దీనిపై విచారణ జరగనంత వరకు ప్రధాని మోడీ తన స్నేహితుడు(అదానీ)కి సహాయం చేస్తూనే ఉంటారు. ఇదే సమయంలో హిండెన్‌బర్గ్ విషయంలో జనవరి 2023లో సుప్రీంకోర్టు.. సెబీ, అదానీకి క్లీన్‌చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. నేడు ఆర్థిక సంబంధాలకు అధినేతగా చెప్పుకునే అదే సబీ అసలు బండారం బయటకు వచ్చింది. దేశంలో మధ్యతరగతికి చెందిన చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారులు.. వారు కష్టపడి సంపాదించిన డబ్బును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంటారు. వారి సెబీని విశ్వసిస్తున్నందున వారికి రక్షణ అవసరం అని వ్యాఖ్యలు చేశారు. కాగా, అంతకుముందు కాంగ్రెస్ నేతలు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ విషయంలో కేంద్రం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని టార్గెట్ చేస్తూ.. అదానీ గ్రూపు చేస్తున్న కుంభకోణాలపై దర్యాప్తు విషయంలో సెబీ ఆసక్తి కనబరచకపోవడానికి గత కారణం ఇప్పుడు అర్థమైంది. దీనిని సుప్రీం కోర్టు నిపుణుల కమిటీ కూడా గుర్తించలేక పోయింది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

## అయోధ్యలో 13వేల ఎకరాల ఆర్మీభూమి అదానీకే...



**ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపణలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన మిత్రులకోసం దేశంలోని విలువైన ఆస్తులన్నింటినీ ధారబోస్తున్నారని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్‌మండిపడ్డారు. వక్ఫ్‌చట్టాల సవరణ బిల్లు అందుకోసమేనని ఆయన గుర్తుచేసారు. రైల్వేలు, ఎయిర్‌పోర్టులు ఇప్పటికే తన పారిశ్రామికమిత్రులకు దాఖలుచేసారని, అలాగే ఉత్తరప్రదేశ్‌లోని విలువైన 13 వేల ఎకరాల ఆర్మీభూమిని కూడా ఆదానికి దారాదత్తంచేసారని అన్నారు. ప్రధానిమోడీ ఇప్పటికే రైల్వేలు, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా తన మిత్రుడు ఆదానికి ఇచ్చేసారని, ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు కూడా ఆయనకే కట్టబెట్టారని, అయోధ్యలోని 13 వేల ఎకరాల ఆర్మీ భూమిని కూడా ఇపుడు తన స్నేహితుడు ఆదానికే కట్టబెట్టారని ఆరోపించారు. ఇపుడు కొత్తగా వక్ఫ్ ఆస్తులు తన మిత్రులు ఆక్రమించుకునేందుకు వీలుగా చట్టాల్లో సవరణలు తెస్తున్నారని అన్నారు.

## కూలిపోయిన ట్రైనర్ విమానం

### ఇద్దరు పైలట్లకు గాయాలు



**గుణ(మధ్యప్రదేశ్) ఆగస్టు, 11:** ప్రైవేటు ఏవియేషన్ అకాడమికి చెందిన ట్రైనర్ విమానం ఒకటి కూలి పోవడంతో ఇద్దరు పైలట్లు తీవ్ర గాయాల పాలయ్యారు. మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో ఈ విమానం కూలిపోయింది. రెండుసీట్ల సెస్నా 152 విమానం మధ్యాహ్నం 1.30 గంటలప్రాంతంలో కూలిపోయింది. బహుశా ఇంజిన్ వైఫల్యం వల్లనే కూలిపోయి ఉంటుందని చెపుతున్నారు. విమాన ప్రయాణానికి ఇంకా 40 నిమిషాలు మిగిలి ఉండగానే ఈ ట్రైన్ విమానం కూలిపోయిందని గుణ కంటోన్మెంట్ పోలీస్ ఇన్‌ఛార్జి దిలీప్ రాజోరియా వెల్లడించారు. విమా నంలో ఉన్న ఇద్దరుపైలట్లకు గాయాలయ్యాయి. అయితే ప్రాణాపాయంలేదని వారిని ఆసు పత్రిలో చేర్చినట్లు తెలిపారు. పరీక్షలకోసం, మరమ్మతులకోసం ఈ విమానం కొన్నిరోజుల క్రితమే ఇక్కడకు వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## పెళ్లికి వెళుతున్న కుటుంబాన్ని కాటేసిన వరదలు!

### ఏడుగురు మృతి, మరో ముగ్గురి ఆచూకీ గల్లంతు



**హోషియార్‌పూర్(పంజాబ్), ఆగస్టు 11:** ఏడుగురు కుటుంబసభ్యులుప్రయాణిస్తున్న వాహనం ఉధృతంగా ప్రవహిస్తున్న ఉపనది జైజోన్‌చోయ్‌లో కొట్టుకునిపోవడంతో ఏడుగురు సభ్యులు మృతి చెందారు. మరో ముగ్గురు ఆచూకీ గల్లంతయిందని పోలీసులు తెలిపారు. పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌కు 34 కిలోమీటర్ల దూరంలో ఈ చిన్న ఉపనదికి వరదలు ఉధృతంగా వచ్చాయి. భారీ వర్షాల కారణంగా ఈ నదికి మరింతగా వరదలు పొంగి ప్రవహించాయి. ఒక కుటుంబానికిచెందిన పదిమంది సభ్యులు ఒక డ్రైవర్‌తోపాటు ఎస్‌యువిలో డెహ్రానుంచి ఎస్ బిఎస్‌నగర్‌లోని మెహ్రోవాల్ గ్రామానికి వెళు తున్నారు. వీరంతా అక్కడ జరిగే ఒక వివాహానికి హాజరుకావాల్సి ఉంది. హిమాచల్ ప్రదేశ్‌నుంచి ఎస్‌బిఎస్‌నగర్‌కు వెళ్లేదారిలోనే ఈ ఉపనది అడ్డుగా ఉంది. సాధారణంగా అయితే దాటుకుని వెళ్లే వెసులుబాటు ఉంది. ఈసారి పంజాబ్‌ను భారీవర్షాలు ముంచెత్తడంతో ఈ ఉపనది చెలకకు కూడా భారీ వరదలు వచ్చాయి. ఈవరదల్లోన వారుప్రయాణిస్తున్న ఎస్‌యువి కొట్టుకుని పోయిందని చెపుతున్నారు. స్థానికులు అనేక మంది అక్కడికి చేరుకుని రక్షించేందుకు ప్రయత్నించినా కేవలం ఒక్కరిని మాత్రమే రక్షించగలిగారు. ఆతడిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. డిఎస్‌పి జాగీర్‌సింగ్ మాట్లాడుతూ ఏడు మృతదేహాలు స్వాధీనం చేసుకున్నామని, వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు తెలిపారు. ఆచూకీ తెలియని మరో ముగ్గురి కోసం కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

## మంటలు వస్తున్నాయన్న పుకార్లతో కదులుతున్నరైలులోంచి దూకేసిన ప్రయాణీకులు:12 మందికి తీవ్ర గాయాలు

**బరేలి(యుపి), ఆగస్టు 11:** కొందరు ఆకతాయిలు చేసినపనితో రైలుకు నిప్పు అంటుకుని ఉంటుందని భయపడి కొందరుప్రయాణీకులు కదులుతున్న రైలులోంచి కిందికి దూకేసారు. అందులో 12 మందికి గాయాలయ్యాయి. యుపిలోని బిల్‌పూర్ సమీపంలో ఈసంఘటన జరిగింది.హౌరా అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్ రైలు బరేలిసమీపంలోని బిల్‌పూర్ స్టేషన్‌కు చేరుతున్న సమయంలో కొందరు ఆకతాయిలు అగ్నిమాపక పరికరాని తీసి స్ప్రేచేసారు. దాంతో పొగలు రావడంతో రైలులో మంటలు చెలరేగి ఉంటాయనే ఆందోళన మొదలయింది. కొందరుప్రయాణీకులు భయంతో అత్యవసర బ్రేక్‌చైన్ లాగేసారు. కానీ రైలు ఆగేలోపే భయంతో కొందరుప్రయాణీకులు కిందికి దూకేసారు. ఇలా దూకిన వారిలో 12 మందికి గాయాలయ్యాయని రైల్వేపరిరక్షకదళం పోలీసులు తెలిపారు. నిజానికి అప్పటికే రైలు వేగం బాగా తగ్గిందని, లేకుంటే క్షతగాత్రుల సంఖ్య మరింతపెరిగి ఉండేదని అన్నారు. ఈ ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక జనరల్ బోగీలో మంటలు చెలరేగినట్లు వదంతులు రావడమే ఈ ప్రమాదానికి కారణమని ఆర్పీఎఫ్ సిబ్బంది తెలిపారు.

# సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

**ఇదే కొత్త రెవెన్యూ చట్టం 2024 ముసాయిదా**

**కొత్త చట్టంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం**

**భూ నిపుణులు, మేధావులతో చర్చించి తుదిరూపు**

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకు రానుంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులను ముప్పుతిప్పలు పెట్టింది. తరతరాలుగా యాజమాన్య హక్కులు ఉన్నప్పటికీ అనుభవించే వీలు లేని వారు కొందరైతే తప్పుల తడకతో సొంత అవసరాలకు కూడా భూమిని అమ్ముకోలేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన వారు మరి కొందరు. ఈ సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కారంగా తెలంగాణ ప్రభుత్వం కొత్త ఆర్వోఆర్ చట్టానికి రూపకల్పన చేసింది. అందులో భాగంగానే ఆర్వోఆర్ 2024 ముసాయిదాను ప్రజల ముందు ఉంచింది. ప్రజాభిప్రాయ సేకరణ తరువాత భూ నిపుణులు, మేధావులతో చర్చించి కొత్త చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం ముందుకెళుతోంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ముసాయిదాలేవీ ప్రజల ముందుకు రాలేదు. కనీసం రైతు సంఘాల నాయకులు, రెవెన్యూ చట్టాల నిపుణులు, అధికారుల సూచనలేవీ తీసుకోకుండా అమలు చేసిన కారణంగా లక్షలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అందుకు భిన్నంగా ఆర్వోఆర్ 2024 ముసాయిదాను ప్రజలలో ఉంచింది. ప్రస్తుత ఆర్వోఆర్ 2024 ముసాయిదాలోని లోపాలు, చట్టానికి మరింత మెరుగులు దిద్దేందుకు అవసరమైన సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం కోరుతున్నది. ప్రస్తుత ధరణి పోర్టల్‌లో ఉన్న అంశాలతో ముందుకు వెళితే రైతులకు పాత కష్టాలే పునరావృతం అవుతాయి. కొత్తగా ప్రభుత్వం తీసుకురానున్న ఆర్వోఆర్ 2024 ప్రకారం... సెక్షన్ 4 ప్రకారం తప్పుల సవరణ కొనసాగుతుంది. మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉండదు. కొత్త చట్టం ముసాయిదాలోని పార్ట్ ఏలో ధరణి పోర్టల్‌లో నమోదైన డేటాలోని తప్పొప్పుల సవరణ చేయడానికి అవకాశం ఉంటుంది. అలాగే, పార్ట్ బిలో పెట్టిన 18 లక్షల ఎకరాల వివాదాస్పద భూములకు కూడా రికార్డులను సవరించాలని చట్టంలో ఉంది. సవరించిన డేటాకు చట్టబద్ధత మాత్రం ఈ కొత్త చట్టం ద్వారా దక్కనుంది. కాగా, ఆర్వోఆర్ 2024 చట్టం ముసాయిదాలో నిర్దేశిత అధికారి రాతపూర్వకంగా నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లోని సమస్యల పరిష్కారానికి జారీ చేసిన సర్క్యులర్ 1 ద్వారా ఎలాంటి బాధ్యత ఎంత అనేది అర్థమవుతుంది. దీంతో ఇంకా అనేక మార్పులు చేసుకుని మార్గదర్శకాలను జారీ చేస్తారు. అందులోనే సమస్య ఏమిటి ? ఏ అధికారి పరిష్కరించాలి ? ఎన్ని రోజుల్లో పరిష్కరించాలి ? అనే అంశాలను పొందుపరిచారు. ఇందులోనే గడువు, అధికారాలను మార్చుకునేందుకు వీలుగా చట్టంలో ప్రిస్క్రైబ్డ్ అధికారి అని పేర్కొన్నారు. ఇక ఆర్వోఆర్ చట్టానికి భూ సర్వేకు సంబంధం లేదు. అయితే, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలంటే వివాదాలు లేని రికార్డులను రూపొందించాలంటే ఇది అనివార్యం. పాత చట్టంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం లేదు. ఇప్పుడు వేయవచ్చిన కొత్త చట్టంలో పొందుపరిచారు. అయితే, మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు అన్నింటినీ పరిష్కరిస్తారు.

## రాఖీ పౌర్ణమికి టిజిఎస్‌ఆర్టీసీ బంపరాఫర్

**తోబుట్టువులకు రాఖీ పంపించే అవకాశం**

**దూరం, ధరపై నేడు ప్రకటన?**

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మహిళామణులకు టీజీ ఆర్టీసీ తీపి కబురు అందించింది. రాఖీ పండుగను పురస్కరించుకుని తమ సోదరులకు రాఖీ పంపిచేలా అవకాశం కల్పించింది. రాఖీ పండుగ రోజు అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు కచ్చితంగా కలుసుకుని తమ ప్రేమానురాగాలను చాటుకుంటారు. అలా స్వయంగా కలుసుకోలేని వారి కోసం ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. 24 గంటల్లో రాఖీలు అందజేయనున్నట్లు వెల్లడించింది. ఇందులో భాగంగా రాఖీ పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచి కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లు తెరిచేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం అంతా సిద్ధంగా ఉన్నప్పటికీ రాఖీల రవాణాకు సంబంధించి ఇంకా ధరను ఖరారు చేయలేదు. ఇందుకోసం ఎంత దూరానికి ఎంత చార్జీ వసూలు చేస్తారనే దానిపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత రానుంది. అలాగే, రాఖీలతో పాటు స్వీట్ బాక్సులు, బహుమతులు ఇతర సామాగ్రిని కూడా పంపే అవకాశం ఉందని ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. కేవలం తెలంగాణ మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కు కూడా రాఖీలను పంపించనున్నారు.

## రాష్ట్రంలో అరుదైన ఖనిజ సంపద

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరుదైన ఖనిజ సంపద ఉన్నట్లు గనుల శాఖ గుర్తించింది. ప్రధానంగా సిరిసిల్ల, సిద్దిపేట్ తదితర జిల్లాలో కొత్తగా వేస్తునన కొత్తపల్లి, మనోహరరాబాద్ రైలు మార్గం తవ్వకాల్లో అరుదైన ఖనిజ సంపద బయపడడ్డాయి. సిరిసిల్ల, సిద్దిపేట్ జిల్లాలో ఖనిజ సంపద ఉననట్లు వెలుగు చూసింది. ఒక్క సిరిసిలన జిల్లాలో ఈ ఖనిజ సంపద 562.50 చదరపు కిలోమీటర్లలోను, సిద్దిపేట్ జిల్లాలో మరికొంత భాగం ఉన్నట్లు గనుల శాఖ అధికారులు నివేదిక రూపొందించారు. అందులో 15 రకాల లాంథనైడ్స్ ఉండా, స్కాండియం, వైట్రియం ఖనిజాలు ఉన్నట్లు గుర్తించారు. కిలో 312 వేల రూపాయలకు పైబా విలువ చేసే వైట్రియం ఈ ఖనిజాల్లో ప్రధానమైది కావడంతో మరింత లోతైన పరిశోధనలు చేసేందుకు గనుల శాఖ అధికారులు నిర్ణయించారు. సిద్దిపేట్ జిల్లా విఠలాపురం, సిరిసిల్లా జిల్లా తంగళ్లపల్లి మండలంలోని పెద్దలింగాపూర్, బస్వాపూర్, లక్ష్మీపూర్ గట్టల్లోనూ పరిశోధనలు చేస్తే మరింత అరుదైన ఖనిజ సంపద బయటపడే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేపట్టేందుకు కేంద్రం అనుమతి కోరింది.




కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ఆర్మీ జవాన్లే దేశానికి రియల్ హీరోలు

**సాహసోపేత నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్ మోడీ**

**ఢిల్లీ డిఫెన్స్ ఫ్రెషర్స్ డే వేడుకలో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్**

**కరీంనగర్, ప్రభాతవార్త:** సాహసోపేత నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశభక్తి విషయంలో రాజీలేని ధీరత్వం మోదీ సొంతమన్నారు. 370 ఆర్టికల్ రద్దుతో జమ్మూకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని చాటి చెప్పడమే కాకుండా ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా అని నిరూపించిన ధీరోధాత్తుడు నరేంద్రమోదీ అని కొనియాడారు. కేంద్రం తీసుకొచ్చిన అగ్ని పథ్ స్కీం ఎంతో మంచిదన్నారు. దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని రాద్ధాంతం చేసి విద్యార్థులను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూశాయన్నారు. ఈ స్కీంలో ఏమైనా ఇబ్బంది ఉంటే ప్రభుత్వం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందే తప్ప విపక్షాల వలలో పడి విద్యార్థులు మోసపోవద్దని కోరారు. ఆదివారం కరీంనగర్‌లోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని బండి సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్, ఢిల్లీ డిఫెన్స్ అకాడమి చైర్మన్ కొత్త సతీష్ రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రారంభించారు. అనంతరం బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. మీరంతా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వంటి ఉద్యోగాల కోసం డిఫెన్స్ రంగాన్ని ఎంచుకోవడం నిజంగా చాలా గ్రేట్ అన్నారు..ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో పనిచేయడమంటే దేశానికి సేవ చేయడమేనన్నారు. అంత గొప్ప అవకాశం కోసం ఎదురు చూస్తున్న మీరంతా నిజంగా దేశభక్తులే అని తెలిపారు. గత ఏడేళ్లలో ఈ అకాడమీ నుండి దాదాపు 2 వేల మంది విద్యార్థులు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఎంపికయ్యారంటే... ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ఎంతో నిబద్ధతతో, పట్టుదలతో శిక్షణనిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులను అభినందించారు.

## అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత పోస్టులు పెట్టిన నిందితుడు అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత పోస్టులు చేసిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వికారాబాద్ మోమిన్‌పేటకు చెందిన విజయ్‌కుమార్ అనే వ్యక్తి తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాలలో స్పీకర్ మాట్లాడిన వీడియోలను సేకరించారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి,కించపరిచే విధంగా పోస్టులు చేశారు. దీంతో ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ విషయంపై గతంలో అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎట్టకేలకు విజయ్‌కుమార్ అడ్రస్ తెలుసుకుని అతని వద్దకు వెళ్లారు. పోలీసులను చూసిన విజయ్‌కుమార్ పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతన్ని పట్టుకుని అరెస్ట్ చేశారు. విజయ్ కుమార్‌ను రిమాండ్‌కు తరలించారు. విజయ్‌కుమార్ ఎం దుకు స్పీకర్ టార్గెట్ చేశారు? ఈ పోస్టులు పెట్టాలని చెప్పి,వాటిని వైరల్ చేయాలన్న కీలక సూత్రదారులు ఎవరు అన్న విషయాలను సైబర్ పోలీసులు తెలుసు కుంటున్నారు.మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## డ్రాగన్ పండ్ల సాగుకు కేంద్ర ఆర్థిక సాయం

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్సహించడంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టిసారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించంది. ఈ నేపథ్యంలో ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. కాగా దీనికి సంబంధించిన మార్గదర్శకాలను సైతం విడుదల చేసింది. ఉపాధి హామీ పథకం కింద జాబ్ కారుడ కలిగి, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు ఈ ప్రోత్సాహకానికి అర్హులుగా అందులో పేర్కొంది. నీటి వసతి ఉండటంతో పాటు, పట్టా, ఆధార్, బ్యాంకు ఖాతా, జాబ్ కార్డుతో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి దరికి దరఖాస్తు చేసుకోవచ్చు.

## బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలే ఎక్కువ

**మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు**

**సేఫ్టీ మైన్స్‌పై సింగరేణి సిఎండి బలరాం**

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలే ముఖ్యమని సింగరేణి సిఎండి ఎన్ బలరాం స్పష్టం చేశారు. రక్షణ లేని ఉత్పత్తులు అవసరం లేదన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా 40 గనుల్లో ఉండే సేఫ్టీ మైన్స్ కమిటీ ప్రతినిధులతో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ అందరకూ కలిసి సురక్షిత సింగరేణిని ఆవిష్కరించే లక్ష్యంతో పనిచేస్తూ ఉత్పత్తిని సాధించాలని సూచించారు. సింగరేణి అన్ని రంగాల్లోనూ అత్యుత్తమ కంపెనీగా నిలిచినప్పటికీ ప్రమాదాల నివారణలో మాత్రం కొంత వెనుకబడటం విచారకరమన్నారు. దీనికి కారణం ఎక్కువ మానవ తప్పిదాలేనని చెప్పారు. ప్రతీ పనికి రక్షణ నిర్వహణ నిబంధనలు ఉన్నాయని, వీటిని సరిగా పట్టించుకోకపోవడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల రక్షణ కోసం ఎంత ఖర్చయినా వెనుకాడబోమని తెలిపారు. సింగరేణి ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, సౌకర్యాలు సమకూర్చుతున్నామని వెల్లడించారు. ఉద్యోగుల కొరతను తీర్చేందుకు ఇప్పటికే 1,800 పోస్టులకు నియమక ప్రక్రియ జరుగుతోందన్నారు. కార్మికుల కాలనీలను గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గనుల్లో మరింత అధునాతన ఆటోమేషన్ జరపాలని సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, డి సత్యనారా యణరదు, జి వెంకటేవ్వర్‌రెడ్డితో పాటు, సింగరేణి పరిధిలోని 40 గనులు, విభాగాలకు చెందిన రక్షణ కమిటీలు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, మైన్‌న కమిటీ సభ్యులు, ఇతర రక్షణ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## హిందూ విద్వేష ఉగ్రవాదశక్తులు రిజర్వేషన్ ఉద్యమంలో జొరబడ్డారు

**కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి**

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** బంగ్లాదేశ్ రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమంలో హిందూ విద్వేష ఉగ్రవాదశక్తులు చొరబడ్డాయని మాజీ ఎంపి, కాంగ్రెస్ నేత విజయశాంతి ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో ప్రధానమంత్రి పదవి నుంచి హసీనా తప్పుకున్న తరువాత చోటు చేసుకున్న పరిణామాలు దారుణాతిదారుణంగా ఉన్నాయని కాంగ్రెస్ నేత నటి విజయశాంతి 'ఎక్స్' వేదికపై ఆవేదన చెందారు.హిందువులు హిందువుల ఆస్తులు ఆలయాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిగాయని ఆ దాడుల వీడియోలు చూసి ఎవరైనా తల్లడిల్లే పరిస్థితి ఉందని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆమె పేర్కొన్నారు. అదే సమయంలో అక్కడ హిందువులనే కాదు అవామిలీగ్ చెందిన అనేక మంది హత్యకు గురైనారని వారి ఇళ్ళు వ్యాపారాసంస్థలు విధ్వంసంచేశారనిఆమె పేర్కొన్నారు. నటుడు, నిర్మాత, ఇద్దరు తండ్రికొడుకులు కూడా ప్రాణాలు కోల్పోయారిన గుర్తు చేశారు. పాతకక్షలు పగలు ప్రతీకారాలు తీర్చుకోవడానికి ఈ సందర్భం ఉపయోగించుకున్నారని ఆమె ఆరోపించారు.

## శాస్త్రీయ సంగీత నృత్యరీతులపై మరింత పరిశోధన జరగాలి

**రాష్ట్ర మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి**

**వైభవంగా గాంధర్వం-2 సాధనాత్ సాధ్యం జాతీయస్థాయి పత్ర సమర్పణ సదస్సు**

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 11, ప్రభాతవార్త :** మన భారతీయ సంస్కృతిలో కీలకస్థానం ఆక్రమించిన భారతీయ శాస్త్రీయ సంగీత, నృత్య కళా రీతులపై మరింతగా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్రాంత ఐఎఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. నవ్యనాటక సమితి, తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రెండురోజులపాటు జరిగిన జాతీయస్థాయి సదస్సు గాంధర్వం-2 సాధనాత్ సాధ్యంను ఆయన జ్యోతిప్రకాసనంచేసి మాట్లాడుతూ వేదకాలం నుండి నవీనయుగం వరకు మన శాస్త్రీయ కళల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించి 60మందికిపైగా రీసెర్చ్ స్కాలర్లు పత్రాలను సమర్పించడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా మన లలితకళల ఔన్న త్యాన్ని కూడా భావితరాలకు అందించాల్సిన అవసరముందని సంగీత నృత్యగురువులకు సూచించారు. అనంతరం గాంధర్వం-2 ప్రత్యేక సంచికను రమణాచారి రాష్ట్ర జనాభా లెక్కలశాఖ ఉపసంచాలకురాలు జి.వసుంధర, సదస్సు సమన్వయకర్త సుధామాల, ఇన్‌చార్జ్ డా. పి.ఇందిరాహేమ, సంస్థ అధ్యక్షుడు వి.విజయ కుమార్, పలువురు నృత్యగురువులు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం గురువులు ప్రసంగించారు. సదస్సు ముగింపుసభకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సంగీత విద్యావంసుడు వి. ఆనందమోహన్, విశిష్ట అతిథులుగా జి.వసుంధర, డా. రాధా సారంగపాణి, డా. నండూరి విద్యారణ్యస్వామి తదితరులు పాల్గొని సంస్థ తరఫున వి. ఆనందమోహన్‌ను ఘనంగా సన్మానించారు.



గాంధర్వం ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్, సుధామాల, వసుంధర, హేమ తదితరులు

## డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా పబ్‌లలో దాడులు

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు**

**ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ హెచ్చరిక**

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** హైదరాబాద్‌ను డ్రగ్స్‌ఫ్రీ కేంద్రంగా మార్చాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ కొత్త దాడులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పబ్‌లలో ముమ్మరంగా తనిఖీలు చేపడుతోంది. తాజాగా బంజారాహిల్స్‌లోని తబలారస పబ్‌పై అకస్మాత్తుగా దాడులు జరిపి స్పాట్ డ్రగ్ టెస్టులు నిర్వహించిన ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు వీటిని నిరంతరం కొనసాగిస్తామని పేర్కొంటున్నారు. హైదరాబాద్‌లోని పబ్‌లలో డ్రగ్స్ వినియోగం జరుగుతుందా ? లేదా అనే స్పష్టత కోసం పూర్తి స్థాయిలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లు నిరంతరం శ్రమిస్తున్నాయి. ఈమేరకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో పబ్‌లలో డ్రగ్స్ వినియోగిస్తున్నారనే అనుమానంతో స్పాట్ డ్రగ్ టెస్ట్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించామన్నారు.

పబ్బుల్లో ఉన్న వారిలో 20 మందికి పైగా పరీక్షలు నిర్వహించామనీ, వీరిలో డ్రగ్స్ తీసుకున్నట్లు ఎవరికీ నిర్ధారణ కాలేదన్నారు. ఇకపై హైదరాబాద్‌లో ఉన్న అన్ని పబ్‌లపై దాడులు నిర్వహిస్తామనీ, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



ఢిల్లీలో కేంద్ర సహాయమంత్రి రాందాస్ అథవాలేకు వినతిపత్రాన్ని అందించిన జి.చెన్నయ్య తదితరులు

## సుప్రీంకోర్టు తీర్పుతో రిజర్వేషన్ల విధానంలో పెరగనున్న రాజకీయ జోక్యం : చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ల వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అడ్డుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య ఢిల్లీలో కేంద్ర సామాజిక, న్యాయ శాఖ సహాయమంత్రి రాందాస్ అథవాలేకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోరాట సమితి ప్రతినిధి బృందం ఆదివారం కేంద్ర మంత్రికి వినతి పత్రాన్ని సమర్పించింది.

ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకునే అధికారం ఇవ్వడం వల్ల రిజర్వేషన్‌ల విధానంలో రాజకీయ జోక్యం పెరిగిపోతుందని తద్వారా రాజకీయ స్ఫూర్తికి భంగం వాటిల్లుతుందని వర్గీకరణను వ్యతిరేకించి, ఎస్సీ లలో ఐక్యతకు పూర్తిగా సహకరించాలని కే ంద్రమంత్రిని కోరినట్టు చెప్పారు. రిజర్వేషన్‌లను వర్గీకరించడం వల్ల ఆయా గ్రూపులలో అభివృద్ధి చెందిన కుటుంబాలకు ఉన్న కొద్దిపాటి అవకాశాలను అందిపుచ్చుకుంటాయని, ఆ గ్రూపులో అభివృద్ధికి నోచుకొని కుటుంబాలు పూర్తిగా వెనుకబాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగం లోని ఆర్టికల్ 341కి పూర్తిగా విరుద్ధమన్నారు. ఈ విషయంలో కేంద్రమంత్రి పూర్తిగా సానుకూలత వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. జి.చెన్నయ్యతోపాటు కేంద్రమంత్రిని కలిసిన వారిలో పోరాట సమితి నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపాజు రమేష్, శ్రీధర్‌రావు, మల్లు శివరామ్, విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో ఘోరప్రమాదం కారు ఢీకొని హోంగార్డు మృతి

**పారిపోతున్న డ్రైవర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగింత**

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఆగస్టు 11, ప్రభాతవార్త:** తెల్లవారుజామునే అతివేగంగా కారు నడుపుతూ రోడ్డుమూలమలుపులో అదుపుతప్పిన కారు సృష్టించిన బీభత్సంతో ఓ పాదచారి 40 మీటర్లదూరంలో ఎగిరిపడిపోయి మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో తీవ్ర ఆందోళన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గాజులరామారం సమీపం నుండి ఆదివారం ఉదయం ఆరు 15 నిమిషాలకు అతివేగంగా అదుపుతప్పిన వేగంతో రోడ్డుపై నడుపుచుకంటూ వెళుతున్న కార్మికుడు తీవ్ర ప్రమాదానికి గురై అక్కడికి అక్కడే మృతిచెందాడు. తాగిబనితుగించిన ఆరుగురు యువకులు తప్పించుకునేందుకు యత్నించారు. అయితే ఈ ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని పోలీసులు నిర్ధారించలేదు. గాజులరామారం గ్రామానికి అతిసమీపంలో ఆరుగురు యువకులు కారులో అతివేగంగా ఆదివారం ఉదయం ఆరు గంటల పదిహేను నిమిషాలకు కారుఢీకొట్టిన తీరుతో రోడ్డుపై వెళుతున్న గోపిని బలంగా ఢీకొట్టడంతోపాటు రోడ్డుపక్కనే వున్న విద్యుత్ స్థంబాన్ని అతివేగంగా ఢీకొట్టి తిరిగి సదరు కారును తీసుకుని పారిపోయేఏందుకు యత్నించినా ఐదుగురు యువకులు తమకేమీ సంబంధం లేనట్టుగా మృతిచెందిన వ్యక్తిని వదిలేసి నడుపుచుకుంటూ ఫోన్‌లో మాట్లాకుంటూ వెళ్లిపోయారు. అయితే కారునడుపుతున్న డ్రైవర్ మనీష్‌గౌడ్(20) కారు తీసుకుని తిరిగి ప్రారంభించగా స్థానికులు అతనిని పట్టుకుని పోలీసులకు అప్ప గించారు. మరణించిన వ్యక్తి బాషాగోపి గాజులరామారం జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ హౌసింగ్ కాలనీలో బ్లాక్17ఫ్లాట్ నాలుగులో నివసిస్తూ రోజుకూలీగా పనిచేస్తుంటాడు. పనికోసం ఉదయం ఇంటినుండి నడుచుకుంటూ రోడ్డుపైకి రావడం సరిగ్గా దేవేందర్‌నగర్ నుండి గాజులరామారం వైపువస్తున్న కారు అతివేగంగా ఢీకొనటంతో ఎగిరి 40 అడుగుల దూరంలో పడి అక్కడికిక్కడే మృతి చెందాడు.ప్రమాదం జరిగిన వెంటనే కారులో వున్న డ్రైవర్ మనీష్‌గౌడ్ స్థానికులకు దొరకగా మిగిలినవారు హుండాగా నడిచివెళ్లి తప్పించుకుని పారిపోయారు. ఈ మేరకు జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేశ్ ఆధ్వర్యంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ సతీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాధితులపైనే పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగం!

**శరీరంపై కమిలిన గాయాలు.. తీవ్రంగా కొట్టిన ఆనవాళ్లు..**

**మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**



**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 11, ప్రభాతవార్త:** బోనాల పలహార బండి ఊరేగింపులో భయభ్రాంతులకు గురిచేసిన రౌడీషీటర్‌ను ఏమీ చేయకుండా అడ్డకున్న వారిని పోలీసులు చిత్రహింసలకు గురిచేశారు. ఈసంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5వ తేదీన రౌడీషీటర్ బిల్లా పవన్ బోనాల సాకుతో అనుమతి లేని రూట్‌లో ఫలహార బండి ఊరేగింపు నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత నవీన్‌యాదవ్ ఇంటి ముందుకు వచ్చేసరికి బిల్లా ఓపెన్ టాప్ జీప్‌లో కూర్చుని నానా యాగీ చేశాడు.హుక్కా పీల్యుతూ కవ్వింపు చర్యలకు పాల్పడ్డాడు. దీంతో నవీన్ యాదవ్ అనుచరులు శివ,నాగేంద్ర,అనిల్‌లు జీపు డ్రైవర్ వద్దకు వెళ్లి జీపును ఇక్కడ నుంచి ముందుకుపోనివ్వాలని కోరారు. ఆ సంఘటన అనంతరం జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌లో మీ మీద ఫిర్యాదు అందిందని సమాచారం అందడంతో వీరు జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్‌కు ఈ నెల 7న వెళ్లి లొంగిపోయారు. అక్కడ నుండి వీరిని పంజగుట్ట పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్కడ నుండి పోలీసులు తమ ప్రతాపం చూపడం మొదలుపెట్టారు. ఈ ఘటనలో వీరితో పాటు మరో 20 మందిపై హత్యాయత్నం కేసునమోదు చేశామని బెదరిం చారు. అనంతరం పంజగుట్ట ఏసీపీ వీరిని చిత్రహింసలకు గురిచేశారని బాధితుల బంధువులు వాపోయారు. ఈ విషయమై బాధితులు శనివారం మీడియా ముందు జరిగిన విషయాలను వెల్లడించారు. పోలీసులు తమను ఎలా వేధించింది, థర్డ్ డిగ్రీ ప్రయోగం తో పాటు రబ్బర్ బ్యాట్‌తో ఏ విధంగా తమను చిత్రహింసలకు గురి చేశారో వివరాంచారు. గొడవలో కాంగ్రెస్ నాయకుడు నవీన్‌యాదవ్, అతని సోదరుడు వెంకట్‌యాదవ్‌ల ప్రమేయం ఉందని చెప్పాలని తమను చిత్రహింసలకు గురిచేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ నుంచి మధురానగర్ పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళి యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ వరకు తమను రోడ్డుపై నడిపిస్తూ కాలర్ పట్టుకుని ఊడ్చుకు వెళ్ళారని బాధితులు తెలిపారు. చిత్రహింసలు చేశారని నోరు తెరిస్తే గంజాయి కేసు పెడతామని పోలీసులు తమను బెదిరించారని వారు వాపోయారు. కాగా ఈ విషయమై కాంగ్రెస్ నేత నవీన్‌యాదవ్ స్పందిస్తూ పోలీసులు ప్రవర్తించిన తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**నిందితుల ఆరోపణలు అవాస్తవం.. ఎసిపి మోహన్‌కుమార్**

నిందితులు చేస్తున్న ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని పంజగుట్ట ఏసీపీ మోహన్‌కుమార్ వివరించారు.నిందితులను చిత్రహింసలకు గురి చేయాల్సిన అవసరం పోలీసులకు లేదన్నారు. వారు చేసిన ఆరోపణలు నిరాధారమైన వన్నారు. చట్ట ప్రకారం పోలీసులు చర్యలు తీసుకుంటారు తప్ప ఎవరిపై వ్యక్తిగత ద్వేషం ఉండదన్నారు.

## షూస్‌లో దాచిన కోటి రూపాయల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు

**శంషాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ బంగారం స్మగ్లర్‌ను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో యంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. షూస్‌లో బంగారాన్ని దాచి స్మగ్లింగ్‌కు పాల్పడిన వ్యక్తిని ఆదివారం కస్టమ్స్ అధికారులు అదుపులోకి తీసుకుని అతడి వద్ద కోటి ఆరు లక్షల రూపాయల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసు కున్నారు. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఈకే 528 విమానంలో ఓ ప్రయాణికుడు వచ్చాడు. ఫ్లైట్ దిగిన అనంతరం అతడు వింతగా ప్రవర్తిస్తూ నడుస్తుండడాన్ని కస్టమ్స్ అధికాలు గమనించారు. దాదాపు కిలోన్నర బంగారాన్ని షూస్‌లో దాచి నడుస్తుండడంతో అతని నడక తీరు ప్రత్యేకంగా కనిపించింది. దీంతో అనుమానం కలిగిన కస్టమ్స్ అదికారులు అతన్ని అదుపులోకి తీసుకుని క్షుణ్ణంగా తనిఖీ చేయగా కాళ్లకు దరించిన షూస్‌లో కిలోన్నర బంగారం లభించింది. నిందితుడని అదుపులోకి తీసుకుని డిఆర్ఐ అధికారులు కేసు నమోదు చేశారు.

# టిటిడిలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇవ్వండి

## ఎపి సిఎం నారా చంద్రబాబును స్వయంగా కలిసి కోరిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, తిరుమల వెంకటేశ్వర ఆలయం సహా దేవస్థానం పరిధిలోని ఆలయాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో తెలంగాణకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు సిఫారసు లేఖలు ఇచ్చినా వాటిని తిరుమల తిరుపతి దేవస్థానం పరిగణనలోకి తీసుకోలేదని, భక్తులకు దర్శనాల్లో ఇబ్బందులు ఎదురయ్యా యని వివరించారు. ఈసారి అలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా తెలంగాణ ప్రజాప్రతినిధులు (మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు) ఇచ్చే సిఫారసు లేఖలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏపీ సిఎం చంద్రబాబును ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి కలిసి ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ స్పీకర్ వినతిపై సానుకూలంగా స్పందించారని సమాచారం. తెలంగాణలో టిడిపిని బలోపేతం చేయాలని చంద్రబాబు భావిస్తున్న తరుణంలో అసెంబ్లీ స్పీకర్ నుంచి టిటిడికి సిఫారసు లేఖలు అంశంపై విజ్ఞప్తి రావడం విశేషం. టిటిడి బోర్డులో తెలంగాణ నుంచి ఇద్దరికి స్థానం లభించే అవకాశం కూడా ఉన్నది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలో ప్రభుత్వాలు మారడంతో పాటు రెండు రాష్ట్రాల మధ్య సుహృద్భావ సంబంధాలు కొనసాగుతాయని ఇద్దరు ముఖ్యమంత్రులు బహిరంగంగానే చెప్పినందుకు దర్శనాలకు రానున్న రోజుల్లో సమస్యలు ఉండవనే అభిప్రాయం నెలకొన్నది.

# కొట్టుకు పోయిన తుంగభద్ర డ్యాం 19వ గేటు



గేట్ నుండి వృథాగా డ్యాం నీరు..

- గేట్ లింక్ తెగిపోవడంతో దిగువకు వృధాగా లక్ష క్యూసెక్కుల నీరు
- అప్రమత్తమైన ఎపి ప్రభుత్వం
- మంత్రులతో మాట్లాడిన ఎపి సిఎం చంద్రబాబు
- నదీ తీర ప్రాంత మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**కోసిగి / రాయదుర్గం ఆగస్టు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు జీవనాడి, రాయలసీమకు గుండెకాయ లాంటి తుంగభద్ర డ్యాంకు గండి పడింది. తుంగభద్ర డ్యాంకు ఏర్పాటు చేసిన గేట్లలో 19వ గేట్ వరద నీటి ఉధృతికి కొట్టుకుని పోయింది.. గేట్‌కు ఉన్న లింక్ చైన్ తెగిపోవడంతో దిగువకు నదిలోకి సుమారు లక్ష క్యూసెక్కుల నీరు వృధాగా వెళ్తోంది..విషయం తెలుసుకున్న ఏపి ప్రభుత్వం వెంటనే అప్రమత్త మయింది.. దీంతో తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతాలలోని మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల ద్వారా సూచనలు చేసారు.. తుంగభద్ర డ్యాం గేట్ కొట్టుకుపోయిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే మంత్రులతో మాట్లాడి డ్యాంకు సంబంధించి గేట్ మరమ్మత్తుపనులు చేపట్టేలా చూడా లని సీఎం మంత్రులను కోరారు..గేట్ ప్రత్యా మ్నాయంకోసం రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేసేందుకు సిద్ధంగా ఉందని పయ్యావుల కేశవ్ కర్ణాటక ప్రభుత్వానికి సూచించారు.. కర్ణాటక రాష్ట్రం హోస్పెట్ వద్ద ఉన్న తుంగభద్ర డ్యామ్‌లో చైన్ లింక్ తెగిపోవడంతో డ్యాంకు ఉన్న గేట్‌లలో 19వ గేట్ కొట్టుకొని పోయింది..గేట్‌కు ఉన్న లింక్ చైన్ లాక్ సిస్టం లేకపోవడంతో ఈ గేట్ ఊడిపోయినట్లు తెలుస్తోంది..దీంతో ముందుగా 35 వేల క్యూసెక్కుల వరద నీరు వృథాగా పోయింది..అంతకంతకు పెరుగు నీరు ఉధృతి పెరిగి మధ్యాహ్నానికి సుమారు లక్ష క్యూసెక్కుల వరకు దిగువకు నీరు వెళ్లడంతో నదీ ప్రవాహక తీర ప్రాంతాలైన కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు..ముఖ్యంగా ఈ సంఘటన గురించి తెలియగానే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రులతో చర్చించారు.. రాయలసీమకు గుండెకాయలాంటి తుంగభద్ర డ్యాం గేటును సాధ్యమైనంత వరకు పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులకు సూచించారు..నదీతీర ప్రాంత ప్రజలు ఎవ్వరు కూడా ఆందోళన చెందరాదని, నదీ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు ఆయా గ్రామాల్లో దండోరా వేయించారు..ఈ డ్యాం నీటిని నమ్ముకుని లక్షలాది మంది రైతులు వివిధ పంటలను వేసుకున్నారు.. దీనిని దృష్టిలో ఉంచుకుని కొట్టుకుని పోయిన డ్యాం గేట్‌ను పునరుద్దరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.. ముఖ్యంగా తుంగభద్ర డ్యాం పురాతనమైన డ్యాం కావడంతో స్టాప్ లాక్ గేట్ అలైన్‌మెంట్ డిజైన్ లేదని, ఇది ఆంధ్రప్రదేశ్‌కు నష్టం కలిగించే అంశమని నిమ్మల రామానాయుడు తెలిపారు..నీటి వృథాను అరికట్టేందుకు అవసర మైన సహాయక సహకారం అందించి వృథాగా వెళ్తున్న నీటికి అడ్డుకట్ట వేస్తామని చెప్పారు..

**డ్యాం గేట్‌కు మరమ్మత్తులు చేపట్టిన నిపుణుల బృందం:**

కర్ణాటక రాష్ట్రంలోని హోస్పెట్ వద్ద నున్న తుంగభద్ర నది డ్యాంకు ఉన్న గేట్లలో 19వ గేట్ కొట్టుకుని పోవడంతో కిందికి నదిలోకి నీరు వృథాగా వెళ్తుండడంతో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా పరిధిలో ఉన్న నదీతీర పరివాహక ప్రాంతాలైన కౌతాళం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండలాల గ్రామాల్లోకి నీరు చేరింది.. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. కాగా అప్రమత్తమైన ఎపి ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వానికి తమవంతు సహాయం అందిస్తామని చెప్పడంతో అటు బెంగుళూరు నుండి, చెన్నై నుండి ఇంజనీరు నిపుణుల బృందంను డ్యాం వద్దకు రప్పించారు..దీంతో వారు ఆదివారం డ్యాంకు చేరుకుని కొట్టుకుని పోయిన గేట్ ప్రాంతంలోని లింక్ చైన్‌ను, గేట్‌ను మరమ్మత్తులు చేపట్టేందుకు కసరత్తులు ప్రారంభించారు.

**పరిశీలించిన కర్ణాటక డిప్యూటీ సిఎం డికె, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

కర్ణాటక రాష్ట్రంలోని తుంగశభద్ర జలాశయంలో ప్రవాహం ఎక్కువై 19వ గేటు చైన్లు తెగిపోయి శనివారం రాత్రి గేటు కొట్టుకుపోవడంతో ఆదివారం కర్ణాటక డిప్యూటి సీఎం డికే.శివకుమార్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హుటాహుటిన తుంగభద్ర జలాశయంకు చేరుకొని 19వ గేటును పరిశీలించారు. అనంతరం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విలేకర్లతో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, ఆంధ్రలోని నాలుగు జిల్లాలకు తాగు, సాగునీరు అందించే వరప్రసాదిని తుంగభద్ర రిజర్వాయరని, ఈ రిజర్వాయర్‌కు ఈ ఏడాది ముందుగానే నీరు వచ్చి జూలైలోనే డ్యాం నిండి, రైతుల్లో, ఈ ప్రాంతాల ప్రజలకు ఆనందం కలిగించిందన్నారు.

ఈ ఏడాది సాగు, తాగునీటికి ఇబ్బంది ఉండబోదని అందరూ సంతృప్తిగా ఉన్న సమయంలో 19వ గేటు శనివారం రాత్రి కొట్టుకుపోవడం బాధాకరమన్నారు. దీంతో ఒక్క గేటు ద్వారా డ్యాంలో 30వేల క్యూసెక్కుల నీరు వృథాగా క్రిందకు పోతోం దన్నారు. దీని ఒత్తిడిని తగ్గించడానికి మరిన్ని గేట్లు ఎత్తి దాదాపు 90వేల క్యూసెక్కుల నీటిని అధికారులు వదులుతున్నారన్నారు. కర్ణాటక డిప్యూటి సిఎం డికే.శివకుమార్ డ్యాంను పరిశీలించడానికి వచ్చారని వారితో కూడా మాట్లాడటం జరిగిందన్నారు.

కనీసం 64టిఎంసిల నీటిని నిలుపుకోవాలని అధికారులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. లేకపోతే 50టిఎంసిల నీటి నిలువ పడిపోయే ప్రమాదం ఉందని, సగానికి పైగ దాదాపు 60టిఎంసిల నీటిని గేటు కొట్టుకు పోవడంతో వృథాగా నీటిని వదలాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు



గేట్ లింక్‌కు మరమ్మత్తులు చేపట్టిన నిపుణల బృందం..

# కోల్‌కతాలో పిజి వైద్యవిద్యార్థిని హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

## టి జూడా అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** కోల్‌కతాలోని ఆర్‌జికర్ మెడికల్ కళాశాలకు చెందిన పిజి రెండో సంవత్సరం వైద్యవిద్యార్థిని హత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ ఘటన యావత్ దేశ వైద్యరంగాన్ని షాక్‌కు గురిచేసిందని పేర్కొంది. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కళాశాల సెమినార్ హాల్‌లో జరిగిన ఈ ఘటన వైద్యసంస్థలు, ఆసుపత్రుల్లో వైద్యులకు ఎలాంటి భద్రత లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నదని పేర్కొంది. పీజీ విద్యార్థిని హత్య ఘటనను యావత్ వైద్యవిద్యార్థి లోకం తీవ్రంగా ఖండించడంతోపాటు తీవ్రవిచారం వ్యక్తం చేస్తుందన్నారు.

దేశంలో వైద్యులు ముఖ్యంగా మహిళలపై వరుస దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం కఠినచర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నదని ఆవేదన వ్యక్తం చేసింది. కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపించి దోషులకు వెంటనే తగిన శిక్షపడేలా చూడాలనీ, వైద్యులు, ముఖ్యంగా మహిళలపై భవిష్యత్తులో ఎలాంటి దాడులు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై 24 గంటల్లోగా చర్యలు తీసుకోవాలనీ, లేనిపక్షంలో ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్‌తో కలసి జాతీయ స్థాయిలో నిరసన చేపట్టనున్నట్లు టి జుడా అసోసియేషన్ వెల్లడించింది.



రైలు ప్రమాదంలో మృతి చెందిన తండ్రి కృష్ణ, కూతుర్లు వర్షిత, వరిణి (ఫైల్)

# రైలు ఢీకొని తండ్రి, ఇద్దరు కూతుళ్ల దుర్మరణం

## గౌడవెల్లిలో దుర్ఘటన

**మేడ్చల్, ఆగస్టు 11. ప్రభాతవార్త:** కూతుర్లను కాపాడబోయిన ఓ రైల్వే ఉద్యోగి రైలు డీ కొని ఇద్దరు కూతుర్లతో పాటు అతను మృతి చెందని హృదయ విదారకమైన సంఘటన గౌడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని లింగారెడ్డిపేట్ గ్రామానికి చెందిన కృష్ణ (40) మేడ్చల్ పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో నివాసముంటూ మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామ రైల్వే స్టేషన్‌లో రైల్వే ట్రాక్ కీ మెన్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా అదివారం పిల్లలకు స్కూల్‌కు సెలవు కావడంతో తన స్వంత గ్రామమైన లింగారెడ్డిలో నిర్వహించే బోనాల పండుగకు వెళ్లడానికి గాను భార్య ఇద్దరు పిల్లలను తన పనిచేస్తున్న గౌడవెల్లి రైల్వే స్టేషన్‌కు తీసుకువచ్చాడు. పని ముగించుకున్న తర్వాత వెల్దామని వారిని స్టేషన్‌లో కూర్చోబెట్టి తన పనిలో నిమగ్నమయ్యాడు. రైల్వే ట్రాక్ కీ మెన్‌గా పని చేసే ఇతను రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ చెక్ చేస్తుండగా స్టేషన్‌లో కూర్చున్న ఇద్దరు కూతుర్లు వర్షిత, వరిణిలు తండ్రిని చూడటానికి ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్లసాగారు. ఇంతలో ఆ ట్రాక్‌పై వస్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలును వారు గమనించకుండ నడుస్తున్నారు. ఇది గమనించిన కృష్ణ తన కూతుర్లను ట్రాక్‌పై నుండి తప్పించడానికి పరిగెత్తుకుంటూ వచ్చి వారిని రక్షించే ప్రయత్నంలో వేగంగా వస్తున్న రైలు ఢీకొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. హృదయ విదాయకర సంఘటన అక్కడే ఉండి చూస్తున్న కృష్ణ భార్య కవిత ఒకే సారి షాక్‌కు గురై కుప్పకూలిపోయింది. కలిచి వేసిన ఈ సంఘటను చూసి అక్కడి వచ్చిన ప్రతి ఒక్కరు విలపించారు. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు మృతదేహాలను మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.31,532 కోట్లు పెట్టుబడులు

## దాదాపు 30,750 కొత్త ఉద్యోగాలు

## 19 కంపెనీలతో సంప్రదింపులు, ఒప్పందాలు

## విజయవంతంగా ముగిసిన రేవంత్ అమెరికా పర్యటన

## దక్షిణ కొరియాకు బయలుదేరిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది, తెలంగాణ పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ.31,532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్శించింది. అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్‌లో 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన లభించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి.

దీంతో రాష్ట్రంలో 30,750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రభుత్వ అధికారుల బృందం ఈనెల 3వ తేదీన అమెరికా పర్యటనకు బయల్దేరింది. సిఎం సారథ్యంలోని రాష్ట్రప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా బిజినెస్ మీటింగ్, మూడు రౌండ్ టేబుల్ల మీటింగ్‌లలో పాల్గొన్నారు. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, లైఫ్‌సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటి ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి. ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కాగ్నిజెంట్, చార్లెస్ స్క్వాబ్, ఆర్సీసియం కార్నింగ్, ఆమ్జెన్, జోయిటిస్, హెచ్‌సిఏ హెల్త్ కేర్, వివింట్ ఫార్మా, థర్మోఫిసర్, ఆరమ్ ఈక్విటీ, ట్రైజిన్ టెక్నాలజీస్, మోనార్క్ ట్రాక్టర్ కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పుకోదగ్గ మైలురాయిగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా సిఎం బృందం ఈ పర్యటనలో యాపిల్, గూగుల్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలతో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది. శనివారం అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని దక్షిణ కొరియాకు బయలుదేరి వెళ్లారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ బృందం అమెరికా పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు, చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలను అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించిందని అన్నారు. తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు తరలిరావటం శుభసూచకమని అన్నారు. అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి తెలంగాణను సరికొత్తగా పరిచయం చేయగలిగామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం అందించే సహకారాన్ని చాటిచెప్పేందుకు ఈ పర్యటన సత్ఫలితాలను అందించిందని అభిప్రాయపడ్డారు. దీని ప్రభావంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.



ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

# ప్రతి ఇంటిపై 'తిరంగా జెండా'

## బైక్ ర్యాలీని ప్రారంభించిన కేంద్ర మంత్రికిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 11, ప్రభాతవార్త:** దేశ సమైక్యత సమగ్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని రామ్‌నగర్ చౌరస్తాలో భారతమాతచిత్రపటానికి పూజలు నిర్వహించి తిరంగ బైక్ ర్యాలీని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. జాతీయ సమైక్యతను పెంపొందించే దిశగా ప్రతి ఇంటిపై తిరంగా జాతీయ పతాకం ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన స్ఫూర్తితోనే మూడేళ్ళుగా 26కోట్ల మంది ప్రజలు ఇంటిపైన జాతీయ పతాకాలను ఎగురవేశారని గుర్తు చేశారు. జాతీయ సమైక్యత కోసం ప్రధాని ఇచ్చిన ఈ పిలుపును ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. నేటి యువతరం కొత్త తరానికి స్వాతంత్ర్య చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో తెలుగు ప్రజలందరు జాతీయ పతాకాలను ఎగురవేయాలని, 15న దేశవ్యాప్తంగా జరిగే జాతీయ పండుగను అత్యంత ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపిమహాంకాళి జిల్లా అధ్యక్షుడు సుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, యువమోర్చ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైలెక్కాంటే భయం! భయం!

## పెరుగుతున్న చోరీలపై ప్రయాణికుల ఆందోళన

## తాజాగా చెన్నై ఎక్స్‌ప్రెస్, నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో కలకలం సృష్టించిన దొంగతనాలు

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** రైళ్లలో జరుగుతున్న దోపిడీలపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సుదూర ప్రాంతాలకు సురక్షితంగా వెళ్లవచ్చనే ఉద్దేశంతో రైళ్లలో ప్రయాణిస్తుంటే, దోపిడీ దొంగల బెడద ఎక్కువైందంటున్నారు ప్రయాణికులు. రిజర్వేషన్ లేని ప్రయాణికుల్లో కొందరు దొంగలు కలిసిపోయి అర్ధరాత్రుళ్లు చైన్ లాగి బోగీలు మారుతున్నట్లు చెప్పారు. ఆదమరిచి నిద్రిస్తున్న సమయంలో బోగీల్లోకి అగంతకులు చొరబడుతున్నారనీ, వారి భయంతో ప్రశాంతంగా నిద్ర పోలేకపోతున్నామంటున్నారు. తాజాగా చెన్నై ఎక్స్‌ప్రెస్, లింగంపల్లి వచ్చే నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీ దొంగులు కలకలం సృష్టించారు. రైల్లో దొంగలు చొరబడినట్లు సికిందరాబాద్ పోలీసులకు తాజాగా ఫిర్యాదు చేశారు చెన్నై ఎక్స్‌ప్రెస్‌లోని కొందరు ప్రయాణికులు. వివరాల్లోకి వెళ్తే, పల్నాడు జిల్లా తుమ్మల చెఱువు రైల్వేస్టేషన్ వద్ద దోపిడీ దొంగులు చెన్నై ఎక్స్‌ప్రెస్ చైన్‌లాగి మరీ దోపిడీకి పాల్పడ్డారు. రైల్లోకి చొరబడి రిజర్వేషన్ బోగీలైన బీ5, ఎస్10, ఎస్13 బోగీల్లో నిద్రిస్తున్న ముగ్గురు మహిళల మెడలోంచి గొలుసులు తెంచారు. ప్రయాణికుల అరుపులు విని అప్రమత్తమైన ఆర్‌పీఎఫ్ పోలీసుల బృందం హుటాహుటీన అక్కడకి రావడంతో, దుండుగలు పరారయ్యారు. ఈ క్రమంలో రైలు సికింద్రాబాద్ చేరుకున్న వెంటనే గొలుసులు పోగొట్టుకున్న బాధితురాళ్ళు రైల్వేపోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ ఘటన మరువక ముందే, మరో దొంగల ముఠా, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్లతో దాడి చేశారు. తొలుత రైలు చైన్ లాగిన దుండుగలు లోపలికెళ్లేందుకు ప్రయత్నించగా, కోచ్ తలుపులు, కిటికీలు కూడా మూసి ఉండడంతో వారిది విఫల యత్నమే అయ్యింది. దొంగలను గమనించిన ఒక ప్రయాణికురాలు కేకలు వేయడంతో రైల్వే పోలీసులు అప్రమత్తమయ్యారు. దాంతో పారిపోతున్న దొంగలు ఆర్‌పీఎఫ్ సిబ్బందిపైనా, ప్రయాణికులపైనా రాళ్లు రువ్వారు. ఈ దాడిలో ఎవరికీ ఎటువంటి గాయాలు అవ్వనట్లు తెలుస్తోంది. రైలు నర్సాపూర్ నుంచి లింగంపల్లి వెళ్తుండగా నడికుడి రైల్వేస్టేషన్‌లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. వరుసగా రెండు సార్లు చోరీ ఘటనలు జరగడంతో రైల్వేశాఖ దీనిపై దృష్టి సారించాలని, తగు భద్రతా ఏర్పాట్లు చేయాలని పలువురు ప్రయాణికులు రైల్వే పోలీసులను కోరుతున్నారు.

# బెహ్రాయిన్ జైలులో చిక్కుకున్న తెలంగాణ వాసి


## నర్సయ్యను భారత్‌కు రప్పించేలా చొరవ చూపండి

## విదేశాంగ మంత్రి జైశంకర్‌కు కెటిఆర్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11:** బెహ్రాయిన్ జైల్‌లో చిక్కుకుపోయిన సిరిసిల్ల వాసి మానువాడ నర్సయ్యకు అండగా ఉంటామని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన 62 ఏళ్ల నర్సయ్యను వెంటనే స్వదేశానికి రప్పించాలని కోరుతూ విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌కు కెటిఆర్ లేఖ రాశారు. చాలా ఏళ్లుగా ఆచూకీ లేకుండా పోయిన నర్సయ్య బెహ్రాయిన్‌లోని జైల్‌లో పాస్‌పోర్ట్ సమస్యలతో చిక్కుకున్నారని లేఖలో పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన నర్సయ్య బతుకుదెరువు కోసం 1996 బెహ్రాయిన్ వెళ్లి అక్కడి 'ది అరబ్ ఇంజినీరింగ్ అండ్ కాంట్రాక్టింగ్' కంపెనీలో మూడేళ్ల పాటు తాపీ మేస్త్రీగా పనిచేశారు. 1999లో ఆగస్టులో వర్క్ పర్మిట్ ముగిసినప్పటికీ అతడు అక్కడే పనిచేస్తున్నాడు., ఆయన పాస్‌పోర్టు గడువు 2001న ముగియడంతో బహ్రెయిన్‌లోని ఇండియన్ ఎంబసీ రెన్యూవల్ చేసింది. ప్రస్తుతం ఆ పాస్‌పోర్టు గడువు తేదీ కూడా ముగిసింది.

కొద్దిరోజులకే నర్సయ్య పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నాడు. వర్క్‌పర్మిట్, పాస్‌పోర్టు లేకపోవడంతో అక్రమంగా తమ దేశంలో ఉంటున్నాడని అతడిని బహ్రెయిన్ పోలీసులు అరెస్ట్ చేసి జైల్‌లో ఉంచారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో కెటిఆర్ స్పందిస్తూ నర్సయ్యను వెంటనే దేశానికి రప్పించాలని కోరుతూ విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌కు లేఖ రాశారు. నర్సయ్యను భారత్‌కు రప్పించాలని అతని భార్య లక్ష్మి, కూతుళ్లు సోన, అపర్ణ, కుమారుడు బాబు కోరుతున్నారని కెటిఆర్ లేఖలో తెలిపారు.

నర్సయ్యకు తాత్కాలిక పాస్‌పోర్ట్‌ను ఇచ్చే విషయంలో విదేశాంగ శాఖ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక పాస్‌పోర్ట్‌ను జారీ చేస్తే బెహ్రాయిన్ ప్రభుత్వం అతన్ని డిపోర్ట్ చేసి తిరిగి భారత్‌కు పంపించే అవకాశం ఉందని కెటిఆర్ తెలిపారు. అతడిని భారత్‌కు రప్పించేందుకు అన్ని విధాలుగా తమ పార్టీ సహకారం ఉంటుందని ధైర్యం చెప్పారు. బెహ్రాయిన్‌లోని బిఆర్‌ఎస్ పార్టీ ఎన్‌ఆర్‌ఐ విభాగం నర్సయ్య విడుదలకు సహకరించాలని సూచించారు.



ఆదివారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ సిఎం భట్టి దంపతులు

# అధిక ధరలకు ఎరువుల విక్రయాలు

## ఇన్‌వాయిస్, ఒ-ఫామ్ లేకుండానే అక్రమ రవాణా

## అధికారులు, డీలర్లు, రిటైలర్ల కుమ్మక్కు!

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో రైతులకు ఎరువులు పెద్ద సమస్యగా తయారైంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మెదక్, గద్వాల, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం, వనపర్తి, ఆసిఫాబాద్, నల్లగొండ, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఎరువులను బ్లాక్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు వ్యవసాయ అధికారులు, డీలర్లు, రిటైలర్లు కుమ్మక్కు కావడంతో ఎరువుల బ్లాక్ మార్కెట్ దందా సాగుతోంది. ప్రధానంగా యూరియా, పొటాష్, డీఏపీ, నైట్రేట్ వంటి ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఎరువులు అందుబాటులో లేక వాటి కోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఈ ఎరువుల బ్లాక్ మార్కెట్ దందాలో ఎరువుల కోసం సహకార సంఘాలు ప్రైవేటు షాపుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు డీలర్లు బ్లాక్ చేస్తున్న ఎరువులను అధిక ధరలకు అమ్ముతూ దోచుకుంటున్నారని పలువురు చెబుతున్నారు. డీఏపీ (డ్రై అమ్మోనియం ఫాస్ఫేట్) ఎరువులు బస్తా 1,222 రూపాయలకు ఇవ్వాల్సి ఉండగా, 1,500 నుండి 1,600 రూపాయలకు అమ్ముతున్నారు. యూరియా 50 కిలోల బస్తా 276 రూపాయలకు అమ్మాల్సి ఉండగా, డిమాండ్ ఏర్పడినప్పుడు కొందరు రిటైలర్లు బ్లాక్ చేసి 350 నుండి 400 రూపాయల వరకూ అమ్ముతున్నారు.

# 'మిస్టర్ బచ్చన్' ధమాకా ప్లస్‌లా ఉంటుంది

## ప్రొడ్యూసర్ టి.జి.విశ్వప్రసాద్



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియాల్ ఎలిమెంట్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇందులో రవితేజకు జోడిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. మిస్టర్ బచ్చన్ 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**రవితేజ, మీ కాంబినేషన్‌లో ఇది మూడో సినిమా. ధమాకా రేంజ్‌లో సక్సెస్ అవుతుందని భావిస్తున్నారా?**

రవితేజతో సిరిస్ ఆఫ్ మూవీస్ చేస్తాం. హరీష్ శంకర్‌తో కొంతకాలంగా ట్రావెల్ అవుతున్నాం. రవితేజ, హరీష్‌లది వెరీ క్రేజీ కాంబినేషన్. ఇందులో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఎంటర్‌ట్మెన్మెంట్, మాస్, యాక్షన్ ఎపిసోడ్స్ పరంగా మిస్టర్ బచ్చన్ ధమాకా ప్లస్‌లా వుంటుంది. ఇది కంప్లీట్ మాస్ ఎంటర్‌టైనర్‌మూవీ.

**ఆగస్టు 15కి రావాలని ముందే అనుకున్నారా?**

సినిమా స్టార్ట్ చేసినప్పుడు, జూన్‌లోగా పూర్తి చేయాలని ప్లాన్ రిలీజ్ డేట్ అన్నది షెడ్యూల్ ప్రకారం ప్లాన్ ఇవ్వాలని అనుకున్నాం. ఒరిజనల్‌గా ఆగస్టు 9 రిలీజ్ డేట్ అనుకున్నాం. అయితే సాంగ్స్ పూర్తికాకపోవడంతో మొదట్లో డేట్ ఇవ్వలేదు. పుష్పస్లాట్ క్లియర్ అవ్వడంతో ఆగస్టు 15ది బెస్ట్ అని డేట్ ఇవ్వడం జరిగింది.

**మిస్టర్ బచ్చన్ మీరు అనుకున్న బడ్జెట్‌లో అయ్యిందా?**

రవితేజ, హరిష్‌శంకర్ క్రేజీ కాంబినేషన్‌లో వచ్చే సినిమా ఎంత గ్రాండ్‌గా వుండాలో అంత గ్రాండ్‌గా తీశాం. మేము అనుకున్న బడ్జెట్ అయ్యింది.

**రవితేజగారితో మరో సినిమా చేసే ప్లాన్ ఉందా?**

ఒక నెంబర్ అంటూ అనుకోలేదు. రవితేజాతో కంటిన్యూగా వర్క్ చేస్తూనే ఉంటాను.

**మీరు వందసినిమాల టార్గెట్ ఒక ఫ్యాక్టరీ మోడల్ మొదలు పెట్టారు కదా కానీ ఇప్పుడు మార్కెట్ కండీషన్స్ డిఫరెంట్‌గా వున్నాయి. ఈ విషయాలో స్లో అయ్యిందా?**

లేదండీ. ఇప్పుడు మా నుంచి 15 సినిమాలు రిలీజ్ రెడీగా వున్నాయి. వచ్చే ఏడాది కూడా మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే దాదాపు పది సినిమాలు రిలీజ్‌కు వస్తున్నాయి.అలా నెక్స్‌టూ, త్రీ ఇయర్స్ ఈ లైనప్‌లో వుంటుంది.

**రన్నింగ్‌లో వున్న ప్రాజెక్ట్స్ గురించి?**

జీ2, మిరాయ్, రాజాసాబ్, సన్నిడియోల్‌లో హిందీ మూవీ జరుగుతున్నాయి. కన్నడలో గణేశ్ అనే యాక్టర్‌తో 50కోట్ల స్పాన్ మూవీ చేస్తున్నాం. ఇంకో మూడు కన్నడ సినిమాలు వున్నాయి. తెలుగులో నాలుగైదు సినిమాలు వున్నాయి.విశ్వక్‌సేన్, అనుదీప్ మూవీ,దీంతోపాటు ఈ ఏడాది ఇంకొన్ని ప్రాజెక్ట్ వున్నాయి. ఇవి కాకుండా యూఎస్‌లో రెండు ప్రాజెక్ట్, విశ్వం,శ్వాగ్ రిలీజ్‌కు రెడీగా వున్నాయి.ఓటీటీ రిలీజ్ ఓ ఐదు సినిమాలున్నాయి.

**రాజాసాబ్ షూటింగ్ ఎంతవరకు వచ్చింది?**

50 శాతం పూర్తయింది. ఈ ఇయర్‌లోగా పూర్తయి పోతుంది.




**విజయవంతమైన** చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్ నుంచి రాబోతున్న లేటెస్ట్ మూవీ 'ఆయ్'. మ్యాడ్ చిత్రంలో మెప్పించిన డైనమిక్ యంగ్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటించారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్, విద్యాకొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆగస్టు 15న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హీరో నార్నే నితిన్ మీడియాతో 'ఆయ్' సినిమా విశేషాలను తెలియజేశారు.

- సినిమాకు ముందుగా 'ఆయ్' అనే టైటిల్‌ను అనుకోలేదు. అరవింద్ ఆలోచనతోనే ఈ టైటిల్ పెట్టాం. అందుకు కారణం .. గోదావరి స్లాంగ్‌లో ఆయ్ అనే పదాన్ని కామన్‌గా వాడుతుంటాం. అలాగే సినిమాలోని పలు సందర్భాల్లో ఈ పదాన్నివాడటాన్ని చూడొచ్చు. కాబట్టి టైటిల్‌ను 'ఆయ్' అని పిక్స్ చేశాం.

## 'ఆయ్' ట్రైలర్ ఎన్టీఆర్‌కి బాగా నచ్చింది..

- సినిమా ఫుల్ ఫన్ ఉంటుంది. కాబట్టి పోస్టర్స్‌లో అంతా ఫన్ బాత్ అనే పెట్టాం. ఇది డైరెక్టర్‌గారి ఆలోచన. సినిమా విడుదలైన రోజు ఆ విషయం స్పష్టంగా అందరికీ అర్థమవుతుంది.
- ఆగస్టు 15న చాలా సినిమాలు రిలీజ్‌లున్నాయి. మాకుండాల్సిన ఆడియెన్స్ మాకున్నారని అనుకుంటున్నాం. మంచి ఫన్ ఉన్న గోదావరి బ్యాక్ డ్రాప్ మూవీ వచ్చి చాలాకాలమైంది.కచ్చితంగా ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాం.
- చిన్నప్పటి నుంచి నాకున్న గోదావరి ఫ్రెండ్స్‌తో మాట్లాడటం, వాళ్ల మాట్లాడేటప్పుడు వినటం చేశాను. కాబట్టి 'ఆయ్' మూవీ స్లాంగ్ మాట్లాడేటప్పుడు నాకేమి ఇబ్బంది అనిపించలేదు.
- దర్శకుడు అంజి కె. మణిపుత్రం అమలాపురం కుర్రాడు.ఆయనకు ఫ్రస్టేషన్స్,లైఫ్‌లో ఆయన చూసినవన్నీ కలిపి చేసిన సినిమానే 'ఆయ్'.డైరెక్టర్ ఎవరితోనైనా ఇట్టే కలిసిపోయే వ్యక్తి సెట్స్‌లో అందరితో ఫ్రెండ్లీగా ఉంటారు.
- మ్యాడ్ మూవీ కథకు తగ్గట్టుగా బిహేవ్ చేశాను. 'ఆయ్' సినిమా కథకు తగ్గట్టు యాక్ట్ చేశాను.
- అంకిత్ కొయ్య, కసిరెడ్డితో 'ఆయ్' సినిమా సంబంధించిన జర్నీ చాలా బావుంది. బాగా డిస్కషన్ చేసుకుని చేస్తే బావుంటుందని సలహాతీసుకుని నటించాం.
- డెబ్యూ డైరెక్టర్ తోనూ సినిమా తీయాలని ఏం అనుకోవడంలేదు. కథ నచ్చితే సినిమాలు చేస్తున్నారు. మ్యూజిక్ గురించి చెప్పాలంటే రామ్ మిర్యాల మూడు పాటలకు సంగీతాన్నిస్తే.. అజయ్ అరసాడ రెండు పాటలకు మ్యూజిక్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు. మ్యూజిక్ సినిమా సక్సెస్‌లో చాలా కీలకపాత్ర పోషిస్తుంది.

## 'సరిపోదా శనివారం' ట్రైలర్ 13న రిలీజ్



**నేచురల్ స్టార్** నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. పోస్టర్లు గ్లింప్స్, సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్‌గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే సినిమాలోని ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేస్తూ రిలీజ్ పోస్టర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా సరిపోదా శనివారం మేకర్స్ ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ట్రైలర్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఆగస్టు 13న 'సరిపోదా శనివారం' ట్రైలర్ విడుదల చేయనున్నారు. ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు.ఈ పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్ అడ్వెంచర్‌కు జేక్స్ బిజోయ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. కార్తీక్ శ్రీనివాస్ ఎడిటర్. ఆగస్టు 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.



## 'రహస్యం ఇదం జగత్' రిలీజ్ డేట్ గ్లింప్స్

**కొత్తదనంతో** కూడిన చిత్రాలను, వైవిధ్యమైన కథలను మన తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ఎప్పుడూ సిద్ధంగా వుంటారు. ఇక వాళ్లలో ఆసక్తిని కలిగించే సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్ అంటే అందునా మన పురాణాలు, ఇతిహాసాలు గురించి ఏదైనా అంశంతో రూపొందిన చిత్రమంటే ఎంతో ఆసక్తితో చూస్తారు. సరిగ్గా అలాంటి జానర్‌లోనే రాబోతున్న చిత్రం రహస్య ఇదం జగత్. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్ర 'రహస్యం ఇదం జగత్'. సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమలన ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డేట్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. నవంబరు 8న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లుగా ఈ గ్లింప్స్‌లో ప్రకటించారు. కాగా ఈగ్లింప్స్‌ను చూస్తుంటే .. మన పురాణాలు, ఇతిహాసాల్లోనే ఆసక్తికరమైన పాయింట్‌ను తీసుకొని ఈ చిత్రం రూపొందించి నట్లుగా తెలుస్తుంది. ముఖ్యంగా మన శ్రీచక్రం గురించి చెబుతున్న పాయింట్ అందరికీ గూజ్ బంప్స్ తీసుకొచ్చే విధంగా వుంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని ఈ గ్లింప్స్ చూస్తుంటే అర్థమౌతుంది



దక్షా నగార్కర్

## గ్రాండ్‌గా 'నేను - కీర్తన' ప్రీ-రిలీజ్ ఈవెంట్



**చిమటా రమేష్ బాబు** హీరోగా, స్వీయ దర్శకత్వంలో రూపొందిన 'నేను - కీర్తన' చిత్రం ప్రీ రిలీజ్, ట్రైలర్ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో అత్యంత ఘనంగా జరిగింది. చిత్ర యూనిట్‌తో పాటు.. ఈ వేడుకలో ప్రముఖ నిర్మాత డి.ఎస్.రావు, ప్రముఖ మహిళామణులు శోభారాణి, పద్మినీ, నాగులపల్లి గిడుగు కాంతికృష్ణ, వాసిరెడ్డి స్పందన పాల్గొని, 'నేను - కీర్తన' చిత్రం చిమటా రమేష్‌బాబుకు హీరోగా తిరుగులేని పునాది వేయాలని అభిలషించారు. ట్రైలర్‌లో సక్సెస్ కళ పుష్కలంగా కనిపిస్తోందని, ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకు వస్తున్న 'నేను - కీర్తన' ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్‌బాబును దర్శకుడిగా పరిచయం చేస్తూ.. చిమటా రమేష్ బాబు' రిషిత- మేఘన హీరోయిన్లుగా చిమటా జ్యోతిర్మయి సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన 'నేను - కీర్తన' చిత్రాన్ని ఈనెల 30న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.హీరో కమ్ డైరెక్టర్ రమేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'నేను - కీర్తన' చిత్ర రూప కల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన సోదరి జ్యోతిర్మయి, తన జీవిత భాగస్వామి లక్ష్మి కుమారిల సపోర్ట్ లేకుంటే.. 'నేను - కీర్తన' ఇంత అద్భుతంగా వచ్చేది కాదని పేర్కొన్నారు. 'నేను - కీర్తన' పైసా వసూల్ ఎంటర్టైనర్ అని చిత్ర సమర్పకు రాలు చిమటా జ్యోతిర్మయి పేర్కొన్నారు, మల్టీ జోనర్ ఫిల్మ్‌గా రూపొందిన 'నేను - కీర్తన' విజయం సాధిస్తుందని నిర్మాత చిమటా లక్ష్మి కుమారి వ్యక్తం చేశారు.

## 'కమిటీ కుర్రోళ్లు' సక్సెస్ మీట్

**నిహారిక కొణిదెల** సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. ఈ చిత్రాన్ని ఆగస్టు 9న విడుదలైంది. ఈ చిత్రానికి అద్భుతమైన ఆదరణ దక్కింది. ఇంత భారీ విజయాన్ని ఆడియెన్స్ అందించడతో శనివారం నాడు సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. నిహారిక మాట్లాడుతూ 'మా చిత్రాన్ని ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్. మా చిత్రాన్ని రమేష్ భుజానికెత్తుకుని నడిపించారు. పెట్టిన ప్రతీ పైసా తెరపై కనిపిస్తుందని అంతా అంటున్నారు. వంశీ మా అందరినీ నమ్మి సినిమాను రిలీజ్ చేసినందుకు థాంక్స్. అంకిత్‌కొయ్య కథవినమని అన్నారు. వంశీ కథను వినాలనుకున్నదే దిబెస్ట్ నిర్ణయం. నాకంటే ఎక్కువగా అంకిత్, రమేష్ ఈ కథను నమ్మారు. మాతోపాటు సపోర్టుగా నిలిచిన అంకిత్ థాంక్స్. మంచి చిత్రాన్ని తీస్తే సరిపోదు. అది జనాలవరకువెళ్లాలి. అలా జనాల వరకు తీసుకెళ్లిన మీడియాకు థాంక్స్. ఇది పీపుల్స్ మూవీ అయింది. ఈ మూవీని ఎవరైన తక్కువ చేసి మాట్లాడితే జనాలే కౌంటర్లు ఇస్తున్నారు. మంచి చిత్రాన్ని తీసినందుకు గర్వంగా ఉందని అన్నారు.

నిర్మాత జయ అడపాక మాట్లాడుతూ, మా కమిటీ కుర్రోళ్లు చిత్రానికి మీడియా ముందు నుంచి సపోర్ట్‌గానే ఉంటోంది. మంచి కంటెంట్‌తో ముందుకు వస్తే ఆదరిస్తామని తెలుగు ఆడియెన్స్ మళ్లీ నిరూపించార. సినిమాను హిట్ చేసిన ప్రతీ ఒక్కరికి థాంక్స్. టీంకు కాంగ్రాట్స్ అన్నారు.

దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ, మా చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నాలుగేళ్ల క్రితం ఈ ప్రయాణం మొదలైంది. సక్సెస్ అనే పదం వినడానికి మూడున్నరేళ్లు పట్టింది. కమిటీ కుర్రోళ్లు సినిమాను ఆడియెన్స్ ముందుకు తీసుకురావడానికి నిహారిక, పద్మజలే కారణం. నిహారిక చాలా స్ట్రాంగ్ ఉమెన్ సినిమాను నిర్మించేందుకు చాలా మంది భయపడ్డారు. కానీ నిహారిక ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన నా ఫ్యామిలీ,బ్రదర్స్ థాంక్స్. దీపక్ సరోజ్, అంకిత్ కొయ్యాలకు థాంక్స్. కమిట్మెంట్ ఉన్న టీమ్ దొరికినందుకు ఎంతో అదృష్టవంతుడ్ని. నేను రాసుకున్నదానికంటే చాలా ఎక్కువ చూపించారు రాజు ఆయన కెమెరా పనితనం,ఫ్రేమింగ్,లైటింగ్ అద్భుతంగా వచ్చింది. జేడీ మాస్టర్ చివరగా టీంలో వచ్చినా పాటల్ని అద్భుతంగా కంపోజ్ చేశారు. విజయ్‌మాస్టర్ ఫైట్స్, ఇంటర్వెల్ బ్లాక్ గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటున్నారు. సుభాష్ కొండ్రావ్ రైటింగ్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.ప్రణయ్ నయని, విష్ణుప్రొడక్షన్ డిజైనింగ్ వల్లే మూడు జనరేషన్‌ని తెరపై చూపించాం.నా డైరెక్షన్ టీంకు థాంక్స్ వాళ్లంతా చాలా కష్టపడ్డారు. అనుదీప్ పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. ప్రతి ఒక్క ఆర్టిస్ అద్భుతంగా నటించాడని చెబుతున్నారంటే నాకు ఎంతో ఆనందమేసింది. ప్రతి ఒక్కపాత్రకు ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారు.మూడెళ్లపాటు వీళ్లతో ఉన్నాను వాళ్ల కష్టానికి తగ్గ ఫలితం లభించింది. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేష్ లేకపోతే ఈ సినిమా ఇలా వచ్చేది కాదు. సినిమా తీయడం గొప్పకాదు. మమ్మల్ని నమ్మి ఎంకరైజ్ చేసిన ఇంత డబ్బు పెట్టిన నిర్మాతలకు థాంక్స్ అని అన్నారు.

అంకిత్ కొయ్యమాట్లాడుతూ, 'కమిటీ కుర్రోళ్లు' మూడేళ్ల క్రితం మొదలైంది. కథ విన్న వెంటనే నాకు తెలిసిన నిర్మాత వద్దకు తీసుకెళ్లాను అలా తిరిగి తిరిగి నిహారిక వద్దకు వచ్చింది. ఈ చిత్రం మీద నమ్మకం కంటే భయం ఎక్కువగా ఉండేది. ఒకవేళ సక్సెస్ కాకపోయి ఉంటే ఇలాంటి ప్రయోగం ఎవ్వరూ చేయకపోయేవాళ్లు. సినిమా ముందుకు తీసుకొచ్చిన వంశీకి థాంక్స్. ఈ మూవీటీంని చూస్తుంటే గర్వంగా వుంది అని అన్నారు.



## 12న 'కంగువ' ట్రైలర్ రిలీజ్



**స్టార్ హీరో** సూర్య నటిస్తున్న ప్రెస్టీజియన్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రమేఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్‌రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న దసరా పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్‌డేట్ అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ నెల 12వ తేదీన 'కంగువ' ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నట్లుగా ప్రకటించారు.

'కంగువ' నుంచి ఇప్పటి దాకా రిలీజ్ చేసిన సిసిల్ టీజర్, పోస్టర్స్, ఫైర్ సాంగ్ సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. ట్రైలర్ పై కూడా హ్యూజ్ ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటిదాకాతెరపైకి రాని ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది సినిమా.పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు.

# ఫోన్‌తో గొడవలా..



**ప్రస్తుతం ఫోన్ అందరి జీవితంలో భాగమైపోయింది. దీని మాయలో పడి చుట్టూ ఉన్నవాళ్లని పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య గొడవలకు కారణం మొబైలే అంటున్నారు నిపుణులు.అవేంటో చూసేద్దాం..**

వివాహబంధాలు బలహీన పడడానికి సోషల్ మీడియా, సాంకేతికత చాలా వరకూ కారణం అవుతున్నాయి. రోజులో సగంపైనే ఫోన్‌లో వీడియోలు చూడటం, చిన్న విషయాలకు మెసేజ్, మెయిల్ రూపంలో సమాధానం ఇచ్చుకోవడం వల్ల ఇద్దరిమధ్యా కమ్యూనికేషన్ తగ్గుతుంది. తిరిగి అడిగినదానికి అనాసక్తిగా సమాధానాలు చెబితే కోపాలు తలెత్తుతాయి. భాగస్వామితో సంభాషించేట ప్పుడు ఫోన్‌ను దూరంగా ఉంచండి. ఇది ఇద్దరిలో సఖ్యతను పెంచుతుంది. సోషల్ మీడియాలో ఇతరులతో పరిచయాలు పెంచుకుంటే అది భాగస్వామిలో అసూయకీ, అపనమ్మకానికీ దారితీస్తుంది. ఫలితంగా సంబంధాలూ దెబ్బతింటాయి. కాబట్టి ఇద్దరి మధ్య అపార్థాలు రావద్దు అంటే మీ పరిచయాలు గురించి మీ భాగస్వామితో చెప్పండి. దాంతో మీ దాంపత్యం దృఢంగా మారుతుంది. వారాంతంలో కుటుంబంతో సమయం గడపకుండా ఫోన్ చూస్తుండడం వల్ల ఇద్దరి మధ్య ప్రేమ తగ్గుతూ పోతుంది. సెలవురోజు అయినా కాస్త భాగస్వామితో బయటకు వెళ్లడం కలిసి భోజనం చేయడం వంటివి మీ బంధాన్ని ఆరోగ్యంగా ఉంచు తాయి.

# బొప్పాయితో మెరిసే చర్మం!

ఫేషియల్ అంటే మనలో చాలామందికిపార్లరే గుర్తొస్తుంది. కానీ ఆ అవసరం లేకుండా ఇంట్లో లభించే పదార్థాలు, పండ్లతోనే స్వయంగా



షేషియల్ చేసుకొని అందంగా మెరిసిపోవచ్చంటున్నారు నిపుణులు. అలాంటిదే బొప్పాయితో చేసుకొనే ఈ షేషియల్.

**మసాజ్ ఇలా! ...**
బాగా పండిన బొప్పాయిపై తొక్క తీసేసి.. ముక్కలుగా కట్ చేయాలి. వీటిని మిర్సీలో వేసి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ గుజ్జును ముఖానికి, మెడకు పట్టించి.. గుండ్రంగా రుద్దుతూ మర్దన చేసుకోవాలి. ఇలా దాదాపు 20 నుంచి 30 నిమిసాల వరకు మృదువుగా మసాజ్ చేసుకుంటూ ఉండాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. కావాలనుకుంటే ఈ బొప్పాయి పేస్ట్‌కు టీస్పూన్ చొప్పున కలబంద గుజ్జు, తేనె కలుపుకోవచ్చు.

**.. మేని మెరుపుకి...**
ఇలా బొప్పాయితో చేసుకొనే ఫేషియల్ గోల్డెన్ ఫేషియల్ చేసుకున్నంత ఫలితాన్నిస్తుం దంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ముఖం మీద ఉంటే ట్యాన్ కూడా తగ్గుముఖం పడుతుంది. ఇలా వారానికి ఒకటి లేదా రెండుసార్లు చేయడం వల్ల ప్రకాశవంతమైన చర్మం మన సొంతమవు తుంది.

# నల్ల మచ్చలు పోగొట్టాలంటే..

అందంగా కనిపించాలని ముఖానికి మేకప్ వేస్తుంటాం. కానీ చర్మంపై అక్కడక్కడా నల్లని మచ్చలు ఉంటే మేకప్ సరిగా ఉండదు. మరి మచ్చల్ని పోగొట్టాలంటే ఇంట్లోనే పలు చిట్కాలున్నాయి అవేంటంటే..

**నిమ్మరసం:** దీనిలో విటమిన్ సి ఉంటుంది. ఇది మచ్చలను తొలగించడంలో సాయపడుతుంది. రెండు స్పూన్ల నిమ్మరసంలో కాటన్ క్లాత్ ముంచి మచ్చలపై ఐదు నిమిషాలు మర్దన చేసి నీటితో శుభ్రం చేసుకోవాలి.

**మజ్జిగ...** ఇందులోని లాక్టిన్ యాసిడ్ ముఖంపైఉన్న మృతకణాలను తొలగించి నల్ల మచ్చలను దూరం చేస్తుంది. అరకప్పు మజ్జిగలో దూది ముంచి మచ్చలపై రాయాలి. ఒక పావుగంట ఆరనిచ్చి ఆపై నీళ్లతో కడిగితే సరి.



**కలబంద:** కలబంద రసాన్ని మచ్చలపై రాసి అరగంట తర్వాత శుభ్రం చేస్తే చాలు. ఇందులో ఉండే అలోయిన్ అనే కాంపౌండ్ వాటి రంగు మారుస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది.

**టామాటో..** టొమాటో గుజ్జు స్కిన్ టోనర్‌గా పనిచేస్తుంది. దీన్ని ముఖానికి రాసి పది నిమిషాల తర్వాత చల్ల నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే మచ్చలు పోయి చర్మం మృదువుగా మారుతుంది.

**బొప్పాయి :** దీనిలోని ఖనిజాలు మచ్చలను దూరంచేసి నిగారింపును అందిస్తాయి. పండిన బొప్పాయి గుజ్జును ముఖానికి పట్టించి 15 నిమిసాలు ఉంచి చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే

### చేతులు కాలవిక !



కూర, చారు లాంటివి ఏం చేస్తున్నా.. మధ్యమధ్యలో కలియతిప్పడం తప్పనిసరి. లేదంటే.. అడుగంటు తుంది. అలా కలియబెట్టడానికి మూత తీసినప్పుడు.. దాన్ని మరో పాత్ర మీద పెడితే జిడ్డు అంటు తుంది. మరో చేత్తో పట్టుకుందామంటే సౌఖ్యంగా ఉండదు. ఈ ఇబ్బందిని తొలగించడానికి వచ్చిందే మల్టీ ఫంక్షనల్ లిడ్ హోల్డర్. ఈ స్టాండ్‌లో మూత, గరిటె రెండూ పెట్టేయొచ్చు. బాగుంది కదూ.. నచ్చితే మీరూ

# వాతావరణ పరిస్థితి వీళ్లకి తెలుసు..

పనిమీద బయటికి వెళ్లాలి. ఇంట్లోంచి అడుగుపెట్టే సమయానికి ఎండ మండిపోతూ ఉంటుంది. మోత బరువని గొడుగు ఇంట్లో పెట్టేస్తాం. తీరా పని ముగిసి బయటికి వచ్చేసరికి మంత్రం వేసినట్లుగా వాతావరణం ఒక్కసారిగా మారిపోతుంది. చూస్తుండగానే తడిసిపోతాం. సాధారణ మనుషులం కదా.. కాస్త చిరాకుపడతాం. కానీ దానిపైనే ఆధారపడి బతికే రైతులు, కాస్త పెద్ద వాని పడినా మునిగిపోయే ఊళ్లు. వాళ్ల పరిస్థితి అలా కాదు. జీవితాలే మారిపోతాయి. అందుకే కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వడానికి కొన్ని కళ్లు వాతావరనంపై నిఘా వేసి ఉంచుతాయి. వాళ్లనే వెదర్ ఇంటర్‌ప్రిటర్స్, ఫోర్‌కాస్టర్స్ అంటారు. దేశంలో ఈ రంగంలో ఉన్న అతి తక్కువ మహిళా నిపుణుల్లో కొందరు వీళ్లు..

**పాతికేళ్ల అనుభవం నీతా కే గోపాల్,.....** ఓఖి వచ్చినపుడు నేనే డ్యూటీలో ఉన్నా. కాస్త ప్రభావం ఉంటుంది అనుకున్నాం. కానీ అది క్రమంగా పెరుగుతూ తీవ్రమైన సైక్లోన్‌గా మారి కేరళపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఏ మాత్రం ఊహించలేదు. దాన్ని గమనించుకుంటూ ఎప్పటికప్పుడు అన్ని శాఖలకూ సమాచారం ఇవ్వడం,



ప్రజలను అప్రమత్తం చేయడం ఎంత ఒత్తిడితో కూడుకున్న పనో! అంటారు నీతా. ఈవిడది కేరళ. తిరువనంతపురంలోని మెటియొరాలాజికల్ సెంటర్ హెడ్ ఆవిడ. చిన్నతనంలోనే జాగ్రఫీపై ఇష్టం పెంచుకున్నారీమె. మైరైన్ వెదర్ ఫోర్‌కాస్టింగ్, ట్రాపికల్ సైక్లోన్ ఫోర్‌కాస్టింగ్ స్పెషలైజేషన్ కోర్సులు పూర్తి చేశారు. ఆపై ఇండియన్ మెటియొరాలాజికల్ డిపార్ట్‌మెంట్‌లో చేరారు. ఆ సమయంలో మహిళలు ఫోర్‌కాస్టర్స్‌గా ఉండటమే తక్కువ. పైగా ఇంటికి దూరంగా ఉండాలి. దీంతో అమ్మాయిలెవరూ ఆసక్తి చూపేవారు కాదు. అలాంటిది నీతా పాతికేళ్లుగా సేవలందిస్తూ సంస్థను ముందుకు నడిపే స్థాయికి చేరుకున్నారు. వాతావరణ మార్పులను గత సమాచారం ఆధారంగా అంచాన వేయడం దగ్గర్నుంచి, కంప్యూటర్ సాయం తీసుకోవడం వరకు ఇన్నేళ్లలో ఎన్నో మార్పులు చూశా. తొలిరోజు ఎంత జాగ్రత్తగా సమాచారాన్ని గమనించేదాన్నో ఇప్పటికీ అంతే తీక్షణతో పనిచేస్తా అంటారీమె.

**లిటరేచర్ చదువుదామనుకుని మేధా ఖోల్....**



**మరాఠీ** మీడియంలో తరగతి పూర్తయ్యాక లిటరేచర్ చదువుదామనుకున్నారట మేధా. కానీ 88 శాతం మార్కులొచ్చాయి. అప్పుడన్ని మార్కులు సాధించినవారు 'సైన్స్'కు అర్హులు అని భావించేవారట. అలా బిఎస్‌సీలో చేరారు ఈవిడది పుణె. అనుకోకుండా చేరినా ఫిజిక్స్‌పై మనసు పారేసుకుని, దానిలోనే జిని పూర్తిచేశారు. ఆపై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మిఒటియొరా లాజికల్ డిపార్ట్‌మెంట్‌లో గెజిటెడ్ ఆఫీసర్‌గా మారారు. ఫిజిక్స్‌లో ప్రాక్టికల్స్‌ను అమితంగా ఇష్టపడే మేధాకి అది బాగా నచ్చింది. అక్కడే పార్యావరణం, దానిలో వచ్చే మారునపలపై ఆవిడకు అవగాహన వచ్చింది. ఏడాది శిక్షణ తరవాత ముంబయిలోని ఏరియా సైక్లోన్ వార్నింగ్ సెంటర్‌లో వెదర్ ఫోర్‌కాస్టర్‌గా మారారు. మాన్‌సూన్‌పై పరిశోదన చేసి, పిహెచ్‌డిపట్టాపొందాక దేశంలోని 36 మెటియోఉరాలాజికల్ సబ్ డివిజన్లకు వాతావరణ సూచనలిచ్చే వెదర్ సెంట్రల్‌లో పనిచేశారు. ప్రస్తుతం పునెలోని ఇండియన్ మెటియొరాలా జికల్ డిపార్ట్‌మెంట్‌కి హెడ్‌గా సేవలందిస్తున్నారు. వాతావరణం, రుతుపవనాలకి సంబంధించి కచ్చితమైన సమాచారం ఇవ్వడం ఎప్పుడూ కష్టమే. గ్లోబల్ వార్మింగ్, క్లైమేట్ ఛేంజ్ వంటి ఎన్నో అంశాలు దీనిపై ప్రభావం చూపుతుంటాయి. 365 రోజులూ ప్రతి గంటా నిఘా ఉంచాలి. వాతావరణం ఎప్పుడెలా మారుతుందో తెలియదు. అందుకే అంచనాలు తప్పుతుంటాయి. అయినా ఆకస్మిక మార్పులు ప్రజల జీవితాలను ఎక్కడ మార్చేస్తాయోనని మేం మాత్రం అప్రమత్తంగా ఉంటాం అంటారు మేధా.

**రైతుల కోసం.. కీర్తిక మురుగేశన్....** ఆకాశంలో నల్లమబ్బులు కమ్ముకుంటే కీర్తికకు వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులే కనిపిస్తారు. దానికి కారణం నాన్నే. ఈమెది చెన్నై. నాన్న రైతు వర్షాల కోసం ఎదురుచూపులు, తీరా పంట చేతికొచ్చాక ముంచెత్తే వానలు.. ఇలాంటి పరిస్థితులన్నీ చిన్నప్పటి నుంచీ చూస్తూ వచ్చింది. ఇదే ఆమెను వెదర్ ఫోర్‌కాస్టింగ్ వైపు నడిపింది. అగ్రికల్చర్ ఇన్ఫర్మాటిక్స్‌లో డిగ్రీ చేశాక ఐఐటి మద్రాస్ నుంచి వెదర్ ఫోర్‌కాస్టింగ్ ఫర్ నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో పిజి చేసింది. ఐఐటి మద్రాస్, పుణెలోని సీడాక్ సంయుక్తంగా నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్‌లో భాగంగా ఓ రీజనల్ క్లైమేట్ మోడల్ రూపొందించాయి. వాతావరణ మార్పులను కచ్చితంగా కనిపెట్టడంలో సాయపడే దీని రూపకల్పనలో ప్రధానపాత్ర పోషించింది కీర్తిక. 2020 నుంచి వాతావరణ మార్పులపై సూచనలు ఇవ్వడం ప్రారంభించిన ఈమె ప్రస్తుతం వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్‌లో సీనియర్ ప్రోగ్రామ్ అసోసియేట్‌గా



పనిచేస్తోంది. మునుపటిలా కాలాలు ఓ క్రమపద్ధతిలో రావడం లేదు. కొన్నిసార్లు వర్షాలు ముందే పలకరిస్తే, మరికొన్నిసార్లు చలికాలం ఆలస్యమవుతోంది. కొన్నిప్రాంతాలు వరదలతో నిండిపోతోంటే వాన జాడే కనపించనివి మరికొన్ని. కరిగే ధ్రువప్రాంత మంచు కారణంగా సముద్రమట్టాలు పెరుగుతు న్నాయి. ఇవి కొన్నిసార్లు తుపాన్లకూ కారణమవు తాయి. వీటిని సకాలంలో గుర్తించి, ప్రజలకు తెలియజేయడం వారు దానికి తగినట్లుగా సిద్ధపడేలా చూడడమే నా పని అంటోంది కీర్తిక.

# చిన్నారుల ప్లేటులో పాండాలు..

చిన్నారులకు అన్నం తినిపించడానికి అమ్మలెన్ని అష్టకష్టాలు పడతారో చెప్పలేం. ఆకాశంలోని జాబిల్లిని.. గోడ మీది పిల్లిని చూపించి.. గబుక్కున రెండు ముద్దలు పెట్టేస్తుంటారు. ఆ తర్వాత కథ మళ్లీ మొదటికే వస్తుంది. ఇలాంటి ఇబ్బంది లేకుండా మిన్ కియన్‌జిన్ అనే ఓ కొరియన్ తల్లి.. అన్నం, ఇతర ఆహారాలను అందమైన జంతువులు, ఇతర బొమ్మల్లా మలచడం మొదలుపెట్టింది. చూడచక్కని వీటిని పేచీలేకుండా తినేస్తున్నారట పిల్లలు. అంతేకాదు తనలాగే ఇబ్బందిపడుతున్న ఇతర తల్లులకూ ఈ కళను నేర్పిస్తుంది మిన్.




























# బంధానికి ప్రేమే మూల స్తంభం !

ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి అడుగులు పెడుతుంటాం. ఈ ప్రేమ దీర్ఘకాలం కొనసాగాలంటే దంపతులు ఇరువురూపదేపదే ప్రేమలో పడాలంటున్నాయి అధ్యయనాలు. ప్రేమ ఉంది కదా అందుకే కదా కలిసి ఉంటున్నాం అనుకుంటున్నారా? కానీ బంధం బలపడాలంటే ఇద్దరి మధ్యా ప్రేమ మూలస్తంభంగా ఉండాలంటు న్నారు నిపుణులు.



**.కమ్యూనికేషన్..** భార్యాభర్తల మధ్య కమ్యూనికేషన్ ప్రాణ వాయువు లాంటిది. ఇది లేకుండా జీవించడం ఎంత కష్టమో, దాంపత్యంలో భావ వ్యక్తీకరణ లేకపోతే బంధం బీటలు వారుతుంది. ఇలా కాకూడదంటే భాగస్వామి ఆలోచనలనూ, భావాలనూ స్వేచ్ఛగా వ్యక్తరిచేలా మనం మసలుకోవాలి. మా వారంటే నాకు చాలా ఇష్టం, గౌరవం ఉందంటే సరిపోదు. ఎప్పుడైనా ఆనతో చెప్పారా! బంధంలో ఏ విష యాన్ని అయినా స్వేచ్ఛగా పంచుకున్నప్పుడు మాత్రమే దాంపత్య జీవితం కలకాలం సాఫీగా సాగుతుంది. అంతేకాదు ఈ రోజు వంట బాగుందనో, లేక ఎందుకు అసటగా కనిపిస్తున్నావ్ ఏమైంది అనే చిన్న పలకరింపు ఆమెకెంతో ఊరటనిస్తుంది.

**తగ్గిచూడండి..** ఆలుమగలన్నాక చిన్నాచితకా గొడవలు రావడం సహజమే. ఆ సమయంలో ఎవరో ఒకరు మౌనం పాటిస్తే గొడవలు తగ్గుతాయి. అంత మాత్రం చేత మీరు తప్పు చేసినట్లు కాదు. ఇలా చేయడం వల్ల గొడవ తీవ్రత తగ్గుతుంది. దీని వల్ల ఇద్దరి మధ్యా దూరం పెరగుతుంది. కోపం తగ్గాక మీరు ఆవేశంలో ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు, మాట్లాడే తీరు మార్చుకోమని సున్నితంగా చెప్పాలి. ఈ సూత్రం దంపతులు ఇద్దరికీ వర్తిస్తుంది మరి.

రాజీపడటం.. ఎంత ప్రేమిస్తే ఏం ప్రయోజనం.. రాజీపడే మనస్తత్వం లేకపోతే అదంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. బంధంలో ముందుకు సాగాలంటే సాను భూతి, అవగాహన, క్షమాపణలు చెప్పడం.. అలవరచుకోవాలి. ప్రస్తుత కాలంలో ఎక్కువ యువజంటలు ఈ కారణాల వల్లే విడాకుల వరకు వెళుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయ. క్షమాపణ లేని చోటప్రేమ నిలవదు అంటున్నారు నిపుణులు.

# పాల్‌పోలీ ..

**కావలసినవి** : గోధుమపిండి 3 కప్పులు, పాలు–మూడున్నర కప్పులు, ఉప్మా రవ్వ–అర కప్పు, యాలకుల పొడి, కుంకుమ పువ్వు–పావు చెంచా చొప్పున, పంచదార–పావు కప్పు, నూనె–వేయించేందుకు సరిపడా, బాదంపలుకులు– చారెడు.

**తయారీ** : ఒక పాత్రలో గోధుమపిండి, రవ్వ, కాస్త నూనె వేసి తగినన్ని నీళ్లతో పిండి కలిపి, కొంతసేపు నానబెట్టి పూరీలు చేసుకోవాలి. చక్కగా పొంగి, బంగారు రంగులోకి మారిన పూరీలను పక్కనుంచాలి. అడుగు మందంగా ఉన్న



పాత్రలో పాలు, కుంకుమ పువ్వు వేసి మరిగించాలి. మధ్యమధ్యలో కలియ తిప్పుతుండాలి. ఇప్పుడు పూరీలను సగానికి మడిచి లేదా అలాగే పాలల్లో వేసి.. బాదం పలుకులు చల్లాలి. అంతే రుచికరమైన పాల్ పోలీ రెడీ.

స్థితిని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం.

# దైవాన్ని చేరాలంటే..

కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుపయోగ మైంది. తీవ్ర తపస్సు వల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్టుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయగర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకన్నా అతడే గప్పవాడని తెలుసుకున్నాడు. ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగుతుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపదలు, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధనుడు వైరానికి దిగడంతో కురుక్షేత్రసంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మార స్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికి కూడదు. అవి అంటని ద్వంద్వాతీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవుతుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడు తుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది. అది సహజమని అర్థంచేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ, శాంతి లభిస్తాయి. జీవుడు, దేవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతంలోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది. అక్కడే ఆత్మజ్ఞాన అంకురం మొలకెత్తు తుంది. ఆదే సాధనలో మహావృక్షమై భగవంతుడి దగ్గరకు చేరుస్తుంది.

ఆధ్యాత్మికం




## బెల్జియం నఫీసాటు 3 స్వర్ణాలతో సంచలనం

### ఏడు క్రీడల సమాహారం.. హెప్టాథ్లాన్‌లోనూ పసిడి

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో బెల్జియం క్రీడాకారిణి సంచలనం సృష్టించింది. ఒక్క క్రీడాంశంలో పోటీపడి ఒలింపిక్ పతకం గెలవాలంటేనే ఎన్నో ఏళ్లు శ్రమించాల్సి ఉంటుంది. అటువంటిది ఒకే ఈ వెంట్‌లో ఏడు క్రీడాంశాలు ఉంటే ఎంత కష్టపడాలో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో బెల్జియం క్రీడాకారిణి నఫీసాటు థియామ్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే అవుతుంది. ఏడు క్రీడాంశాల సమాహారమైన హెప్టాథ్లాన్‌లో ఆమె వరుసగా మూడో ఒలింపిక్స్‌లోనూ తన ఆధిపత్యాన్ని చాటుకుని స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. తద్వారా ఒలింపిక్స్ చరిత్రలో హెప్టాథ్లాన్‌లో మూడు స్వర్ణాలు గెలిచిన ఏకైక క్రీడాకారిణిగా నఫీసాటు థియమ్ కొత్త చరిత్ర లిచంచింది. హెప్టాథ్లాన్‌లో 100 మీటర్ల హార్డిల్స్ రేసు, హైజంప్, షాట్‌పుట్, 200 మీటర్ల రేసు, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్ల రేసు ఉంటాయి. ఈ ఏడింటిలో ఆయా అథ్లెట్స్ సాధించిన పాయింట్ల ఆటాప్-3లో నిలిచిన వారికి స్వర్ణం, రజతం,
కాంస్య పతకాలు అందచేస్తారు. ఈ నేపథ్యంలో పారిస్ ఒలింపిక్స్‌లో 29 ఏళ్ల నఫీసాటు ఈ ఏడు క్రీడాంశాలకు సంబంధించిన హెప్టాథ్లాన్‌లో పాల్గొని 6880 పాయింట్లు స్కోరు చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ప్రస్తుతం వరల్డ్ ఛాంపియన్, బ్రిటన్‌కు చెందిన కాటరీనా జాన్సన్ థాంప్సన్ 6844 పాయింట్లతో రజతం, బెల్జియంకు చెందిన నూర్ విడిట్స్ 6707 పాయింట్లతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. కాగా 2016 సంవత్సరంలో జరిగిన రియో ఒలింపిక్స్, 2020 టోక్యో ఒలింపిక్స్‌లోనూ నఫీసాటు పసిడి పతకాలు సాధించడం విశేషం.

## ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి

### సొంత గడ్డపై క్లీన్ స్వీప్ చేసిన ఆసీస్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న భారత్ మహిళల జట్టు ఘోర పరాభవం చవిచూసింది. టీమిండియాను ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేయడంతో ఓటమి పాలైంది. దీంతో భారత్ మహిళల ఏ జట్టు 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 0-3 తేడాతో కోల్పోయింది. ఆస్ట్రేలియాలో ఆదివారం జరిగిన మూడో టీ 20లో ఆసీస్ ఏ టీమ్ భారత్ ఏ జట్టుపై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి కేవలం 120 పరుగులు మాత్రమే చేయగలిగింది.
భారత్ ఇన్నింగ్స్‌లో కిరణ్ ప్రభు 38 పరుగులు, మిన్నూ మణి 22 పరుగులు, శ్వేత నిహ్రావత్ 15 పరుగులు, ప్రియా పూనియా 11 పరుగులు, సంజీవన్ సజనా 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేయగా, తనూజా కన్వర్ 7 పరుగులు, శుభ సతీస్, మేఘన సింగ్‌లు ఒక్క పరుగు కూడా చేయకుండా వైఫల్యం చెందారు. ఆస్ట్రేలియా బౌలర్ల లో బ్రౌన్, గ్రేసన పార్సన్స్ నికోలా హ్యాంకాక్ తలో రెండు వికెట్లు పడగొట్టగా, తైలా వ్లామ్నిక్, చార్లీ నాట్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇక 121 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దగిన ఆస్ట్రేలియా తహ్లియా మెక్‌గ్రాత్ 22 బంతుల్లో 51 పరుగులు, 8 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా చెలరేగడంతో 13.5 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. మెక్‌గ్రాత్‌తో పాటు, తహ్లియా విల్సన్ 39 పరుగులతో రాణించింది. ఆసిస్ ఇన్నింగ్స్‌లో కేటీ మ్యాక్ 10, చార్లీ నాట్ 19 పరుగులు చేశారు భారత్ బౌలర్లలో మన్నత్ కశ్యప్, షబ్నమ్ షకీల్, మణి మిన్నూ తలో వికెట్ తీశారు. కాగా ఈ సిరీస్‌లో తొలి రెండు టీ 20ల్లోనూ ఆతిథ్య ఆస్ట్రేలియానే విజయం సాధించింది.

# ముగిసిన పారిస్ ఒలింపిక్స్

### 6 పతకాలతో సరిపెట్టుకున్న అథ్లెట్లు

### భారత్‌కు గతం కంటే తగ్గిన పతకాలు

### జాబితాలో భారత్ 70వ స్థానం




**ఢిల్లీ:** విశ్వ క్రీడల్లో భారత్ ప్రస్థానం ముగిసింది. ఎన్నో అంచనాలు, మరెన్నో ఆశలతో భారత్ అథ్లెట్లు మొదటిసారి ఒలింపిక్స్‌లో రెండంకెల పతకాలు దాటుతారని పెట్టుకున్న ఆశాలన్నీ ఆవిరయ్యాయి. కనీసం టోక్యో ప్రదర్శననైనా సాధించ లేక పారిస్ ఒలింపికన్స్‌లో భారత క్రీడాకారుల ఈవెంట్స్ పూర్తయ్యాయి. స్వర్ణం లేకుండా కేవలం 6 పతకాలతో భారత్ క్రీడాకారులు వెనుదిరిగారు. ఇక భారత్ అథ్లెట్లపై కేంద్రం భారీగా కోట్లాది రూపాయల మేర నిధులు ఖర్చు చేసినా పారిస్ ఒలింపిక్స్-2024లో మాత్రం వారంతా అత్యుత్తమ ప్రతిభ కనపర లేకపోయారు. ఆదివారంతో ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో 16 క్రీడాంశాల్లో 117 మంది క్రీడాకారులు జంబో టీమ్‌గా పాల్గొన్నా కేవలం 6 పతకాలకు మాత్రమే పరిమితమయ్యారు. వీటిలో ఒక రజతం, 5 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇందులో ఒక్కటి కూడా స్వర్ణం సాధించ లేకపోవడం భారత్ క్రీడాకారుల దుస్థితికి అద్దం పడుతోంది. గత టోక్యో ఒలిపింక్స్‌లో ఒకింత అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన భారత్ క్రీడాకారుల బృందం పారిస్ ఒలింపిక్స్‌లో దాన్ని అధికమించకపోగా, కనీసం గత పతకాలను సాధించే విషయంలో పునరావృతం చేయలేకపోవడం శోచనీయం. టోక్యో ఒలిపిక్స్‌లో భారత్‌కు 1 స్వర్ణం, 2 రజతాలు, 4 కాంస్యాలతో కలిపి మొత్తంగా 7 పతకాలు సాధించి పాయింట్ల పట్టికలో 48వ స్థానంలో నిలిచింది. అయితే ఈ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం రాకపోగా, ఒక రజతం, 5 కాంస్య పతకాలతో భారత్ అథ్లెట్లు వెనుదిరిగారు. కాగా గత రెండు పర్యాయాలు షూటింగ్‌లో రిక్త హస్తాలు మిగినా, ఈ సారి అదే విభాగంలో మూడు పతకాలు రావడం ఒకింత శుభ పరిణామంగా చెప్పవచ్చు. షూటింగ్‌లో ఎప్పుడూ ఇన్ని పతకాలు రాలేదు. కానీ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో రజతం గెలిచేలా కనిపించిన మను భాకర్ చివర్లో కాస్త తడబడి కాంస్యానికి పరిమితమైంది.
25మీటర్ల పిస్టల్‌లో ఆమె త్రుటిలో కాంస్య మిస్ అయింది. అలాగే సరబ్‌జ్యోత్‌తో కలిసి మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను ద్వయం మరో కాంస్యం సాధించింది. అలాగే పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3పొజిషన్స్‌లో స్వప్నిల్ కుసలే కాంస్య పతకాన్ని, పురుషుల ఫీల్డ్ హాకీ జట్టు కాంస్యం, పురుషుల జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా కు రజత పతకం, పురుషుల 67 కేజీల రెజ్లింగ్ విభాగంలో అమన్‌సెహ్రావత్‌కు కాంస్య పతకాలు వచ్చాయి.

**39 స్వర్ణ పతకాలతో చైనా**

పారిస్ ఒలింపిక్స్‌లో 39 స్వర్ణ పతకాలతో చైనా అగ్రస్థానంలో నిలిచింది. చైనాకు మొత్తం 90 పతకాలు రాగా, వీటితో స్వర్ణం పోగా, 27 రజతం, 24 కాంస్య పతకాలు వచ్చాయి. 38 స్వర్ణ పతకాలతో అమెరికా రెండో స్థానంలో నిలిచింది. ఈ దేశానికి మొత్తం 122 పతకాలు రాగా, వీటిలో స్వర్ణం పోను 42 రజతం, 42 కాంస్యం సాధించింది.
18 స్వర్ణ పతకాలతో ఆస్ట్రేలియా మూడో స్తానంలో ఉంది. దీనికి మొత్తం 50 పతకాలు రాగా 18 రజతం, 14 కాంస్యం ఉన్నాయి.

# బుచ్చిబాబు టోర్నీలో టీమిండియా ప్లేయర్లు




### 4 గ్రూపుల్లో పాల్గొంటున్న 12 జట్లు

### 15 నుండి సెప్టెంబరు 11 దాకా మ్యాచ్‌లు

### ఆరేళ్ల తర్వాత మళ్లీ ప్రధాన దేశీయ టోర్నమెంట్

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులకు సర్ప్రైజ్ చేసేందుకు ఆరేళ్ల తర్వాత మళ్లీ ప్రధాన దేశీయ క్రికెట్ టోర్నమెంట్‌కు భారత్ సిద్ధమవుతోంది. బుచ్చిబాబు టోర్నమెంట్ పేరుతో దేశీయ క్రికెట్‌కు తిరిగి వస్తోంది. ఈ టోర్నీలో ఎక్కువగా దేశీయ జట్లు మాత్రమే తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఈ నెల 15వ తేదీ నుండి సెప్టెంబరు 11వ తేదీ వరకూ కొనసాగనుంది. ఇందులో మొత్తం 12 జట్లు పాల్గొంటాయి. వీటినిమొదట 4గ్రూపులుగా విభజించారు. ఈ టోర్నమెంట్ ద్వారా భారత్ ఆటగాళ్లు భవిష్యత్‌లో జరిగే ప్రధానదేశీయ టోర్నీలకు సన్నద్ధం కానున్నారు. లీగ్ దశ మ్యాచ్‌ల కోసం నాలుగు వేదికలను ఎంపిక చేశారు. ఈ టోర్నీలో భారత్ దేశవాళీ క్రికెటర్లతో పాటు, టీమిండియా సీనియర్ ఆటగాళ్లు కూడా కనిపించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు కూడా ఆడనున్నారు. అంతేకాకుండా ఈ టీమ్‌లో ఊహించని ఆటగాడుకు స్థానం కల్పించడం విశేషం. బుచ్చిబాబు టోర్నీలో ఆడబోతున్న టీమిండియాకు చెందిన కీలక ఆటగాళ్లలో భారత్ జట్టు ప్రస్తుత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌లో అవకాశం కల్పించారు. భారత్ జట్టులో సూర్యకుమార్ తన ప్రతిభను కనపరచనున్నాడు. అనుభవజ్ఞుడైన కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ స్కై ముంబైకి ప్రాతినిధ్యం వహించనున్నాడు. దేశీయ క్రికెట్‌లో అతనికి అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నాడు. శ్రీలంకతో టీ 20 సిరీస్ ఆడిన స్కై ముంబై రాబోయే టోర్నీకి చెమటలు పట్టించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పుడు దేశవాళీ సీజను కూడా ప్రారంభం కానుండడంతో పటిష్ట ప్రదర్శన చేసేందుకు సూర్యకుమార్ ఉత్సాహం చూపుతున్నాడు. అలాగే చాలా కాలంగా ఇషాన్ కిషన్ టీమిండియాకు దూరంగా ఉంటున్నాడు. అతడు చివరిసారిగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో (ఐపీఎల్)లో ఆడాడు. జాతీయ జట్టులో పునరాగమనం చేయాలంటే ఇషాన్ ముందుగా దేశవాళీ క్రికెట్‌లో తనను తాను నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో బుచ్చిబాబు టోర్నమెంట్ ఇషాన్‌కు గొప్ప అవకాశంగా మారింది. ఈ ఈవెంట్‌లో అతను తన సొంత జట్టు జార్ఖండ్ తరపున ఆడనున్నాడు. అంతే కాకుండా అతనికి కెప్టెన్సీ కూడా ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక టోర్నీలో ముంబైకి చెందిన సర్ఫరాజ్ ఖాన్ బుచ్చి బాబు తన సొంత జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. అతను ముంబై జట్టులోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడుగా గుర్తింపు పొందాడు. ఇక అతను కెప్టెన్‌గా ఉండటం మొత్తం జట్టుకు సానుకూల విషయంగా భావిస్తోంది. దేశవాళీ క్రికెట్‌లో ఈ కుడి చేతి వాటం బ్యాట్స్‌మెన్ గణాంకాలు బాగా ఆకట్టు కున్నాయి. సర్ఫరాజ్ ఇంగ్లండ్‌తో ఆడిన ఐదు మ్యాచ్ టెస్ట్ సిరీస్‌లో చివరిసారిగా కనిపించడమే కాకుండా అందులో అతని ప్రదర్శనతో రాణించి అందరినీ ఆకట్టుకున్నాడు.

# పెట్రోల్ బంకుల్లో మోసాలకు చెక్..

**ముంబై, ఆగస్టు 11:** పెట్రోల్ బంకుల్లో మోసం గురించి మనందరికీ తెలిసిందే. అక్కడే ఏదో ఒక రకంగా మోసం జరుగుతుందని తెలిసినా, మనం పెద్దగా పట్టించుకోం. ఎందుకంటే దానిని మనం కంట్రోల్ చేయలేమని సమాజంలో భావన. ఇదే అదునుగా చాలా మంది పెట్రోల్ బంకు యజమానులు వినియోగదార్లకు టోపీ పెడుతున్నారు. అనేక రకాల మార్గాల ద్వారా అక్కడ వినియోగదారులను మోసం చేయడానికి ప్రయ్నతిస్తారు. ఈ నేపథ్యంలో మీ బండికి రీఫ్యూయలింగ్ చేసేటప్పుడు పాటించాల్సిన




కొన్ని చిట్కాలు మీరు అందిస్తున్నాం. బంకులో ఆయిల్ నింపడం ప్రారంభించే ముందు ఆ మీటర్ సున్నాకి సెట్ చేసి ఉందని నిర్ధారించు కోవడం ముఖ్యం. ఫ్యూయల్ డిస్పెన్సర్ సున్నా వద్ద సెట్ చేసి లేకపోతే వాహనానికి ఇంధనాన్ని పంపిణీ చేసే ముందు దాన్ని రీసెట్ చేయమని అక్కడ ఉన్న సిబ్బందిని అడగొచ్చు. కొందరు అతి తెలివిగా మీటర్ను సున్నాకి సెట్ చేసినట్లు నటిస్తారు. దీని వల్ల మీకు ట్యాంకులో తక్కువ ఆయిల్ రావడంతోపాటు ఎక్కువ బిల్లు కట్టాల్సి వస్తుంది. చాలా బంకుల్లో తమ కస్టమర్లను మోసం చేయడానికి వివిధ రకాల ఉపాయాలను ఆశ్రయిస్తారు. వాటిలో ఒకటి నిర్దిష్ట మొత్తానికి తక్కువ ఇంధన పరిమాణాన్ని సెట్ చేయడం. సాధారణంగా చాలా మంది కస్టమర్లు, ముఖ్యంగా ద్విచక్ర వాహన యజమానులు రూ.100 లేదా దాని గుణిజాల్లో ఇంధనాన్ని కొనుగోలు చేస్తారు. దీనిని గమనించిన యజమానులు ఆ మొత్తాలకు తక్కువ ఇంధనం వచ్చేలా ప్రీ సెట్ చేస్తుంటారు. అందుకే అటువంటి మోసాన్నినివారించడానికి రూ.525, రూ.1,155 వంటి బేసి మొత్తాల ఇంధనాన్ని కొనుగోలు చేయాలి. ఇలాచేయడంవల్ల బంకుల్లో మోసాన్ని సులభంగా నివారించవచ్చు. తరచుగా అనేక ఇంధన పెంపు పరిచారకులు వాహనాలను అధిక-ఆక్టేన్ ఇంధనంతో నింపుతారు. దీనిని సాధారణంగా పవర్ పెట్రోల్ అని అంటారు. వాహన యజమానిని అడగకుండానే తరచూ ఇలా చేస్తుంటారు. సాధారణ కార్లలో, అధిక-ఆక్టేన్ ఇంధనం వల్ల ఏం ప్రయోజనం ఉండదు. అధిక ఆక్టేన్ పెట్రోల్ కారును ప్రతికూలంగా ప్రభావితం చేయదు కానీ ఎటువంటి ప్రయోజనాన్ని కూడా అందించదు. అయితే దీని వల్ల వినియోగదారుడు సాధారణ పెట్రోల్ కంటే ఎక్కువ డబ్బు చెల్లించాల్సి వస్తుంది. అందువల్ల వాహనంలోకి అటెండర్ ఏ ఇంధనాన్ని పంపిస్తున్నారో ఎల్లప్పుడూ తనిఖీ చేయాలి. చిన్న చిన్న బంకుల్లో ఇంధనం నింపడం కంటే ప్రసిద్ధ ఇంధన స్టేషన్లో ఆయిల్ నింపుకోవడం ఎల్లప్పుడూ సురక్షితమైన ఆలోచన.

# వ్యాపార అవసరాలకూ క్రెడిట్ కార్డులు..


**ముంబై, ఆగస్టు 11:** క్రెడిట్ కార్డు అనేది నేడు అందరికీ అత్యంత అవసరంగా మారింది. అత్యవసర సమయంలో మనకు ఆర్థిక సాధనంగా ఉపయోగపడుతుంది. దీని ద్వారా వివిధ బిల్లులు చెల్లించవచ్చు. షాపింగ్ చేయవచ్చు. కావాల్సిన వస్తువులను నెలవారీ వాయిదాల రూపంలో కొనుగోలు చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. అన్ని బ్యాంకులు తమ ఖాతాదారులందరికీ ఈ కార్డులను అందచేస్తాయి. క్రెడిట్ కార్డులలో అనేక రకాలు ఉన్నాయి. మన అవసరాలకు అనుగుణంగా వాటిని ఎంపిక చేసుకోవచ్చు. ముఖ్యంగా వ్యాపార ఖర్చులను నిర్వహించడానికి వ్యాపార క్రెడిట్ కార్డులను ప్రత్యేకంగా రూపొందించారు. ఇవి వ్యక్తిగతకార్డుల మాదిరిగానే ఉంటాయి. వ్యాపార క్రెడిట్‌కార్డులలో రెండురకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని చిన్న వ్యాపార కార్డులు, కార్పొరేట్ కార్డులను విభజించారు. పేరుకు తగ్గట్టుగానే చిన్న బిజినెస్ కార్డులను స్టార్టప్, చిన్న సంస్థల కోసం రూపొందించారు. కార్పొరేట్ కార్డులను పెద్ద కంపెనీలకు మంజూరు చేస్తారు. ఈ నేపథ్యంలో బిజినెస్ క్రెడిట్ కార్డుల గురించి తెలుసుకుందాం.




బిజినెస్ క్రెడిట్‌కార్డుల వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా వ్యాపార ఖర్చులు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడతాయి. మీరు వ్యాపారం చేస్తున్నా, స్వయంఉపాధి పొందుతున్నా, ఫ్రీలాన్సర్‌గా పనిచేస్తున్నా బిజినెస్ క్రెడిట్ కార్డులు ఎంతో ఉపయోపడతాయి. కంపెనీకి మంచి క్రెడిట్ చరిత్రను నిర్మించడానికి వ్యాపార క్రెడిట్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయి. కంపెనీకి మంచి క్రెడిట్ చరిత్రను నిర్మించడానికి వ్యాపార క్రెడిట్ కార్డు సహాయపడుతుంది. రుణాలు తదితర ఆర్థిక సంబంధ కార్యక్రమాలకు మంచి క్రెడిట్ స్కోర్ చాలా అవసరం. వ్యాపారానికి డబ్బు అనేది చాలా అవసరం. బిజినెస్ క్రెడిట్ కార్డు మీకు ఆ విషయంలో ఎంతో ఉపయోగపడుతుంది. మీ వ్యాపారానికి కార్డుల ద్వారా నగదును సమకూర్చుకుని వ్యాపార కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించవచ్చు. అలాగే వ్యాపారం ఎక్కువగా ఉంటే అధిక క్రెడిట్ లిమిట్ పెరుగుతుంది. అందువల్ల వ్యాపార పెట్టుబడులకు ఇతరులపై ఆధారపడాల్సినఅవసరం ఉండదు. ఈకార్డుకు వార్షిక రుసుము లేదు. వ్యాపారస్తులకు బాగా ఉపయోగపడుతుంది. తక్కువ ఖర్చులో ఉత్తమ కార్డుగా ఉంటుందని వ్యాపార నిపుణులు చెబుతున్నారు. ఈ కార్డును వినియోగించుకున్నందుకు వార్షిక రుసుముగా రూ.వెయ్యి చెల్లించాలి. దీనిద్వారా వ్యాపార ఖర్చులపై క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. రోజువారీఖర్చులను ఆదాచేయడానికి ఉపయోగపడుతుంది.

# మారిన ఎల్‌టిసిజి టాక్స్ ఇండెక్సేషన్ రూల్స్..


**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కోసం దీర్ఘకాలిక మూలధన లాభాల నిబంధనలను సవరించింది. పన్ను చెల్లింపుదారులు ఇండెక్సేషన్ లేకుండా 12.5శాతం తక్కువ పన్ను రేటు, ఇండెక్సేషన్‌తో 20శాతం అధిక రేటులో నచ్చినదాన్ని ఎంచుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తోంది. జులై 23, 2024లోపు పొందిన ఆస్తులను వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు రెండు పథకాల కింద తమ పన్నులను లెక్కించేందుకు, తద్వారా తక్కువ మొత్తాన్ని చెల్లించడానికి వీలు కల్పిస్తుంది.
ఫైనాన్స్ బిల్లు 2024కి సవరణ ద్వారా ఈ మార్పు జులై 23, 2024 నుంచి అమల్లో ఉంటుందని కేంద్రం వెల్లడించింది. అంటే పైన తీసుకొచ్చిన మార్పు ప్రకారం ఎవరైనా వ్యక్తి ఆస్తిపై ఇండెక్సేషన్ బెనిఫిట్ తీసుకోవాలనుకుంటే 20శాతం దీర్ఘకాలిక పన్నును చెల్లించుకోవాల్సి ఉంటుంది. అలాగే ఇండెక్సేషన్ బెనిఫిట్స్ వదులుకోవడానికి ఇష్టపడితే చెల్లించాల్సిన దీర్ఘకాలిక పన్ను 12.5శాతంగా ఉంటుందని పేర్కొంది. స్థిరాస్తి దీర్ఘకాలిక మూలధన లాభాలపై గణనీయమైన ఉపశమనాన్ని అందిస్తుంది. గ్రాండ్‌ఫాదరింగ్ నిబంధనలో అందించిన ఈ సౌలభ్యం జులై 23న బడ్జెట్ ప్రదర్శనకు ముందు ఖరారుచేసిన అన్ని ఆస్తి లావాదేవీలకు వర్తించే కొలతగా నిలుస్తుంది. జులై 23, 2024లోపు పొందిన వ్యక్తి లేదా హుఎఫ్ ద్వారా దీర్ఘకాలిక మూలధన ఆస్తి, భూమి, భవనం, రెండింటినీ బదిలీ చేసిన సందర్భంలో,పన్ను చెల్లింపుదారు తన పన్నులను కొత్త పథకం ప్రకారం లెక్కించవచ్చు. రియల్‌ఎస్టేట్ లావాదేవీలకోసంఇండెక్సేషన్ ప్రయోజనాలను తీసివేయడం, దీర్ఘకాలిక మూలధనలాభాల (ఎల్‌టిసిజి) పన్నును 20శాతం నుంచి 12.5శాతానికి తగ్గించడం వంటి మార్పుల్లో ఒకటి.




## వాణిజ్యం

# టెక్కీలకు కలిసిరాని కాలం..

**ముంబై, ఆగస్టు 11:** ప్రపంచవ్యాప్తంగా యువతలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా పెరుగుతున్న నిరుద్యోగిత భవిష్యత్తుపై ఆందోళనలు రేకెత్తిస్తోంది. చాలా కాలంగా మందగమనంలో కొనసాగిన భారతీయ టెక్ పరిశ్రమలో దాగిఉన్న ప్రకంపనల ఫలితాలను టెక్కీలు నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఆర్థిక మాంద్యం రావొచ్చనే అంచనాలు ఐటి రంగంలోని ఉద్యోగులతో పాటు ఆశావహులను భయాల్లోకి నెట్టేస్తోంది. 2008 నాటి పరిస్థితులు తిరిగి రావొచ్చనే అంచనాల మధ్య టెక్కీలకు నిద్రలేకుండా చేస్తున్నాయి. దీనికి తోడు ఇప్పటికే ఈ రంగంలో భారీగా కొనసాగుతున్న తొలగింపుల గణాంకాలు భవిష్యత్తుపై ఆందోళనలు రేకెత్తిస్తోంది. 2023లో మొదలైన లేఆఫ్స్ ఇప్పటికీ స్తబ్ధుగా కొనసాగుతూనే ఉండడం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న భారత ఐటి పరిశ్రమలోని వాస్తవ పరిస్థితులకు అద్దంపడుతోంది. చాలా మంది టెక్ పరిశ్రమ సీనియర్ ఉద్యోగులు 2008 మార్కెట్ల క్రాష్ సమయంలో ఉద్యోగాల వేట దుర్భర పరిస్థితులను గుర్తు చేసుకుంటున్నారు. 2023లో ప్రారంభమైన టెక్ లేఆఫ్స్ ఇప్పట్లో ముగిసే సంకేతాలు కనిపించడం లేదు. వ్యాపార మందగమనంతో లాభదాయకత పెంపుపై ఫోకస్ పెట్టిన ప్రముఖ కంపెనీలు 2024లో పెద్దఎత్తున సిబ్బందిని తగ్గించడం కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు సైలెంట్ లేఆఫ్స్ టెక్నిక్ వాడుతూ ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి.
2024 జులై చివరి నాటికి దాదాపు టెక్ పరిశ్రమ లక్ష మంది ఉద్యోగులను తొలగించింది. జులై నెలలోనే 34టెక్ కంపెనీలు దాదాపు 8వేల మందిని లేఆఫ్ చేశాయి. దిగ్గజ సంస్థలైన ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రధాన కంపెనీలు కూడా ఉద్యోగాల కోతను కొనసాగించాయి. ప్రపంచవ్యాప్తంగా 384 కంపెనీల నుంచి 1,24,517 మంది ఉద్యోగులు 2024లో తొలగించబడతారని తెలుస్తోంది. ఇంటెల్ 10 బిలియన్ డాలర్లను ఆదా చేసే ప్రణాళికలో భాగంగా కంపెనీ 15శాతం



ఉద్యోగులను తగ్గిస్తుండగా, మైక్రోసాఫ్ట్ కూడా గత 2 నెలల్లో సుమారు 1000మందిని తొలగించింది. అలాగే సాఫ్ట్‌వేర్ కంపెనీ యుకెజి దాదాపు 2,200 మంది ఉద్యోగులను తొలగించింది. కాలిఫోర్నియాకు చెందిన ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌కంపెనీ ఇన్ట్యూట్ కూడా తన వర్క్‌ఫోర్స్‌లో 10శాతం అంటే దాదాపు 1,800 మందిని ఇంటికి పంపించింది. ఇదే క్రమంలో బ్రిటిష్, రష్యా, అమెరికా కంపెనీలు కూడా తొలగింపులు కొనసాగిస్తున్నాయి. ఇక ఇండియాలో అనేక టెక్ కంపెనీలతో పాటు స్టార్టప్‌కంపెనీలు, టెక్‌స్టార్టప్స్ తమ ఉద్యోగుల సంఖ్యలను క్రమంగా తగ్గిస్తూ పోతున్నాయి.

# మార్కెట్లోకి టాటా కర్వ్!

**ముంబై, ఆగస్టు 11:** ఎస్‌యువి కార్లకు మన మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. చాలా మంది వినియోగదారులు కంఫర్ట్‌తో స్పేషియస్‌గా ఉండే కార్లను ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో ఎస్‌యువితో పాటు మిడ్ సైజ్ ఎస్‌యువిలు కూడా మార్కెట్లో ఎక్కువగా లాంచ్ అవుతున్నాయి. ఈ మిడ్ సైజ్ ఎస్‌యువి సెగ్మెంట్లో హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, మారుతి సుజుకి గ్రాండ్ విటారా వంటివి ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వీటికి పోటీనిచ్చేందుకు టాటా గ్రూప్ బరిలోకి దిగింది. టాటా కర్వ్ ఎలక్ట్రిక్ వెర్షన్‌ను లాంచ్ చేసింది. ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ వెర్షన్ సెప్టెంబర్ 2న అధికారికంగా మార్కెట్లోకి రానుంది. ఇది మిడ్ సైజ్ ఎస్‌యువి సెగ్మెంట్లో మిగిలిన పోటీదారులకు గట్టిపోటీనే ఇస్తుందని అంచనా వేస్తున్నారు. టాటా కర్వ్ నాలుగు వేరియంట్లుగా అందుబాటులోకి రానుంది. అవి అకాంప్లిష్డ్, క్రియేటివ్, ప్యూర్, స్మార్ట్. ఇది మిడ్ సైజ్ ఎస్‌యువి స్పేస్‌లో అత్యంత ఫీచర్-లోడెడ్ మోడళ్లలో ఒకటి. ముందు భాగంలో ఎల్‌ఇడి డిఆర్‌ఎల్‌లతో కూడిన ట్విన్ ఫంక్షన్ ఫుల్ ఎల్‌ఇడి




హెడ్‌ల్యాంప్‌లను కలిగి ఉంటుంది. క్యాబిన్ లోపల, మీరు వెంటిలేటెడ్ ఫ్రండ్ సీట్లు, సిక్స్-వే పవర్డ్ డ్రైవర్ సీట్, ఫుల్ ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్, ఇల్యూమినేటెడ్ లోగోతో కూడిన నాలుగు స్పోక్ డిజిటల్ స్టీరింగ్ వీల్, హర్మాన్ ద్వారా 12.3 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే 10.25 వంటి ఫీచర్‌లను పొందుతారు. టాటా నెక్సాన్, టాటా హారియర్, టాటా సఫారి లాగే టాటా కర్వ్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ ప్రామాణికంగా ఉన్నాయి. మీరు ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, హిల్ హోల్డ్ కంట్రోల్, హిల్ డిసెంట్ కంట్రోల్, 360-డిగ్రీ కెమెరా, బ్లైండ్ వ్యూ మానిటర్, కలిగి ఉన్నాయి. ఇంజిన్ విషయానికి వస్తే టాటా కర్వ్ మూడు ఆప్షన్లలో వస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.